



ESTD: 1999
www.voodayam.com

# వుదయం

హైదరాబాద్ | 16-04-2026 గురువారం | సంపుటి : 27 | సంచిక : 44
SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY
రూ. 3.00 | పేజీలు : 12
VOODAYAM Telugu DAily
Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal
Follow us on








# కోటాకు ఒకే డీలిమిటేషన్‌కు నో

## ఇండియా భేటీ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే దృఢంగా ప్రకటన

- నేటి నుంచి జరిగే మూడు రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు ఖర్గే నివాసంలో కలుసుకున్న ప్రతిపక్ష కూటమి నేతలు
- మహిళల బిల్లుకు తాము అనుకూలమే కాని దానిని తీసుకొస్తున్న తీరు పట్ల ఆందోళన చెందుతున్నామని ప్రకటన
- ప్రతిపక్షాల గొంతునొక్కి అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తున్నదని వెల్లడి
- పాలక పక్షం గెలుపును శాశ్వతం చేసుకోవడానికే ఈ కుట్ర పన్నారని విమర్శ

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15 :**

ప్రతిపాదిత నిజయోకవర్గాల పునర్వి భజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వెయ్యాలని ప్రతిపక్ష పార్టీలు నిర్ణయించినట్టు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం వెల్లడించారు.

మూడు రోజుల పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు ముందు మహిళా రిజర్వేషన్ చట్టం, ప్రతిపాదిత డీలిమిటేషన్ సవరణపై వ్యూహాన్ని చర్చించేందుకు ఆప్ మినహా ప్రతిపక్షాలకు చెందిన అగ్ర నాయకులు న్యూఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు.

ప్రతిపక్షం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ఎప్పుడూ సమర్థించిందని, అయితే బిల్లును తీసుకువస్తున్న పద్ధతి పట్ల ఆందోళనతో ఉందని ఖర్గే నొక్కి చెప్పారు.

మేమందరం మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలమే, కానీ దానిని ప్రవేశపెడుతున్న తీరుపై మాకు అభ్యంతరాలు ఉన్నాయి. ఇది రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడానికి, వాటిని అణచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది, అని సమావేశం అనంతరం ఖర్గే అన్నారు.

మిగతా 2లో..

# ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇవ్వదు



## చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ నాకు హామీ ఇచ్చారు: ట్రంప్

- పెరుగుతున్న ప్రాంతీయ ఉద్రిక్తతలకు కేంద్రమైన హోర్ముజ్ ను తెరిపించడాని మేం చేస్తున్న ప్రయత్నాలను చైనా హర్షిస్తోంది
- జి జిన్ పింగ్ కు లేఖ రాశా, ఆయన మంచిగా స్పందిచారు, జవాబు రాశారు
- కొద్ది వారాల్లో నేను చైనా వెళ్తాను, అప్పుడు జీ నన్ను హత్తుకుంటాడు
- చైనా నాయకత్వం, నేను కలిసి తెలివిగా పని చేస్తున్నాం
- తప్పని సరిఅయితే మళ్లి పోరాడుతాం అందులో మనకు సాటి లేదు కదా : ట్రంప్

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15 :**

ఇరాన్‌కు ఆయుధాల సరఫరా చేయకుండా ఉండేందుకు చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను స్వయంగా చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో ఈ అంశాన్ని ప్రస్తావించి, హామీని పొందినట్టు ఆయన తెలిపారు.

పెరుగుతున్న ప్రాంతీయ ఉద్రిక్తతలకు కేంద్రం, ప్రపంచ చమురు కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచేందుకు తన కృషికి బీజింగ్ మద్దతు ఇచ్చిందని తన సామాజిక వేదిక అయిన ట్రూత్ సోషల్ లో పోస్ట్ చేశారు.





నేను హోర్ముజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచుతున్నందుకు చైనా చాలా ఆనందంగా ఉంది. వారి కోసం, ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. ఈ పరిస్థితి తిరిగి ఎప్పుడూ పునరావృతం కాదు. ఇరాన్‌కు ఆయుధాలు పంపకుండా ఉండేందుకు వారు అంగీకరించారు. కొద్దివారాల్లో నేను అక్కడికి వెళ్లినప్పుడు అధ్యక్షుడు జి నన్ను ఆలింగనం చేసుకుంటారు. మేం ఇద్దరం ఎంతో తెలివిగా, చాలా చక్కగా కలిసి పనిచేస్తున్నాం! ఘర్షణ కంటే ఇది ఎంతో మేలు కదా? అయితే ఒక్కటి గుర్తుంచుకోండి, ఒకవేళ తప్పనిసరి అయితే, పోరాడటంలో మనం దిట్టలం. ఇతరులకన్నా ఎంతో గొప్పగా పోరాడగలము! అని ట్రంప్ తన పోస్ట్ లో పేర్కొన్నారు.

అంతకు ముందే, ఇరాన్‌ను ఆయుధీకరించడం ఆపవలసిందిగా కోరుతూ జి జిన్‌పింగ్‌కు నేరుగా రాశానని, అందుకు ఆయన బదులు ఇచ్చారని ట్రంప్ ఫాక్స్ బిజినెస్‌కు చెప్పారు. చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందని నేను విన్నాను.అంటే, ఈ విషయం మీకు అన్ని చోట్లా కనిపిస్తూనే ఉంది, అని ట్రంప్ అన్నారు. అలా చేయవద్దని కోరుతూ నేను ఆయనకు ఒక లేఖ రాశాను, దానికి సమాధానంగా తాను అలా చేయడం లేదని పేర్కొంటూ ఆయన నాకు ఒక లేఖ రాశారు," అని ఆయన వివరించారు.

ఇరాన్‌కు సైనికంగా మద్దతు ఇస్తున్నాయని భావిస్తున్న దేశాలపై ట్రంప్ ప్రభుత్వం ఒత్తిడిని తీవ్రతరం చేస్తున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. తెహ్రాన్‌కు ఆయుధాలు సరఫరా

మిగతా 2లో..

**యుద్ధం ముగింపు దశకు చాలా దగ్గరగా ఉంది : ట్రంప్**

5లో..

**ఇరాన్ పై బలప్రయోగం విఫలం కావడం ఖాయం : పెజెష్కియాన్**

# పలు దేశాలనుంచి చమురు కొనుగోలు చేస్తున్నాం

## విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

- పశ్చిమాసియాపై చర్చించిన మోడీ - ట్రంప్
- హోర్ముజ్ ను నిరంతరం తెరిచి ఉంచాలని మోడీ నొక్కిచెప్పారని వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (వుదయం):**

ఇంధన భద్రతా అవసరాలు, ప్రస్తుత అంతర్జాతీయ మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని భారతదేశం వివిధ దేశాల నుంచి చమురును కొనుగోలు చేస్తూనే ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం తెలిపారు. పశ్చిమాసియాలోని తాజా పరిణామాలపై జరిగిన అంతర్‌మంత్రిత్వ శాఖల సమావేశంలో జైస్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతా అవసరాలు, అంతర్జాతీయ మార్కెట్‌లోని ప్రస్తుత పరిస్థితి, మనం నిర్వహించవలసిన ప్రపంచ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మేం వివిధ దేశాల నుంచి చమురు కొనుగోలు చేస్తూనే ఉన్నాం అని ఆయన అన్నారు.

హోర్ముజ్ జలసంధికి సంబంధించి భారతదేశం పలు దేశాలతో చర్చలు జరుపుతోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. అక్కడ ఉన్న మా మిగిలిన నౌకలు కూడా సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటమే మా ప్రాథమిక ప్రయత్నం, అని ఆయన పేర్కొన్నారు. కీలక వాణిజ్య జలమార్గమైన హోర్ముజ్ జలసంధిలో, అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నౌకా రవాణాకు అంతరాయం ఏర్పడింది.

**పశ్చిమాసియా వివాదంపై చర్చించిన ప్రధాని మోడీ, డొనాల్డ్ ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీ జరిపిన ఫోన్ సంభాషణ గురించి ప్రస్తావిస్తూ, వారు పశ్చిమాసియా వివాదం, ద్వైపాక్షిక సంబంధాలపై

మిగతా 2లో..

# మాది మోడల్ పాలన

- ఇతర రాష్ట్రాల అధికారులు తెలంగాణపై అధ్యయనం చేస్తున్నారు
- రెసిడెన్షియల్ స్కూల్స్ విధ్యార్ధులకు డైట్ ఛార్జీలను కాస్మొటిక్స్ ఛార్జీలను పెంచాం
- జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధులకు ఉదయం పూట అల్పాహారంతో పాటు గ్లాసు పాలు రాగి జావ
- నిరుద్యోగుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్కిల్ వర్సిటీని నెలకొల్పాం సుమారు 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం
- సత్తుపల్లి సభలో ఉపముఖ్యమంత్రి భట్టి
- వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించిన డిప్యూటీ సిఎం



**ఖమ్మం, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**

ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు తెలంగాణ మోడల్ పాలనను చూసి అనేక రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు చదువు, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత మరియు సాగునీరు అందించడమే ఈ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో పర్యటించిన భట్టి..

**వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి**

సత్తుపల్లి ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోనే అదనంగా కల్లూరులో 50 పడకల ఆసుపత్రిని,పెనుబల్లిలో 30 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

వైద్య విద్యను ప్రోత్సహించే దిశగా సత్తుపల్లిలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 14,000 సూపర్ స్పెషాలిటీ బెడ్లను

మిగతా 2లో..

# పరిగి భూసేకరణ ఆపేవరకు ఉద్యమిస్తాం

- అమాయక రైతుల నోటికాడి బుక్క లాక్కోవద్దు
- కలెక్టర్ స్పష్టమైన హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తాం
- వికారాబాద్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట కల్వకుంట్ల కవిత, విశారదన్ మహారాజ్ ధర్నా
- నడిఎండలో నాలుగు గంటలకు పైగా బైఠాయింపు
- కవిత, విశారదన్ అరెస్ట్.. బంటారం పోలీస్ స్టేషన్ కు తరలింపు
- పోలీసుల ఓవరాక్షన్.. కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులు కెమెరాలు లాక్కున్న పోలీసులు



**వికారాబాద్ :**

పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అమాయక రైతుల భూములు లాక్కునేందుకు కుట్రలు చేస్తోందని.. బలవంతపు భూసేకరణ ఆపేవరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

మిగతా 2లో..

# దక్షిణాది మేలుపై రాజీలేదు

- మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్నాం
- దీనిపై గతంలోనే అసెంబ్లీలో తీర్మానం చేశాం
- 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి అన్యాయం: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్15 (వుదయం, ప్రతినిధి):**

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అయన ప్రకటించారు. తాము అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ల కోసం తీర్మానం చేశామని చెప్పారు. ఈ బిల్లుకు రాజ్యసభలో తమ ఎంపీలు మద్దతు ఇస్తారని ఆయన స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బుధవారం ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులతో భేటీ అయిన ఆయన.. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఉంటే దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24శాతం ఎంపీ సీట్లు ఉన్నాయన్న ఆయన.. భవిష్యత్తులో సీట్లు పెంచినా ఈ శాతం తగ్గకుండా చూడాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని, అంత వరకు తొందరపడవద్దని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు. అలాగే రాజకీయ అంశాలతో పాటు పార్టీ సంస్థాగత కార్యక్రమాలపైనా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కేటీఆర్, హరీష్ రావులను ఆదేశించారు.



# ఉపకోటా ఉండితీరాలి

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15 :**

లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌లోనే, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన మహిళల కోసం ప్రత్యేక కోటాను కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి బుధవారం నాడు డిమాండ్ చేశారు. ఎంపిక చేసిన మీడియా ప్రతినిధులతో

మిగతా 2లో..

# అశోక్ మిట్టల్ ఇంటిలో ఈడీ దాడులు



**వుదయం డెస్క్, ఏప్రిల్ 15 :**

విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘన ఆరోపణలకు సంబంధించి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యుడు, ఎగువ సభ ఉప నాయకుడు అయిన డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్‌కు సంబంధించిన పలు ఆవరణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది.

అంతకుముందు, జలంధర్‌లోని మిట్టల్ నివాసంలో ఈడీ అధికారులు సోదాలు

మిగతా 2లో..

# వారసత్వ సంపదను కాపాడుకుంటాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ఏప్రిల్15 (వుదయం, ప్రతినిధి) :**

తెలంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వాటి అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. బుధవారం గోల్కొండ జోన్ లోని సెవెన్ టూంబ్స్

మిగతా 2లో..

# కోటాకు ఒకే డీలిమిటేషన్‌కు నో



మొదటి పేజీ తరువాయి..

తాము మహిళా రిజర్వేషన్లకు నిరంతరం మద్దతు ఇస్తున్నామని, గతంలో ఆమోదించిన సవరణను అమలు చేయాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. వారు (బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం) నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కుట్రపూరిత ఎత్తుగడలు వేస్తోందని, అందుకే, ఈ బిల్లును వ్యతిరేకించాలని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఆర్జేడీ, సిపిఐ, సిపిఐ ఎమ్ నాయకులు పాల్గొన్నారు. డీలిమిటేషన్ కమిషన్ పని చేస్తున్న విధానం చూస్తే, అధికార పార్టీ మెజారిటీతో గెలిచేందుకు ఒక సాధనంగా మారిందని స్పష్టంగా అర్థమవుతుందని జయరామ్ రమేష్ అన్నారు. తాము డీలిమిటేషన్‌కు పూర్తిగా వ్యతిరేకమని, అయితే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన అన్నారు.

# అశోక్ మిట్టల్ ఇంటిలో ఈడీ దాడులు

మొదటి పేజీ తరువాయి..

నిర్వహిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. రాఘవ్ చద్దా స్థానంలో మిట్టల్ ఇటీవల రాజ్యసభలో పార్టీ ఉప నాయకుడిగా నియమితులయ్యారు.

ఎన్నికల ముందు రాజకీయ దురుద్దేశాలతోనే మిట్టల్ ప్రాంగణాల్లో ఈడీ సోదాలు జరిగాయని ఆరోపిస్తూ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బీజేపీని విమర్శించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌పై స్పందిస్తూ, బీజేపీ పంజాబ్ ఎన్నికల సన్నాహాలను ప్రారంభించిందని మాన్ పేర్కొన్నారు. అలాగే మిట్టల్ నివాసం, విశ్వవిద్యాలయంపై జరిగిన దాడులను ఆయన మోడీ విలక్షణ శైలిగా అభివర్ణించారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడదని ఆయన ఉద్ఘాటిస్తూ, మేం కొమ్మ నుండి రాలిపోయే ఆకులం కాదు. తుఫానులను వాటి హద్దుల్లోనే ఉండమని చెప్పండి, అని వ్యాఖ్యానించారు. స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి బీజేపీకి ప్రజల మద్దతు కొరవడిందా అని ప్రశ్నిస్తూ, ఆ పార్టీ దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆప్ హర్యానా నాయకుడు అనురాగ్ ధండా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, పంజాబ్ ప్రజలు ఆప్‌కు గట్టి అండగా నిలిచారని పేర్కొన్నారు.

**అశోక్ మిట్టల్ ఎవరు?**

పంజాబ్‌లోని జలంధర్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు అశోక్ కుమార్ మిట్టల్, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పియు) వ్యవస్థాపక ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన తన న్యాయశాస్త్ర పట్టాను గురు నానక్ దేవ్ యూనివర్సిటీ నుండి, అలాగే ఛత్తీస్‌గఢ్‌లోని అటల్ బిహారీ వాజ్‌పేయి యూనివర్సిటీ (ఏబివియు) నుంచి గౌరవ డాక్టరేట్‌ను పొందారని, ఆయన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన జీవిత విశేషాల ద్వారా తెలుస్తోంది. పంజాబ్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ద్వారా 2022లో రాజకీయాల్లోకి ప్రవేశించారు.

# పలు దేశాలనుంచి చమురు కొనుగోలు చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి..

చర్చించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. హార్మూజ్ జలసంధిని తెరిచి, సురక్షితంగా ఉంచాల్సిన అవసరాన్ని కూడా ప్రధాని నొక్కిచెప్పారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు.

హార్మూజ్ జలసంధిపై ఇరాన్ విధించిన దిగ్బంధనం భారతదేశ సరఫరా గొలుసులో తీవ్ర అంతరాయాన్ని కలిగించింది. భారతదేశం తన ముడి చమురులో 85% కంటే ఎక్కువ దిగుమతి చేసుకుంటూ, ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతి దారుగా నిలుస్తోంది. ఈ చమురులో అధిక భాగం గల్ఫ్ ప్రాంతం నుంచి వస్తుంది, భారత్‌ను చేరడానికి హార్మూజ్ జలసంధి గుండా రవాణా అవుతుంది.

ఇదిలా ఉండగా, ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్ మాట్లాడుతూ, గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు, అని ఆయన అన్నారు. భారతదేశంలోని అన్ని నౌకాశ్రయాల వద్ద కార్యకలాపాలు సాధారణంగానే సాగుతున్నాయని, ఎటువంటి రద్దీ నివేదికలూ అందలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

# ఇరాన్‌కు చైనా ఆయుధాలు ఇవ్వదు

మొదటి పేజీ తరువాయి..

చేసే దేశాలు 50 శాతం వరకు సుంకాలతో సహా ఆర్థికపరమైన శిక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని గత వారం ట్రంప్ హెచ్చరించారు. ఇటీవల ఇరాన్ అణు కర్మాగారాలపై అమెరికా జరిపిన సైనిక దాడులను కూడా ట్రంప్ సమర్థించుకున్నారు. కొన్ని వారాల వ్యవధిలోనే తెహ్రాన్ అణ్వాయుధాలను సంపాదించకుండా ఆ దాడులు నిరోధించాయని ఆయన పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో కుదిరిన 2015 నాటి అణు ఒప్పందాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, వారు కొద్ది వారాల్లోనే అణ్వాయుధాన్ని సముపార్జించుకునే వారు, ఉపయోగించేవారు కూడా అని ఆయన అన్నారు. గల్ఫ్ దేశాలు ఇరాన్ నుండి మరిన్ని దాడులను ఎదుర్కొనే అవకాశం లేదని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధనానికి చైనా, సౌదీ అరేబియాతో సహా ప్రధాన శక్తుల నుండి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదని ఆయన అన్నారు.

# మాది మోడల్ పాలన

మొదటి పేజీ తరువాయి..

అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం వైద్యం, విద్యను రెండు కళ్లుగా భావిస్తూ భారీగా పెట్టుబడులు పెడుతోందని ఆయన తన ప్రసంగంలో నొక్కి చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా పాఠశాలలను నిర్మిస్తున్నామని, ఒక్కో పాఠశాలకు సుమారు రూ. 200 కోట్లు వెచ్చిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.

ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు తెలిపారు.

రెసిడెన్షియల్ స్కూల్స్ లో చదివే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40% మేర, కాస్మెటిక్ ఛార్జీలను 200% మేర పెంచినట్లు వివరించారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారంతో పాటు ఒక గ్లాసు పాలు, రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో అనేక విద్యుత్ సబ్‌స్టేషన్లతో పాటు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈకో టూరిజం ప్రాజెక్టును కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ, ప్రతి కుటుంబం రాష్ట్రంపై నమ్మకం, భరోసాతో ఉండాలనేదే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

సత్తుపల్లి, అశ్వారావుపేట, వైరా, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.



నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, ఈ టెక్నాలజీ సెంటర్లను దానికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లలో అడ్మిషన్లు కల్పిస్తామని, శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2వేల స్కాలర్‌షిప్ అందజేస్తామని ప్రకటించారు.

టాటా వంటి సంస్థల భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు దక్కేలా శిక్షణ ఇస్తామన్నారు.

తెలంగాణలోని సుమారు 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇది దేశంలోనే ఆదర్శవంతమైన కార్యక్రమమని చెప్పారు.

ఖమ్మం జిల్లాలో గతంలో 4,11,143 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ఈప్రభుత్వం వచ్చాక అదనంగా 57,088 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 13,22,929 మంది లబ్ధిదారులకు (సుమారు 90% జనాభాకు) సన్నబియ్యం అందుతోందని వివరించారు.

ఖమ్మం జిల్లాలో గత కొన్ని దశాబ్దాలుగా 3,40,236 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ప్రస్తుత ప్రభుత్వం అదనంగా 3,16,264 ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన మరియు పనుల కోసం ఇప్పటికే ₹2,500 కోట్లు మంజూరు చేసినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.

చదువుకున్న ప్రతి బిడ్డకు ఉద్యోగం, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత మరియు సాగునీరు అందించడమే ఇందిరమ్మ రాజ్యపు ప్రధాన సంకల్పం అన్నారు.

**గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇళ్లు...**

సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటికి ₹5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సహాయమని తెలిపారు.

జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 4,50,000 ఇళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

లబ్ధిదారులు ప్రతి వారం తమ ఇంటి నిర్మాణ ప్రగతిని అప్‌లోడ్ చేస్తే, అధికారులు వెంటనే బిల్లులు చెల్లించేలా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

**పర్యాటక రంగం అభివృద్ధి**

సత్తుపల్లి సమీపంలోని పులిగుండాల చెరువు మరియు కనకగిరి హిల్స్ ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటక పటంలో నిలిచేలా "ఈకో టూరిజం" ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రకటించారు.

ఈ పర్యాటక ప్రాంతం రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు & స్కిల్ యూనివర్సిటీ

ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వారావుపేట, వైరా, పాలేరు మరియు మధిర నియోజకవర్గాల్లో అత్యాధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు వీటిలో అడ్మిషన్లు కల్పించి, టాటా కామ్ వంటి సంస్థల భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇస్తామన్నారు.

శిక్షణ పొందే విద్యార్థులకు ప్రోత్సాహకంగా నెలకు ₹2,000 స్కాలర్‌షిప్ అందజేస్తామని హామీ ఇచ్చారు.

**ఆహార భద్రత మరియు సాగునీరు**

రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో కొత్తగా 57,000 రేషన్ కార్డులు మంజూరు చేశామని, తద్వారా జిల్లాలోని 90% జనాభాకు ఆహార భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అదనంగా 3,16,264 ఎకరాలకు సాగునీరు అందించడానికి ₹2,500 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

# ఉపకోటా ఉండితీరాలి

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చర్యను తన పార్టీ స్వాగతిస్తున్నప్పటికీ, అణగారిన వర్గాలకు ప్రత్యేక ఉపకోటా లేకపోవడం వల్ల ఈ చర్య ఉద్దేశ్యం భారీ స్థాయిలో నీరుగారిపోయే ప్రమాదం ఉందని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్రం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిందని ఆమె తెలిపారు; అయితే, నిర్దిష్ట రక్షణలు లేనప్పుడు ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వర్గాలకు చెందిన మహిళలకు ఆశించిన ప్రయోజనాలు నిజంగానే అందుతాయా అనే విషయంపై ఆమె సందేహాలను వ్యక్తం చేశారు.

అన్ని వర్గాలలో జనాభాకు అనుపాతంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తమ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తోందని, అయితే రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాలు, ఒత్తిళ్ల కారణంగా ఈ ఆలోచనకు మద్దతు ఇవ్వలేదని మాయావతి ఆరోపించారు.

2023లో, లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలన్న బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మహిళలకు 50 శాతం సీట్లు రిజర్వ్ చేసినా, ఈ పరిమితిలోనే ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించినా, తాను, తన పార్టీ ఆ బిల్లుకు మద్దతు ఇస్తామని, దానిని ఆమోదింపజేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్‌ను రాజకీయ కోణంలో కాకుండా, భద్రత, గౌరవం, సామాజిక ఉన్నతి కోణంలో చూడాలని ఆమె నొక్కిచెప్పారు. లేకపోతే, పాతుకుపోయిన సామాజిక వ్యవస్థలు దాని ప్రభావాన్ని పరిమితం చేయగలవని ఆమె హెచ్చరించారు.



మహిళా సాధికారతపై చర్చలు జరుగుతున్నప్పటికీ, విధానపరమైన స్పష్టత, రాజకీయ సంకల్పం లేకపోవడం వల్ల సరైన అమలుకు ఆటంకం ఏర్పడిందని ఆమె బుధవారం అన్నారు. ఫలితంగా, మహిళలపై, ముఖ్యంగా బలహీన వర్గాలకు చెందిన వారిపై, అణచివేత, కుల ఆధారిత వివక్ష, దోపిడీకి సంబంధించిన ఘటనలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి, అని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుంటూ, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి మహిళలకు ఉపకోటాల (సబ్ కోటాలు) అంశాన్ని ఇప్పుడే ఎందుకు లేవనెత్తుతున్నారని ఆమె ప్రశ్నించారు; గతంలో తమ హయాంలో కుల వివక్ష కారణంగా ఈ అంశాన్ని విస్మరించారని ఆమె ఆరోపించారు.

బి.ఆర్. అంబేద్కర్ ను ప్రస్తావిస్తూ, మహిళలకు సమానత్వం కల్పించే లక్ష్యంతో ఉన్న రాజ్యాంగ నిబంధనలు కాలక్రమేణా నీరుగారిపోయాయని, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, మహిళల హక్కులు వంటి అంశాలపై ఆయన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయడాన్ని ఆమె ఉదహరించారు. మహిళల ప్రాతినిధ్యం, సాధికారతలో అర్థవంతమైన పురోగతిని సాధించేందుకు, ఈ అంశాన్ని పక్షపాత రాజకీయాలకు అతీతంగా ఉంచి, వీలైనంత త్వరగా అమలు చేయాలని మాయావతి కోరారు.

# వారసత్వ సంపదను కాపాడుకుంటాం

మొదటి పేజీ తరువాయి..

కటోరా హౌస్, కేబీ మ్యూజియం ను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో మంత్రి జూపల్లి పర్యటించి, కుతుబ్ షాహీ టూంబ్స్ లోని ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లో జరుగుతున్న పనులను పరిశీలించి,వక్ఫ్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న పనులను మినహాయించి, మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్ ను సందర్శించారు. పురావస్తు శాఖ, జీ హెచ్ ఎం సి, హెచ్ ఎం డీ ఏ, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ ఆటోఆరిటీని సమన్వయం చేసుకుని , డీపీఆర్ ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హౌస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని జీ హెచ్ ఎం సి అధికారులు ఆదేశించారు. అనంతరం గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మోన్యుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడి నుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చారిత్రాత్మక విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంను పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల ( ఖాదీ) ప్రదర్శనను ఏర్పాటు చేయాలని పురావస్తు , టీజీటీడీసీ, క్యూక్యూఎస్డీఏ అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనుక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ కుర్చీపై రేవంత్ కన్ను

హైదరాబాద్, ఏప్రిల్ 15 (వుదయం, ప్రతినిధి)

సీఎం రేవంత్ రెడ్డి దృష్టి ఇప్పుడు తెలంగాణపై కంటే మల్లికార్జున ఖర్గే సీటుపైనే ఎక్కువగా ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఖర్గే తర్వాత ఎలాగైనా ఏఐసీసీ అధ్యక్ష పదవిని దక్కించుకోవాలనే ప్లాన్‌తోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వింతైన ప్రతిపాదనలు తెరపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్న ఆయన కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. బుధవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఏలేటి...

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన అంశం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డీలిమిటేషన్ చట్టాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. 1972లో కాంగ్రెస్ పార్టీ చేసిన డీలిమిటేషన్ వల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక లోక్‌సభ సీటు తగ్గిందని మహేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం ఉండాలని రాజ్యాంగమే చెబుతోందని, ఆనాడు కాంగ్రెస్ చేసిన పొరపాటతోనే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం కేవలం 24 శాతానికే పరిమితమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యతో రిజర్వేషన్లు అమలు చేస్తే మహిళలకు కేవలం 170 సీట్లు మాత్రమే వస్తాయని చెప్పారు., అదే సీట్లు పెంచిన తర్వాత అమలు చేస్తే ఆ సంఖ్య 270 దాటుతుందని ఆయన లెక్కలతో వివరించారు. మహిళలకు చట్టసభల్లో సరైన గౌరవం దక్కాలంటే సీట్ల పెంపు అనివార్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచిస్తున్న విధానాలపై మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో సెటైర్లు వేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని 'హైబ్రిడ్ పాలసీని' రేవంత్ రెడ్డి కనిపెట్టారని, దీన్ని తాను 'గాంధీ డీలిమిటేషన్ ప్రాసెస్ అని పిలుస్తానని ఎద్దేవా చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అన్ని రాష్ట్రాల్లో 50 శాతం పెంపు విధానం గురించి రేవంత్ మాట్లాడుతుండటం హాస్యాస్పదమని పేర్కొన్నారు.



# నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం తప్పుడు ప్రచారం

వరంగల్, ఏప్రిల్15 (వుదయం ప్రతినిధి) :

డీలిమిటేషన్ పేరుతో ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే తప్పుడు సాకుతో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టవద్దని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వహిస్తుందని చెప్పారు .. అనవసరపు విమర్శలు మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని సీఎంకు ఆయన సూచించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి వాస్తవాలను వక్రీకరించడం రేవంత్ రెడ్డికి తగదని, డీలిమిటేషన్‌పై అవగాహన పెంచుకోవాలని రాంచందర్ రావు సూచించారు. బుధవారం వరంగల్‌లో పర్యటించిన ఆయన.. అక్కడ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా అమలయ్యే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. డీలిమిటేషన్ అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుందని స్పష్టంగా తెలిసినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను అయోమయానికి గురిచేసేలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ప్రతిపాదిస్తున్న 'హైబ్రిడ్ మోడల్' అనేది ప్రపంచంలో ఎక్కడా లేని వింత అని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా సీఎం అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

# ఛత్తీస్‌గఢ్ వేదాంత పవర్ ప్లాంట్‌లో బాయిలర్ పేలుడు

## 13 మంది మృతి, 40 మందికి పైగా గాయాలు

(వుదయం ప్రతినిధి):

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని శక్తి జిల్లాలో మంగళవారం చోటుచేసుకున్న ఘోర పారిశ్రామిక ప్రమాదం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. సింఘితరాయ్ ప్రాంతంలో ఉన్న వేదాంత పవర్ ప్లాంట్‌లో బాయిలర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ విస్ఫోటనం సంభవించి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తీవ్రంగా చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 13 మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికార వర్గాలు ధృవీకరించగా, మరో 40 మందికి పైగా తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే, మంగళవారం మధ్యాహ్న సమయంలో ప్లాంట్‌లో సాధారణ విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఆకస్మికంగా బాయిలర్ ట్యూబ్ పేలిపోవడంతో తీవ్ర విస్ఫోటనానికి గురయ్యారు. పేలుడు తీవ్రత అంతగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ, దూళి కమ్మేసింది. భారీ శబ్దంతో జరిగిన ఈ ఘటనతో కార్మికులు భయంతో అటు ఇటు పరుగులు తీశారు. కొంతమంది శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు ప్రాథమిక సమాచారం అందింది.



సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు, అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. శిథిలాల తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఇంకా పలువురు కార్మికులు చిక్కుకుని ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తమవుతోంది. గాయపడిన వారిని సమీప ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి అత్యవసర వైద్య చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని వైద్యులు వెల్లడించారు. బాధిత కుటుంబాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్లాంట్ పరిసర గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రమాదానికి గల అసలు కారణాలపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు ఇచ్చింది. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు సరిగా పాటించలేదా అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల నిర్వహించిన భద్రతా తనిఖీలలో ఎలాంటి లోపాలు బయటపడ్డాయా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా, కార్మిక సంఘాలు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికుల భద్రతపై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఈ ఘటన దేశవ్యాప్తంగా పారిశ్రామిక భద్రతపై మరోసారి చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పరిగి భూసేకరణ ఆపేవరకు ఉద్యమిస్తాం

మొదటి పేజీ తరువాయి..

పరిగి మండలం కళ్లాపూర్, రాపోల్, భట్ల చందారం గ్రామాల్లో భూసేకరణకు నిరసనగా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, బాధిత రైతులతో కలిసి బుధవారం వికారాబాద్ ఆర్డీవో ఆఫీస్ ఎదుట ధర్నా చేశారు. నాలుగు గంటలకు పైగా నడిఎండలో బైఠాయించి ఆందోళన చేశారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతుల భూములు తీసుకుంటూ వారి నోటికాడి బుక్క లాక్కుంటోందని మండిపడ్డారు. రైతుల భూములు లాక్కుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాపానికి ఆ పార్టీని కాల్చి బూడిద చేసినా పాపం లేదన్నారు. కళ్లాపూర్, రాపోల్, భట్ల చందారం సహా పలు గ్రామాల్లో రైతుల మొత్తం భూములను తీసుకొని వారికి దిక్కులేని పరిస్థితి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి రైతుల బాధ రాష్ట్రం మొత్తానికి తెలియాలన్న ఉద్దేశంతోనే వికారాబాద్ లో ఆందోళన చేపట్టామన్నారు. పరిశ్రమల పేరుతో ప్రభుత్వం సేకరించనున్న 1250 ఎకరాల్లో వెయ్యి ఎకరాలు అసైన్డ్ భూములేనని, మిగతా 250 ఎకరాల భూమి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులవేనని చెప్పారు. ఏళ్ల క్రితం ఇచ్చిన భూములను లాక్కోవటమంటే వారి పొట్ట కొట్టటమేనని విమర్శించారు. ఈ కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో రైతులు ఎక్కడ కూడా సంతోషంగా లేరని చెప్పారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, యూరియా, మద్దతు ధర ఇలా ఏదో ఒక సమస్యతో రైతులంతా బాధపడుతున్నారని చెప్పారు. ఒక వైపు మూసీ బాగు చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి...మరో వైపు మూసీ నెత్తిన పరిశ్రమలు తెచ్చిపెడతానని అంటున్నాడని విమర్శించారు. పరిశ్రమల కాలుష్యాన్ని మళ్లీ మూసీలోకి తరలిస్తారా? అని ప్రశ్నించారు.

**పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లైంది**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లైందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రైతుల పట్ల ఎలా వ్యవహరించిందో అంతకన్నా దారుణంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. పెద్ద రైతుల జోలికి పోకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులనే ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా లేకపోయినప్పటికీ బలవంతంగా వారి నుంచి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగనివ్వమన్నారు. ఎక్కడ రైతులకు అన్యాయం జరిగితే అక్కడ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఉంటుందన్నారు. మరో పది రోజుల్లో తెలంగాణకు ప్రాంతీయ పార్టీ రాబోతుందని...పార్టీ ఏర్పాటు తర్వాత కూడా మరిన్ని ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు.



**స్పష్టమైన హామీ ఇవ్వని కలెక్టర్**

పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములు కోల్పోతున్న రైతుల సమస్యపై కలెక్టర్ తో కవిత మాట్లాడారు. ఆందోళన విరమించాలని నచ్చచెప్పేందుకు కలెక్టర్ స్వయంగా కవితకు ఫోన్ చేశారు. ఐతే బాధిత రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా వినాలని ఆమె కోరారు. రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకోవాలనుకుంటున్న భూములన్నీ కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులవేనని గుర్తు చేశారు. వారందరి దగ్గరకు కలెక్టర్ వెళ్లి వారి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటేనే ఆందోళన విరమిస్తామని చెప్పారు. దీనిపై ఆర్డీవో తో మాట్లాడుతానంటూ కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వలేదు. దీంతో కవిత, విశారదన్ ఆందోళన కొనసాగించారు.

**పోలీసుల ఓవరాక్షన్**

రైతుల భూముల విషయంలో ఆందోళనకు దిగిన కవిత, విశారదన్ పట్ల పోలీసులు ఓవరాక్షన్ చేశారు. వారిని బలవంతంగా ఆరెస్ట్ చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. పోలీసుల తీరుపై కవిత, విశారదన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కవిత, విశారదన్ ను అరెస్ట్ చేసి బంటారం స్టేషన్ కు తరలించారు. అటు రైతుల ఆందోళనలో జర్నలిస్టుల, రైతుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. కెమెరాలు లాక్కొని జర్నలిస్టులను నెట్టేశారు.

**తెలంగాణకు అన్యాయం చేసే కుట్ర**

జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాల పునర్విభజన సాకుతో తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్ర చేస్తోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తెలంగాణ ప్రజల గొంతు అణిచివేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ఆర్థికాభివృద్ధి, కుటుంబ నియంత్రణను పాటించి దేశానికి దక్షిణాది రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని కవిత అన్నారు. అలాంటి రాష్ట్రాలను మరింత ప్రోత్సహించాల్సింది పోయి రాజకీయ ప్రాధాన్యత తగ్గించే కుట్ర చేస్తారా అని మండిపడ్డారు. పార్లమెంట్ లో తెలంగాణ తో పాటు దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని కాపాడుకుంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం పార్లమెంట్ లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యమే చాలా తక్కువని చెప్పారు. ఈ శాతాన్ని పెంచాల్సింది పోయి... ఇష్టానుసారంగా పరిమితులు విధించటం సరికాదన్నారు. జనాభా ప్రాతిపదికన అంటూ జరుగుతున్న అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచాలని చూస్తే అది తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందన్నారు. తెలంగాణ రాజకీయ సార్వభౌమధికారాన్ని రక్షించుకునేందుకు అవసరమైతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం



**చేవెళ్ల ఏప్రిల్ 15(వుదయం)** చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన గూడెం చంద్రకళ, ఇందిరమ్మ ఇంటిని స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మరియు గ్రామ సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న శేఖర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... పేదల గృహ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటి కలను నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అంతేకాకుండా, పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలంటే సొంత ఇల్లు అత్యవసరమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సర్పంచ్ కావలి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెంటయ్య గౌడ్,చేవెళ్ల మండల నాయకులు, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పడాల ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ న్యాలట బుచ్చయ్య,సింగప్పగూడెం,సర్పంచ్ రవి,తల్లారం దుద్దాగు.ఉప సర్పంచ్ మొహమ్మద్ నవాజ్ వార్డు నెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మా గ్రామానికి డంపింగ్ యార్డ్ ముప్పు వద్దు

# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**జీవో 111 నిబంధనలకు విరుద్ధం: పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తుల ఆందోళన**
**నీటి వనరుల మనుగడకే ముప్పు: డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర వ్యతిరేకత**
**కదిలిన కమ్మెట.. ప్రజావాణిలో మిన్నంటిన నిరసన**





**చేవెళ్ల ఏప్రిల్ 15 (వుదయం)** చేవెళ్ల మండల పరిధిలోని మండలం కమ్మెట గ్రామ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయనున్నట్లు జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కమ్మెట గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉత్పత్తి అయ్యే చెత్తను తమ గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో డంపింగ్ చేయడం సరికాదని, ఇది గ్రామ ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగించే అంశమని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మున్సిపాలిటీకి సంబంధం లేని గ్రామాన్ని డంపింగ్ యార్డ్‌కు ఎంపిక చేయడం అన్యాయమని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లి తమ నిరసనను వ్యక్తం చేశారు. సుమారు 200 మంది గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు కలసి ప్రజావాణిలో పాల్గొని అధికారులకు సమస్యను వివరించారు. అన్ని గ్రామాలను వదిలి కేవలం తమ గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని మాత్రమే మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌కు కేటాయించడం వెనుక కారణాలు ఏమిటో వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామం ప్రశాంత వాతావరణంలో ఉండగా ఇలాంటి నిర్ణయంతో గ్రామాన్ని చెత్త కుప్పగా మార్చే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.గ్రామం జీవో 111 పరిధిలో ఉన్న ప్రాంతమని, ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతుందని గ్రామస్తులు తెలిపారు. చెత్త నుంచి వచ్చే దుర్వాసన, గాలి కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల గ్రామంలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా చెత్త నుంచి వచ్చే మొరుగు నీరు మూసి కాలువ ద్వారా ప్రవహించి గండిపేట చెరువులోకి చేరే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో చెరువు నీరు కలుషితం అయి తాగునీటి సమస్యలు తలెత్తడంతో పాటు వ్యవసాయ భూములు, పంటలు, పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు కలెక్టర్‌కు వివరించారు.డంపింగ్ యార్డ్ కోసం ఎంపిక చేసిన స్థలం ప్రధాన రోడ్డుకు పక్కనే ఉండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని, చెత్త వాహనాల రాకపోకలతో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.అంతేకాకుండా ఆ స్థలానికి సమీపంలో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, చెట్టు డాం వంటి ప్రజాప్రయోజన అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను చెత్త డంపింగ్‌తో నాశనం చేయడం సరికాదని అన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై కలెక్టర్‌తో పాటు ఆర్డీవో, తాసిల్దార్‌లకు కూడా గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంద్రిక పద్మమ్మ, ఉప సర్పంచ్ విష్ణు గౌడ్, మాజీ సర్పంచులు పెంటయ్య, హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్యతో పాటు గ్రామస్తులు బుడ్డా అంతయ్య, సురేందర్ గౌడ్, బండ పెంటయ్య, బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హల్లెలూయ.. పట్టించుకోండయ్యా ..!

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు క్రైస్తవులను ఆదరించండి**
**మా బిడ్డ రవితేజకు కో ఆప్షన్ పదవి ఇవ్వండి**
**క్రైస్తవ సమాజం నుండి కోఆప్షన్ పదవికి పెరుగుతున్న ఒత్తిడి**



**షాద్ నగర్ ఏప్రిల్ 15 (వుదయం)** నియోజక వర్గంలోని అన్ని మండలాల నుండి క్రైస్తవ పాస్టర్ల సిఫారసు ఆ ప్రభువు ఎల్లవేళలా మీ వెన్నంటి ఉండి పాలిస్తున్నాడు.. క్రైస్తవ సోదరులు కూడా మీ వెంటే ఉన్నారు.. మా బిడ్డ రవితేజకు ప్రజా సేవ చేసుకునే అవకాశం కల్పించండి అంటూ షాద్ నగర్ క్రైస్తవ పాస్టర్లు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు విన్నవిస్తున్నారు. షాద్ నగర్ మున్సిపల్ కోఆప్షన్ పదవుల ఎంపిక వేళ నియోజకవర్గం లోని క్రైస్తవ సోదరులు పాస్టర్లు, ఫాదర్స్ అందరూ తమ వర్గం రాజకీయ భవిష్యత్తు కోసం ఎమ్మెల్యేను ప్రార్థిస్తున్నారు. షాద్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు రవితేజకు కో ఆప్షన్ పదవిని క్రిస్టియన్ మైనార్టీ కోట కింద కేటాయించాలని ఎమ్మెల్యే శంకర్‌కు బహిరంగ వినతి పత్రం విడుదల చేశారు. ఇటీవల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి క్రైస్తవ సోదరులు పాస్టర్లు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు స్వయంగా కలిసి విన్నవించడానికి రాగా ఎమ్మెల్యే లేకపోవడంతో వారు నిరాశగా వెనతిగారు. ఆ తర్వాత ఈ లేఖను మీడియాకు విడుదల చేశారు. రవితేజకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే శంకర్ వెంటనే ఆయనను ప్రతిపాదిస్తూ తమ క్రైస్తవ సమాజం నుండి కూడా ఎంతో మద్దతు కూడగట్టారని ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వైపు క్రైస్తవ సోదరులు నిలిచారని అందుకే గత ఎన్నికల్లో అసెంబ్లీ పక్షాన ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్‌కు మద్దతు చేసి గెలిపించగలిగామని వారు పేర్కొన్నారు. ఈ సమయంలో క్రైస్తవ సమాజాన్ని కూడా ఎమ్మెల్యే శంకర్ బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా క్రైస్తవ సమాజం నుండి రవితేజకు కోఆప్షన్ పదవి దొరికే ఛాన్స్ లేదని రవితేజ ఆందోళన చెందుతున్నారు. క్రిస్టియన్ మైనార్టీ కోటాలలో ఆ రెండు పదవులను ముస్లిం మైనార్టీలకే మొగ్గు చూపుతున్నారని క్రైస్తవులను పట్టించుకునే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదని రవితేజ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ లేఖను ఎమ్మెల్యేకు సిఫార్సు చేసేందుకు తీసుకురాగా అక్కడ తమకు నిరాశ ఎదురయిందని ఈ మల్లేశంకర్ ఈ అంశాన్ని గమనించి క్రైస్తవ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరుతున్నారు. మున్సిపల్ శాఖలో కోఆప్షన్ పదవిని తమకు కట్టబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు పార్టీ వర్గాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. క్రైస్తవులకు పదవి విషయంలో ద్రోహం చేయవలదని ఆ అవకాశం రానివ్వొద్దని దేవుడిని వేడుకుంటున్నారు..



## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.. పదిమందికి 'దళిత రత్న' పురస్కారాలు

**న్యాయవాది చిత్తారి అనంతయ్య చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 15 (వుదయం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో 135వ భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టగా, దళితులు, అనగారికులాలు, సంచార జాతుల అభ్యున్నతి కోసం విశేష సేవలు అందించిన ప్రముఖులను ప్రత్యేకంగా గుర్తించి దళిత రత్న అవార్డులతో సత్కరించారు. 1404 2026 నాడు నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు, సంఘాల నాయకులు, మేధావులు, అభిమానులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ జయంతి ఉత్సవాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రి శ్రీ అట్లూరి లక్ష్మణ్ కుమార్ (సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ, ఎస్టీ) పాల్గొని 135వ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. కమిటీ కోచైర్మన్స్‌గా శ్రీ రమేష్ బాబు, శ్రీ గల్లిబిల్లి ప్రభాకర్ గార్లు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో సేవా కార్యక్రమాలతో ముందుకు వచ్చిన వ్యక్తులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి దళిత రత్న అవార్డులను అందజేశారు. సభలో హర్షధ్వానాలు, అభినందనలు వెల్లువెత్తగా, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే సేవకులను గౌరవించడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తూర్పాటి హనుమంతు గారి చేతుల మీదుగా పలువురు ప్రముఖులకు అవార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతల్లో శ్రీ కిన్నెర యాదగిరి (తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా), శ్రీ చిత్తారి వెంకటయ్య (నర్సాపూర్, మెదక్ జిల్లా), శ్రీ డాక్టర్ విభూతి వెంకటేశ్వర్లు (సీనియర్ అడ్వకేట్, హైకోర్టు హైదరాబాద్), శ్రీ చిత్తారి గురుపాదం (సామాజికవేత్త), శ్రీ ఉర రామకృష్ణ (టీఎస్ఆర్టీసీ జోనల్ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు) తదితరులు ఉన్నారు. వీరందరూ దళిత పిల్లలకు విద్యా సేవలు, సమాజ హిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందినవారిగా గుర్తింపు పొందారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిత్తారి అనంతయ్య అడ్వకేట్ (AIBBJ అధ్యక్షులు) పాల్గొని అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ ఆశయాలే సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొంటూ, దళితులు, అంటరాని కులాలు, సంచార జాతులు ఎదుర్కొంటున్న అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. దళిత రత్న అవార్డులు అందుకున్న వారి సేవలు మరింత మందికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ప్రజలు కోరారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిపై తీవ్ర దాడి




**షాద్ నగర్ నియోజకవర్గం ఎదిర గ్రామంలో సంఘటన**
**పొలంలోని కొట్టం వద్ద అవమానియ రీతిలో ఘటన**
**పొలం వద్ద కాళ్లు చేతులు కట్టేసి ఘాతుకం**
**దళితురాలు శోభమ్మకు తీవ్ర గాయాలు**

**షాద్ నగర్ ఏప్రిల్ 15 (వుదయం)** ఓ దళిత మహిళను అర్ధరాత్రి పశువుల కొట్టంలో బంధించి విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా దాడి చేసి గాయాలపాలు చేసిన ఘటన సంచలనం సృష్టిస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం పరిధిలోని ఎదిర గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదిరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభమ్మను అదే గ్రామానికి చెందిన మైలారం బందయ్య, వడ్డే అశోక్, గోడుగోని పల్లి మొగులయ్య విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితులు హలో షాద్ నగర్ కేపి మీడియాకు తెలిపారు. ఎదిర గ్రామానికి చెందిన మైలారం అంజయ్యకు శోభమ్మకు మధ్య సంబంధం ఉందని ఆరోపిస్తూ అనుమానిస్తూ అంజయ్య కుమారుడు మైలారం బందయ్య మరో ఇద్దరితో కలిసి పథకం ప్రకారం శోభమ్మపై నిన్న అర్ధ రాత్రి దాటిన తర్వాత దాడికి తెగబడ్డారు. పశువుల కొట్టం వద్ద శోభమ్మను రావాలని పిలిచిన మైలారం అంజయ్య అక్కడ లేకపోగా అతని కుమారుడు మైలారం బందయ్య, వడ్డే అశోక్, మొగులయ్య ముగ్గురు సంఘటన స్థలంలో ఉన్నారు. అర్ధరాత్రి వేళ ఆమెను బలవంతంగా కాళ్లు చేతులు కట్టేసి నేలపై పోర్లించి మరి కొట్టారు. శోభమ్మ తీవ్ర గాయాలు చూస్తే విషయం అర్థమవుతుంది. అర్ధరాత్రి సమయంలో మహిళను వ్యవసాయ పొలం వద్దకు పిలిచి చేతులు కాళ్లు కట్టేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాల పాలైంది. దెబ్బలకు తాళలేక స్పృహ కోల్పోవడంతో ఆమె చనిపోవిజయ్ తెలి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అత్యంత దారుణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఎదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభపై మైలారం బందయ్య తదితర వ్యక్తులు పథకం ప్రకారం దాడి చేయడం అన్యాయమని, ఒక దళితురాలిపై అవమానియ పద్ధతిలో చేతులు కాళ్లు కట్టి హింసించి చనిపోయిందని భావించి ఆమెను గ్రామంలో పడేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యని రాజు ఖండించారు. దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు రక్షణ లేకపోతే సిగ్గుచేటని వెంటనే ఈ ఘాతుకానికి పాల్పడిన మైలారం అంజయ్య, మైలారం బంధయ్య, వడ్డే అశోక్, మొగులయ్య తదితరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు. ఈ చర్యను తాము ఉపేక్షించమని తెలిపారు. శోభపై వ్యక్తిగత విషయాలు ఆరోపణలు తదితర విషయాలను పక్కన పెడితే ఒక మహిళను అత్యంత పాషవీకంగా దాడి చేయడం మాత్రం తగదని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించిన విధంగా అందరిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేకపోతే పోలీస్ స్టేషన్ ముందు న్యాయం కోసం బయట ఇస్తానని హెచ్చరించారు..

## దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు



**రంగారెడ్డి ఏప్రిల్ 15 (వుదయం)** షాద్నగర్ పట్టణంలో శివ మారుతి గీత అయ్యప్ప స్వామి దేవాలయంలో విష్ణు పూజ పురస్కరించుకొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ లష్కర్ ఆంజనేయులు, కూచూరి ప్రవీణ్ ,మార్గం రాజేష్ రాఘవేందర్ ,లక్మి పతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## మహనీయుల జీవిత చరిత్రలు స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)** విద్యార్థులు తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకునేందుకు మహనీయుల జీవిత చరిత్రలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ఎస్సీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ప్రభావం మారిన బడుగు వర్గాల బతుకు చిత్రం అనే అంశంపై పోటీలు నిర్వహించగా జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, పలువురు వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు

### అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు 12 నెలల జీతం ఇవ్వాలి

## జానో జాగో సంఘం డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వంలో పనిచేసే గురుకుల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 12 నెలల జీతం ఇవ్వాలని జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం జాతీయ అధ్యక్షుడు సయ్యద్ నిసార్ అహ్మద్, జాతీయ ఉపాధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేసినప్పటికీ వీరి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదని అన్నారు. పనికి తగ్గ వేతన ఇవ్వాలని సుప్రీంకోర్టు స్టే ఇచ్చినప్పటికీ కొన్ని రాష్ట్రాలు వాటిని అమలు చేయక ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకుంటుందని వారు పేర్కొన్నారు. 10 నెలలు జీతమే ఇస్తూ రెండు నెలల జీతం ఇవ్వకపోతే వారి కుటుంబాలు రోడ్డున పరే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వ వీరిని తప్పకుండా ఆదుకొని వారి కుటుంబాలకు భరోసాగా ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వటమే కాదు వాటిని అమలు కూడా చేయాలని తెలిపారు. ప్రభుత్వం విరిని పట్టించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

## పీర్జాదిగూడ బి ఆర్ ఎస్ లో భారీ చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన కే టీ ఆర్



**మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 15.** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో బుధవారం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్, వెల్లంకి శశిధర్ రెడ్డి, దొంతిరి మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒంటెరు మాధవ రెడ్డి, సోమిరెడ్డి తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు.హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు.ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రంరాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆదొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతే రక్షణ: వట్టినాగులపల్లిలో ఘనంగా అగ్నిమాపక వారోత్సవాల నిర్వహణ

**వేసవిలో అజాగ్రత్త వద్దు**
**ప్రతి క్షణం అప్రమత్తతే రక్షణ కవచం**
**తీవ్రమవుతున్న ఉష్ణోగ్రతలు: అగ్నిమాపక శాఖ ప్రత్యేక నిఘా**



**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (వుదయం)** తెలంగాణ రాష్ట్ర ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం వట్టినాగులపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అగ్ని ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై స్పష్టత కల్పించడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడంతో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వట్టినాగులపల్లి ఎన్. శ్రీకాంత్ తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లలో స్పార్కింగ్, గ్యాస్ సిలిండర్ లీకేజీలు, వంట గ్యాస్‌ను నిర్లక్ష్యంగా వాడటం, పొలాల్లో పొడి గడ్డి, చెత్తను తగలబెట్టడం వంటి కారణాలతో భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటి వద్ద, దుకాణాల్లో, వ్యవసాయ పొలాల్లో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ సూచించిన భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ప్రజలు భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా వ్యవహరించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. అగ్నిప్రమాదం చోటుచేసుకున్న వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, గ్యాస్ సిలిండర్‌ను సురక్షితంగా బయటకు తరలించడం, చిన్న మంటలైతే ఇసుక లేదా తడి గుడ్డలతో అదుపు చేయడం వంటి ప్రాథమిక చర్యలపై ప్రజలకు వివరించారు. అలాగే పిల్లలు అగ్గిపెట్టెలు, లైటర్లు, పెట్రోల్ వంటి ప్రమాదకర వస్తువులతో ఆడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకంగా సూచించారు .ఈ సందర్భంగా ఆపద సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న అగ్నిమాపక సిబ్బంది సేవలను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కొనియాడారు. ప్రజల భద్రత కోసం అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ, ప్రమాదాలను ఎదుర్కొంటున్న ఫైర్ ఫైటర్స్ సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఫైటర్స్ రాజు, రవి పాల్గొని అగ్ని ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాద సమయంలో చేయాల్సిన తక్షణ చర్యలు, ఫైర్ సర్వీసుల సహాయం పొందే విధానంపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. గ్రామ ప్రజలు భద్రతపై చైతన్యవంతులై సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

## శంకర్‌పల్లిలో దాహార్తిని తీరుస్తున్న సాన్స్ స్కిన్ హాస్పిటల్ చలివేంద్రం



**ప్రారంభించిన సీఐ మీర్ ముదస్సర్ అలీ**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 15 (వుదయం)** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్డు పోలీస్ స్టేషన్ పక్కన రామంతపూర్ వార్డులో గల సాన్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రజలకు చల్లని నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని బుధవారం శంకర్‌పల్లి సీఐ మీర్ ముదస్సర్ అలీ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మీర్ ముదస్సర్ అలీ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. వేసవి కాలంలో రోడ్లపై ప్రయాణించే వారు, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు వచ్చే ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మంజుల మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా ప్రజలకు తక్షణ సహాయం అందుతుందని తెలిపారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సాన్స్ స్కిన్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, సమాజ సేవలో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ సాయి సింధు మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయని, పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం శంకర్‌పల్లికి వచ్చే ప్రజలు ఎక్కువగా ఉంటారని తెలిపారు. అలాంటి వారికి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజల సేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పాషా, తేజ తదితరులు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న ముక్కపల్లి రాజు మాదిగ



**సిద్దిపేట, ఏప్రిల్ 15 (వుదయం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే "దళిత రత్న" అవార్డును ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ అందుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈ అవార్డును ప్రకటించారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత రెండున్నర దశాబ్దాలుగా మాదిగ మరియు మాదిగ ఉపకులాల సమాన హక్కుల కోసం, దళితుల సంక్షేమం కోసం, వివిధ సామాజిక ఉద్యమాలలో ముక్కపల్లి రాజు మాదిగ కీలకంగా పనిచేశారు. ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రదానం చేసింది.ఈ సందర్భంగా ముక్కపల్లి రాజు మాదిగ మాట్లాడుతూ తనకు దళిత రత్న అవార్డు లభించడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు ప్రదానానికి సహకరించిన ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, దళిత రత్న అవార్డుల సృష్టికర్త సంగీతం రాజలింగం, మహనీయుల జయంతి ఉత్సవాల రాష్ట్ర చైర్మన్ దొమ్మాటి సుదర్శన్ బాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇక ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం తన పోరాటం కొనసాగుతుందని ముక్కపల్లి రాజు మాదిగ స్పష్టం చేశారు.

## పోచమ్మ తల్లి పునఃప్రతిష్ఠ మహోత్సవం.. ఆహ్వాన పత్రికల అందజేత



**బెజ్జంకి,ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోనీ గాగిల్లాపూర్ గ్రామంలో ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్న గ్రామ దేవత పోచమ్మ తల్లి పునఃప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరుకావాలని గ్రామ సర్పంచ్ ఎర్రల జానకిరాజు, ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులతో కలిసి బెజ్జంకి తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో కడివేరు ప్రవీణ్, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్యకు ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఈ మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, మాజీ సర్పంచ్ మాసం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి శంకర్, ఆరేటి తదితరులు పాల్గొన్నారు.




"నేను, మరికొందరు నిందితులుగా ఉన్న ఢిల్లీ ఎక్సైజ్ విధానం కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆ బాధ్యత నుంచి తప్పించాలి. ఇందులో ప్రయోజనాల ఘర్షణకు అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నది. సొలిసిటర్ జనరల్ వద్ద జస్టిస్ స్వర్ణకాంత శర్మ పిల్లలు పని చేస్తున్నారు. ఈ కేసులో కేంద్రం తరపున సొలిటర్ జనరల్ వాదిస్తున్నారు. అందుచేత జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం జరిపే విచారణ నిష్పక్ష పాతంగా, వ్యక్తి గత ప్రయోజనాలకు అతీతంగా ఉండే అవకాశాలు లేవు. ఈ కేసులో సిబిఐ తరుపున గౌరవ న్యాయస్థానం ఎదుట భారత సొలిసిటర్ జనరల్ వాదిస్తున్నారు. నాకు అనుకూలంగా ఇచ్చిన డిచ్చార్జ్ ఆర్డర్ ను సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటీషన్ పై విచారణలో పాల్గొంటున్నారు. దీని వల్ల ప్రయోజనాల ఘర్షణకు అస్కారం కలుగుతుంది."

\- అరవింద్ క్రేజీవాల్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి

## వే'మన' పద్యం

మాటలాడనేర్చి మనసు రంజిలజేసి
పరగ బ్రియముచెప్పి బడలకున్న
నొకరిచేత సొమ్ము లూరక వచ్చునా
విశ్వదాభిరామ వినురవేమ.



## సంపాద కీయం

# ట్రంప్‌లో జ్ఞానోదయం కలుగుతోందా?

ఏకధ్రువ ప్రపంచాధినేతగా తనను తాను అతిగా భావించుకుని రెచ్చిపోయిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కి వాస్తవ చిత్రం నెమ్మది నెమ్మదిగా కనిపిస్తున్నది. ఇరాన్ పై 39 రోజులు సాగించిన ముష్కర ఏకపక్ష దాడులకు రెండువారాలపాటు విరమణ ప్రకటించిన ట్రంప్ ఈ వ్యవధిలో ఇరాన్ ను తన దారికి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు.కాని సఫలం కాలేకపోతున్నారు. జరిగిన యుద్ధంలో ఇరాన్ ను తీవ్రంగా నష్టపరచినప్పటికీ దాని మనోస్థైర్యాన్ని, ప్రతిఘటనా పాటవాన్ని దెబ్బతీయలేకపోయారు. ప్రతిదాడులతో తమ ఆయుధ నిల్వలు తాము ఊహించనంత గా ఖర్చు అయిపోయేలా ఇరాన్ చేయడం అమెరికాను ఆశ్చర్యంలోనూ నిరాశ లోనూ ముంచాయి. ఈ యుద్ధాన్ని మిత్రదేశాలు వ్యతిరేకస్తున్నాయి. ట్రంప్ పీఠం కదిలి పోయే స్థాయిలో అమెరికన్లు నిరసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇప్పుడు ఇండియా, చైనా వంటి దేశాల ఒత్తిడిని ప్రయోగించి ఇరాన్ ను తనకు వీలుగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాడు.రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కెనడాను అమెరికాలో కలుపుకుంటానని, పనామానూ స్వాదీనం చేసుకుంటానని వగైరా అమెరికా దురాక్రమణ పథకాలను ప్రకటించాడు.వెనెజువెలాను పాదాక్రాంతం చేసుకుని తన తడాఖా చూపించానని భుజాలు చరిచాడు.ఆ దూకుడుకు ఇరాన్ వద్ద గట్టి బ్రేకు పడింది. ఇరాన్ తో ఇస్లామాబాద్ చర్చలవల్ల ఫలితం కనిపించలేదు.అణ్వాయుధ నిర్మాణ కృషిని అపడానికి ఇరాన్ ఒప్పుకోలేదు. భద్రత హక్కు తమకూ ఉన్నదని ప్రకటించింది.దానితో ఇతర దేశాల అక్కర ట్రంప్ కి తెలిసి వచ్చింది. ఎక్కడ మీట నొక్కితే ఎక్కడ తెరుచుకుంటుందో ట్రంప్ కి తెలుసు. అందితే జుట్టు లేకపోతే కాళ్లు పట్టుకోగలడు. ఇరాన్ కు ఆయుధాలు ఇచ్చినవారిపై ఏభై శాతం సుంకాలు విధిస్తానని చైనాను ఉద్దేశించి బెదిరించిన ట్రంప్ ఇప్పుడు దయచేసి ఇరాన్ కు ఆయుధాలివ్వొద్దని అదే చైనాను వేడుకుంటున్నాడు. తనపై ఎటువంటి ఒత్తిడు లు పనిచేయబోవని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది.హోర్ముజ్ పై అమెరికా అమలు చేయడం ప్రారంభించిన దిగ్బంధనం ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోతున్న సంగతి ప్రపంచానికి తెలిసిపోయింది ఇరాన్ కు అనుకూల దేశాల నౌకలు నిరాటంకంగా రాకపోకలు సాగిపోతున్నాయి. దిగ్బంధనం మంచిది కాదని చైనా హెచ్చరించి ఉంది. రేపటి నుంచి ఇస్లామాబాద్ లో చర్చలు మళ్ళీ జరగబోవడం విశేష పరిణామం.చర్చలకు ద్వారాలు తెరిచి ఉంచడం హర్షణీయం .చైనా అధినేత జీ జిన్ పింగ్ తో చర్చల తర్వాత ట్రంప్ లో జ్ఞానోదయం అయిందని, తాను ప్రకటించినట్టు యుద్ధానికి త్వరలో ముగింపు చెబుతాడని ఎదురు చూద్దాం.



## రచనలు పంపండి


వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# సామ్రాజ్యవాద గుత్తాధిపత్యం

ప్రపంచీకరణ యుగం మనకు స్వేచ్ఛ, అవకాశాలు, అభివృద్ధి అనే ఆకర్షణీయ వాగ్దానాలను అందించినప్పటికీ, ఆ వాగ్దానాల వెనుక దాగి ఉన్న శక్తి నిర్మాణాలను విశ్లేషిస్తే ఒక అసమాన వాస్తవం బయటపడుతుంది. అదే సామ్రాజ్యవాద గుత్తాధిపత్యం కొద్దిమంది చేతుల్లో శక్తి, వనరులు, నిర్ణయాధికారం కేంద్రీకృతమవుతున్న ఒక వ్యవస్థ. ఈ ధోరణి కేవలం ఒక దేశానికి పరిమితం కాదు; ప్రపంచ వ్యాప్తంగా ఒక నిర్మాణాత్మక లక్షణంగా మారుతోంది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ఏర్పడిన అంతర్జాతీయ వ్యవస్థలో అమెరికా ఒక ప్రధాన శక్తిగా ఎదిగింది. ఆ యుద్ధం తర్వాత ప్రపంచ రాజకీయాలు రెండు ధ్రువాల చుట్టూ తిరిగాయి. ఒక వైపు అమెరికా, మరో వైపు సోవియట్ యూనియన్. అయితే సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రపంచం ఏకధ్రువంగా మారింది. ఈ పరిస్థితిని అమెరికా తన ప్రభావాన్ని విస్తరించుకునే అవకాశంగా మలచుకుంది. ఈ ప్రభావం కేవలం సైనిక శక్తితో మాత్రమే పరిమితం కాలేదు; ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో కూడా ఒక సమగ్ర ఆధిపత్యంగా రూపాంతరం చెందింది.

ఆర్థిక రంగంలో వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి సంస్థల ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాల విధానాలపై ప్రభావం చూపబడుతోందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సహాయం పేరుతో విధించే షరతులు స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలహీనపరచి, బహుళజాతి సంస్థలకు అవకాశాలను విస్తరింపజేస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా, అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వతంత్ర ఆర్థిక నిర్ణయాలను తీసుకునే సామర్థ్యం క్రమంగా తగ్గుతోంది. సాంకేతిక రంగంలో కూడా ఈ గుత్తాధిపత్య ధోరణి మరింత స్పష్టంగా కనిపిస్తుంది. గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు కేవలం మార్కెట్ నాయకులుగానే కాకుండా, సమాచార ప్రవాహాన్ని నియంత్రించే శక్తులుగా మారాయి. ప్రజల వ్యక్తిగత సమాచారంపై పట్టు సాధించడం ద్వారా వారి ఆలోచనా విధానాలపై కూడా ప్రభావం చూపగల స్థాయికి ఇవి ఎదిగాయి. ఈ నేపథ్యంలో సమాచార నియంత్రణ అంటే భవిష్యత్తుపై నియంత్రణ అనే భావన మరింత బలపడుతోంది.



ఈ గ్లోబల్ నేపథ్యంలో ఒక ముఖ్యమైన ప్రశ్న మన ముందుకు వస్తుంది: ప్రపంచ స్థాయిలో కనిపిస్తున్న ఈ గుత్తాధిపత్య ధోరణులు దేశీయ రాజకీయాల్లో కూడా ప్రతిబింబిస్తున్నాయా? ఈ ప్రశ్నను విస్మరించలేం. భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో అధికార కేంద్రీకరణతో పాటు, సంస్థల స్వతంత్రతపై నియంత్రణలు పెరుగుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నరేంద్రమోడీ నాయకత్వంలో పాలనా వ్యవస్థ మరింత కేంద్రీకృతమవుతోందన్న విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి. విధాన నిర్ణయాల్లో కేంద్రీయ అధికారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం, ఆర్థిక రంగంలో కొద్దిమంది పెద్ద కార్పొరేట్ల ప్రభావం పెరుగుతోందన్న అభిప్రాయాలు, స్వతంత్ర సంస్థల పాత్రపై ఉత్కంఠ ఇవన్నీ కలిపి ఒక విస్తృతమైన చర్చకు దారితీస్తున్నాయి. మీడియా స్వేచ్ఛ, విమర్శల స్వీకరణ, ప్రతిపక్షాల స్థానం వంటి అంశాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సైనికంగా కూడా నాటో వంటి కూటముల ద్వారా భౌగోళిక, రాజకీయ ప్రభావాన్ని విస్తరించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. రక్షణ పేరుతో ఏర్పడిన ఈ వ్యవస్థలు కొన్ని సందర్భాల్లో వ్యూహాత్మక ఆధిపత్యానికి సాధనాలుగా మారుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రాచ్యం నుండి ఆసియా వరకు జరిగిన పరిణామాలు ఈ విశ్లేషణకు బలం చేకూరుస్తున్నాయి. ఇదే ధోరణి పశ్చిమ ఆసియాలో, ముఖ్యంగా ఇరాన్ చుట్టూ కొనసాగుతున్న ఉద్రిక్తతల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఆ ప్రాంతంలో అమెరికా ఇస్రాయెల్ వైఖరిపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. శక్తి ప్రదర్శన, ఏకపక్ష చర్యలు, ఆంక్షల రాజకీయాల ద్వారా సమస్యలను తమ అనుకూల దిశలో మలచాలనే ప్రయత్నాలు పరిస్థితులను మరింత ఉద్రిక్తంగా మార్చుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ పాలన కాలంలో తీసుకున్న అహంకారపూరిత, ఏకపక్ష నిర్ణయాలు, ఒత్తిడి ఆధారిత విధానాలు ప్రాంతీయ అస్థిరతను మరింత పెంచినట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ పరిణామాలు శక్తి సమీకరణాల పోరాటంలో మానవ విలువలు ఎలా పతనమవుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

ఇక్కడ గమనించాల్సినది ఏమిటంటే, ఈ చర్చ వ్యక్తిగత విమర్శ కాదు; అది ఒక వ్యవస్థాత్మక ధోరణి విశ్లేషణ. ప్రజాస్వామ్యంలో అధికార వికేంద్రీకరణ, సంస్థల స్వతంత్రత, పారదర్శకత వంటి మూల విలువలు బలంగా ఉండాలి. ఇవి క్షీణించినప్పుడు గుత్తాధిపత్యానికి దారితీసే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. అయితే ప్రపంచం ఒకే దిశగా సాగడం లేదు. చైనా, రష్యా వంటి దేశాల ఎదుగుదలతో బహుళ ధ్రువ ప్రపంచం అనే భావన మళ్లీ చర్చకు వస్తోంది. ఇది ఒక ప్రత్యామ్నాయం చూపుతున్నప్పటికీ, అది స్వయంగా సమానత్వాన్ని హామీ ఇస్తుందా అన్నది మరో ప్రశ్న. ఒక ఆధిపత్యాన్ని మరొక ఆధిపత్యంతో భర్తీ చేయడం మాత్రమే సమస్యకు పరిష్కారం కాదని ఇది సూచిస్తోంది.

అందువల్ల అసలు సవాలు ప్రపంచవ్యాప్తంగా, దేశీయంగా సమాన అవకాశాలు, న్యాయం, స్వతంత్రతను కాపాడే వ్యవస్థలను నిర్మించడం. స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, సాంకేతిక స్వావలంబన సాధించడం, ప్రజాస్వామ్య సంస్థలను పరిరక్షించడం ఇవే దీర్ఘకాలిక పరిష్కార మార్గాలు. మొత్తానికి, గుత్తాధిపత్య ధోరణికి వ్యతిరేకంగా పోరాటం అంటే కేవలం ఒక దేశాన్ని లేదా ఒక నాయకత్వాన్ని విమర్శించడం కాదు; అది శక్తి కేంద్రీకరణను ప్రశ్నించే సామూహిక బాధ్యత. సమాన అవకాశాలు, న్యాయం, స్వతంత్రత వంటి మూల విలువలను కాపాడే దిశగా సమాజం అప్రమత్తంగా ముందడుగు వేయకపోతే, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అనే భావనలు కేవలం నినాదాలుగానే మిగిలిపోతాయి.



యండి. ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు

# అమ్మ భాషతోనే సంపూర్ణ మూర్తిమత్వం

అమ్మ భాష అనేది కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాదు, మన ఘన చరిత్రను, సంస్కృతిని మోసుకొస్తున్న సజీవ వారసత్వం. వేల సంవత్సరాల ప్రాచీనత కలిగిన తెలుగు భాష క్రీస్తుపూర్వం 4,500 సంవత్సరాల నాటి ప్రోటోద్రావిడ మూలాల నుంచి అభివృద్ధి చెందుతూ నేటి సుసంపన్న రూపాన్ని సంతరించుకుంది. భట్టిప్రోలు (గుంటూరు)లో వెలుగులోకి వచ్చిన మూడవ శతాబ్దం నాటి తెలుగు శాసనాలు, రేనాటి చోళుల కాలానికి చెందిన లిఖిత ఆధారాలుగా ఈ భాషకు ఉన్న గొప్ప చారిత్రక పునాదిని స్పష్టం చేస్తున్నాయి. శతాబ్దాలపాటు జీవనదిలా ప్రవహిస్తున్న ఈ భాషకు 2008 లో భారత ప్రభుత్వం "శాస్త్రీయ భాష హోదా" ఇవ్వడం, మన తెలుగు భాషా వైభవానికి ఒక గౌరవ గుర్తింపుగా నిలిచింది. భాషను కాపాడుకోవడం అంటే కేవలం పదాలను కాదు, ఆ భాషలో నిక్షిప్తమైన సంస్కృతి, ఆలోచన, సాంప్రదాయ జీవన విధానాన్ని కాపాడుకోవడమే. అందుకే మాతృభాష పట్ల అభిమానం, గౌరవం కలిగి ఉండటం ప్రతి వ్యక్తి బాధ్యతగా మారాలి.



**మాతృభాష మాధ్యమం**

విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాదు, సమాజం భవిష్యత్తును కూడా నిర్మించే శక్తి. ఈ విద్య ఏ భాషలో అందించబడుతున్నదో అది విద్యార్థి అవగాహన స్థాయిని నిర్ణయిస్తుంది. పిల్లలు తమ మాతృభాషలో నేర్చుకున్నప్పుడు విషయాలు లోతుగా అర్థమవుతాయి, భావాలు స్పష్టంగా గ్రహించగలుగుతారు. ఈ ప్రక్రియలో వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, మూర్తిమత్వ వికాసం సహజంగా పెరుగుతాయి. తరువాత వారు పరభాషలను నేర్చుకునేటప్పుడు జ్ఞాన బదిలీ జరిగి బలమైన పునాదిగా, నిచ్చెనగా పెద్ద సహాయంగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని నిర్ధారిస్తున్నాయి. భాషా ప్రయోగంలో ఆరేళ్లు మాతృభాషలో చదివిన పిల్లలు, ఆంగ్ల మాధ్యమ పిల్లల కంటే అన్ని విషయాలలో మేలైన ఫలితాలు సాధించారు. మాతృభాషలో చదివిన పిల్లలు గణితం, విజ్ఞానం వంటి విషయాలలో మెరుగైన ఫలితాలు సాధిస్తారు. కాబట్టి మాతృభాషలో విద్యాబోధన అడ్డంకి కానే కాదు, ఇది సర్వతోముఖాభివృద్ధికి దారితీసే శక్తివంతమైన మార్గం. "ఒక మనిషిని మీరు అతను అర్థం చేసుకునే భాషలో మాట్లాడితే మెదడుకు తగులుతుంది, అతని భాషలో మాట్లాడితే హృదయానికి తాకుతుంది "అన్న నెల్సన్ మండేలా మాటలు నేటి విద్యారంగానికి సజీవ ఉదాహరణ.

**ప్రపంచ అనుభవాలు**

ప్రపంచం లో గుర్తించిన 8324 భాషల్లో ప్రస్తుతం 6700 మాత్రమే వాడుకలో ఉన్నాయి వీటిలో 40% పైగా తొందరలోనే అంతరించే పోయే ప్రమాదం ఉందని UNESCO హెచ్చరించింది. జపాన్, ఫిన్లాండ్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ మాతృభాషలలోనే విద్యను అందిస్తూ ప్రపంచంలో ముందంజలో నిలిచాయి. ఐరోపా దేశాలు STEM కోర్సులు సైతం మాతృభాషలో బోధిస్తూ, ఆంగ్లంలోనూ చదువుకోవడానికి వీలు కల్పిస్తున్నాయి. ప్రపంచ స్థాయి ఉద్యోగాలకు పోటీ పడటానికి,సాంకేతిక ప్రగతికి ఆంగ్లభాష రహదారి అనే విషయం వాస్తవమైనప్పటికీ , మాతృభాషలో గట్టి పునాది ఉన్నప్పుడే ఆంగ్ల భాషపై పట్టు సులభంగా ఆర్జించవచ్చు అనేది అక్షర సత్యం. మరోవైపు ప్రపంచీకరణ ప్రభావంతో అనేక భాషలు అంతరించిపోతున్నాయి. భాష అంతరించిపోతే ఆ భాషతో పాటు ఒక సంపూర్ణ సంస్కృతి, జీవన విధానం కూడా కనుమరుగవుతుంది. ఈ నేపథ్యంలో మాతృభాషలో విద్యను ప్రోత్సహించడం కేవలం విద్యా విధానం మాత్రమే కాదు , అది సంస్కృతిని కాపాడే ఉద్యమం. అంతే కాకుండా, మాతృభాషలో బలమైన పునాది ఉన్నవారే ఇతర భాషలను సులభంగా నేర్చుకుని ప్రపంచ స్థాయిలో పోటీ పడగలరు. ఆంగ్ల మాధ్యమం మోజు పేద వర్గాల్లో ఆర్థిక భారంగా మారుతున్నది. మీ పిల్లలు ఏ మధ్యమంలో చదువుతున్నారు? అని ప్రశ్నిస్తూ తోటి వారితో పోటీపడి కార్పొరేట్ ఆంగ్ల పాఠశాలల్లో చేర్చడం నేడు పరిపాటిగా మారింది. కానీ ఆశించిన స్థాయిలో భాషా నైపుణ్యం సాధించలేక అన్ని రంగాల్లో వెనకబడి పోతున్నారు.

**విస్తృత వాడకంతోనే**

మాతృభాష ప్రాధాన్యతను గుర్తించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అందరి బాధ్యత. పిల్లల్లో చదవడం, రాయడం, మాట్లాడడం వంటి నైపుణ్యాలను మాతృభాషలోనే అభివృద్ధి చేయాలి. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులందరూ తెలుగులోనే మాట్లాడుకోవాలి. వ్యాకరణాన్ని సులభంగా అర్థమయ్యే విధానంలో బోధించాలి. పత్రికలు, పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలి. కవితలు,కథలు, సాహిత్యం, స్వీయ రచనలు, సంభాషణల ద్వారా భాషపై ప్రేమ పెంచాలి. అభ్యసనలో అనుభూతి ముఖ్య పాత్ర వహిస్తుంది. దీని ద్వారానే భాషపై అభిరుచి, మమకారం పెరుగుతుంది. సామెతలు, పొడుపు కథలు, జాతీయాలు విస్తృత వాడకం ద్వారా అమ్మభాష పై అనురాగం పెరుగుతుంది. మాతృభాషను విస్మరించడం వల్ల ఇటు తెలుగులోను, ఆంగ్లంలోనూ పట్టు సాధించలేక పోటీ పరీక్షలలో వెనుకబడే ప్రమాదం ఉంది. మాతృభాషలో బలమైన ప్రావీణ్యతఉన్నప్పుడే ఏ రంగంలోనైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరు. అదే విధంగా అమ్మభాషలో గట్టి పునాది విద్య పొందిన వారే ప్రపంచాన్ని జయించగలరు. మన తెలంగాణలో అనేకమంది ప్రముఖులు తమ ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో, మాతృభాషలోనే అభ్యసించి ప్రపంచంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. తెలుగు మీడియంలో చదివి సివిల్స్, IIT, NEET పరీక్షల్లో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి. ఇది మాతృభాష మాధ్యమం, జ్ఞాన సముపార్జనలో అడ్డంకి కాదని స్పష్టం చేస్తుంది. ఒక చెట్టు వేర్లు బలంగా ఉంటేనే దాని కొమ్మలు ఆకాశాన్ని తాకగలవు. అమ్మ భాషను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమే,ఇదే మన భవిష్యత్ తరాలకు అందించగలిగే అత్యంత విలువైన వారసత్వ సంపద.



గిలకత్తుల వెంకటరమణ గౌడ్
9866878769

# చారు మజుందార్ వ్యక్తిగత హింసావాదం

**15వ తేదీ బుధవారం సంచికలో పచురితమైన**
**'భారత కమ్యూనిజానికి అతివాద మితవాదాలు చేసిన నష్టం వ్యాసం చివరి భాగం'**

ఇది మార్క్సిజం లెనినిజం సిద్ధాంతానికి విరుద్ధం. సిపిఐ (యం) అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు విప్లవ కారులు దేశ వ్యాపితంగా సిద్ధాంత పోరాటం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కామ్రేడ్స్ తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకయ్య ల నాయకత్వాన సిపిఐ (యం) నయా రివిజనిజానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సమీకృతమై అంతరంగిక సిద్ధాంత పోరాటం జరిపి 1968లో సిపియం నుంచి బయటకు రావటం జరిగింది. దేశ వ్యాపితంగా అనేక రాష్ట్రాల్లో కమ్యూనిస్టు విప్లవ కారులు సిపియం నుంచి బయటకు వచ్చి ప్రత్యేక నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్నారు. సిపిఐ ఎం నుంచి బయటకు వచ్చిన విప్లవకారుల్లో చారుమజుందార్ రూపంలో అతివాదం ముందుకు వచ్చి ఒకే పార్టీ నిర్మాణాన్ని అడ్డుకుంది. 1969లో ఆయన ఏర్పాటు చేసిన సిపిఐ యం యల్ పార్టీలో అనేక రాష్ట్రాల్లోని ప్రముఖ కమ్యూనిస్టు విప్లవ కారుల నాయకులను దూరం పెట్టాడు. చారుమజుందార్ అనుసరించిన వ్యక్తిగత హింసావాదం గా గిరిజన ప్రజల పూర్తి మద్దతుతో సాగిన నక్సల్ బరీ, శ్రీకాకుళం గిరిజనోద్యమాల్లో ప్రజల పాత్రను లేకుండా చేసింది. ప్రజా సంఘాలను విస్మరించాడు. ప్రజా ఉద్యమ స్థానంలో వ్యక్తిగత ఖతం విధానం అమలు చేయబడింది. చారుమజుందార్ విధానాల ఫలితంగా ఈ ఉద్యమాలు ప్రభుత్వ అణచివేతకు గురైయ్యాయి.



సిపిఐ ఎం ఎల్ లోని కొండపల్లి సీతారామయ్య, కె జి సత్యమూర్తి, నెమలూరి భాస్కరరావు తదితర ముఖ్య నాయకులు చారుముందార్ అతివాద, ఒంటెత్తు విధానాల నుంచి బయటపడకుండానే, వాటిని సరిదిద్ది సాయుధ పోరాట ఎత్తుగడలను రూపొందించి ఉద్యమ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఫలితంగా విస్తృత జన సమీకరణ జరిగింది. కాని దేనినైతే వదిలిపెట్టాలో, దాన్ని వదలిపెట్టకుండా అతివాద, ఒంటెద్దు పోకడలతో సంచలనాలు సృష్టించారు. వాటిని సమీక్షించి గుణపాఠాలు తీయకుండా పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. గణపతి నాయకత్వంలోకి పీపుల్స్ వార్ పార్టీ వచ్చిన తర్వాత వేరొక గ్రూపుతో కలిసి మావోయిస్టు పార్టీగా ఏర్పడింది. ఈ పార్టీ నాయకత్వం అతివాద విధానాలను అమలు జరిపింది. సాయుధ పోరాటం పేరుతో మందు పాతర్ల పేల్చటం వంటి టెర్రరిస్టు విధానాలు అమలు జరిపింది. దండకారణ్యాన్ని గెరిల్లా జోన్ ప్రాతంగా ప్రకటించింది. ప్రభుత్వ సాయుధ శక్తి వెడల సరైనఅవగాహన, విముక్తి ప్రాంతం గురించి అవగాహన లోపంగా ఆ ప్రకటన ఉంది. మావోయిస్టు పార్టీ అనుసరించిన విధానాల వల్ల అటవీ ప్రాంత ప్రజల ఆ పార్టీకి దూరం అవుతూ వచ్చారు. ఈ క్రమంలో కేంద్ర మిలటరీ బలగాల కూబింగ్ పెద్దఎత్తున కొనసాగింది. భూటకపు ఎన్ కౌంటర్లలో అనేక మంది నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రతిపాదన మావోయిస్టు పార్టీ చేయడం, కేంద్ర ప్రభుత్వం సానుకూలత ప్రకటన చేయక పోవడం, చివరికి నాయకుల లొంగుబాట్లు తెలిసిందే. ఈ క్రమం అతివాదం నుంచి మితవాదం లోకి పోవడం. పోరాట విరమణ, లొంగుబాటు పరస్పర విరుద్ధ అంశాలు.

అమరుడు తరిమెల నాగిరెడ్డి నాయకత్వాన ఉన్న యూ సీ సీ ఆర్ ఐ యం యల్ , దాని విప్లవకారుల ఐక్యతా కృషిలో భాగంగా ఏర్పడిన సిపిఐ యం యల్ మొదటి నుంచి అతివాద, మితవాద, అవకాశ వాదాలకు వ్యతిరేకంగా సిద్దాంత పోరాటం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించింది. తూర్పు గోదావరి జిల్లా కొండమొదలు గిరిజనోద్యమం సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్నది. పాత విజయనగరం జిల్లాలోని దుగ్గేరు, కొమరాడ ప్రాంతాల్లో గిరిజన ఉద్యమాలు కొనసాగిస్తున్నాయి.విప్లవకారుల ఐక్యతకు సూత్ర బద్ధ కృషి చేసింది. అనేక విప్లవ సంస్థలతో ఐక్యతా చర్చలు కొనసాగిస్తున్నది.

వంద సంవత్సరాల భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన అతివాద, మితవాదం పార్టీకి,విప్లవోద్యమానికి తీవ్ర నష్టం కలుగచేసింది. ఫలితంగా విప్లవోద్యమం ప్రతిష్టంభన గురికావటం, వర్గ ఉద్యమాల పురోగతి వెనక్కి మల్లడం జరిగింది . అతివాదం, మితవాదం, సంస్కరణ వాదం నుండి బయటపడి ఒకే కమ్యూనిస్టు పార్టీగా ఎర్పడి వర్గ ఉద్యమాలు నిర్మించడం భారత కమ్యూనిస్టు విప్లవకారుల తక్షణ కర్తవ్యం.



బొల్లిముంత సాంబశివరావు
9885983526



# జాతీయం-అంతర్జాతీయం



## ఇరాన్‌పై బలప్రయోగం విఫలమవడం ఖాయం



- **ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా దిగ్బంధం నడుమ అధ్యక్షుడు పెజెష్కియన్**

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**

ఇరాన్‌పై వస్తున్న బాహ్య ఒత్తిడి, సైనిక దురాక్రమణలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ బుధవారం తీవ్రంగా విమర్శించారు. పశ్చిమాసియాలో ఘర్షణలకు పూర్తిస్థాయిలో విరామం కల్పించేందుకు కుదిరిన సున్నితమైన కాల్పుల విరమణ, దౌత్యపరమైన చర్చల నడుమ ఇస్లామిక్ రిపబ్లిక్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా చివరికి విఫలమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ఇస్నా ప్రకారం, ఇస్లామాబాద్‌లో జరిగిన తొలి విడత చర్చలు ప్రతిష్టంభనతో ముగిసిన నేపథ్యంలో, వాషింగ్టన్, తెహ్రాన్ మధ్య రెండో విడత చర్చలు జరిగే అవకాశం ఉందని వస్తున్న వార్తల నడుమ, ఇరాన్ నిర్మాణాత్మక చర్చలకు కట్టుబడి ఉంటుందే తప్ప ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గదని పెజెష్కియన్ ఉద్ఘాటించారు.ఇరాన్ రేవులను లక్ష్యంగా యుఎస్ దిగ్బంధనం నడుమ పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇప్పటికే తెహ్రాన్, వాషింగ్టన్‌ల మధ్య సంబంధాలను ఇంకా జటిలం చేస్తున్నాయి.

అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఇరాన్‌పై ఇటీవల చేపట్టిన చర్యల చట్టబద్ధతను, నైతికతను పెజెష్కియాన్ ప్రశ్నించారు. ఈ దాడులు పౌర మౌలిక సదుపాయాలపై చూపుతున్న ప్రభావం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏ అధికారంతో, ఏ నేరానికి గాను మా దేశంపై ఈ దాడి జరిగింది? అని ఆయన వ్యాఖ్యానించినట్లు ఇస్నా వార్తా సంస్థ పేర్కొంది. తమ దేశం శాంతిని, దౌత్య సంబంధాలను కోరుకుంటున్నప్పటికీ, దాని సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి బాహ్య దురాక్రమణను లేదా ఒత్తిడిని అయినా గట్టిగా ప్రతిఘటిస్తుందని ఇరాన్ అధ్యక్షుడు పునరుద్ఘాటించారు.

నేడు, అంతకుముందు కూడా, ఇరాన్ ఓడరేవులపై పూర్తి దిగ్బంధనాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. దీనితో అమెరికా బలగాలు కీలక ప్రాంతీయ జలమార్గాలలో, ముఖ్యంగా హార్ముజ్ జలసంధిలో తమ సముద్ర ఆధిపత్యాన్ని చాటుకున్నాయి.

సెంట్రల్ కమాండ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ మాట్లాడుతూ, దిగ్బంధనాన్ని ప్రారంభించిన కేవలం 36 గంటల్లోనే, అమెరికా దళాలు ఇరాన్‌లోకి, బయటకు జరిగే అన్ని సముద్ర వాణిజ్యాన్ని సమర్థవంతంగా నిలిపివేశాయని పేర్కొన్నారు.

మధ్యప్రాచ్యంలో అమెరికా దళాలు తమ సముద్ర ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందున, ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనం పూర్తిగా అమలు జరిగింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో సుమారు 90 శాతం సముద్ర మార్గం ద్వారా జరిగే అంతర్జాతీయ వాణిజ్యంపై ఆధారపడి ఉంది. దిగ్బంధనం అమలు చేసిన 36 గంటలలోపే, అమెరికా దళాలు సముద్ర మార్గం ద్వారా ఇరాన్‌లోకి, బయటకు జరిగే ఆర్థిక వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేశాయి, అని ఒక ప్రకటనలో కూపర్ పేర్కొన్నారు.

నావికులు, మెరైన్‌లు, వైమానిక సిబ్బందితో సహా 10,000 మందికి పైగా అమెరికా సిబ్బంది, అలాగే డజనుకు పైగా యుద్ధ నౌకలు, డజన్ల కొద్దీ విమానాలు ఈ దిగ్బంధన చర్యలో పాల్గొంటున్నాయని సెంట్‌కామ్ వెల్లడించింది.

## వాద్రాకు ఢిల్లీ కోర్టు సమన్లు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 (వుదయం):**

హర్యానాలోని షికోపూర్‌లో జరిగిన ఒక భూ ఒప్పందంలో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాతో పాటు మరో ఎనిమిది మందికి ఢిల్లీ కోర్టు బుధవారం సమన్లు జారీ చేసింది.

గత ఏడాది జులై నెలలో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్ షీటును రౌజ్ అవెన్యూ కోర్టుకు ప్రత్యేక న్యాయమూర్తి సుశాంత్ చంగోత్రా పరిగణనలోకి తీసుకోవడంతో సమన్లు జారీ అయ్యాయి.

నిందితులు అందరినీ మే 16న హాజరు కావాలని కోర్టు ఆదేశించింది.

ఆరోపణలు గురుగ్రామ్ భూ ఒప్పందానికి సంబంధించినవి

ఈ కేసు గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్‌లో ఉన్న 3.53 ఎకరాల భూమికి సంబంధించినది.ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, రాబర్ట్ వాద్రాకు చెందిన స్కై లైట్ హాస్పిటాలిటీ సంస్థ, 2008 ఫిబ్రవరి 12న 'ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ నుంచి ఆ భూమిని మోసపూరితంగా చేజిక్కించుకుంది. ఈ కేసులో నిందితులలో ఒకరిగా వాద్రా పేరు చేర్చారు.\లైసెన్సు జారీలో 'తప్పుడు ప్రకటనలు', పలుకుబడి వినియోగంపై ఈడీ అభ్యంతరాలుభూసేకరణ ప్రక్రియలో తప్పుడు ప్రకటనలు చేశారని, అలాగే వ్యక్తిగత పలుకుబడిని ఉపయోగించి వాణిజ్య లైసెన్సును పొందారని ఈడీ ఆరోపించింది.

భూమి కోసం చెల్లించినట్లు చూపించిన రూ. 7.5 కోట్ల మొత్తాన్ని, వాస్తవానికి ఎప్పుడూ నగదుగా మార్చని ఒక చెక్కు ద్వారా చెల్లించినట్లు చూపించారని ఈడీ ప్రత్యేక న్యాయవాది జోహెబ్ హుస్సేన్ వాదించారు.

ఆ తర్వాత, సదరు భూమిని డిఎల్ ఎఫ్ సంస్థకు అధిక ధరకు విక్రయించినట్లు కూడా ఈడీ పేర్కొంది.


**రూ. 37.64 కోట్ల విలువైన ఆస్తుల జప్తు**

గత ఏడాది జూలైలో, ఈ కేసుతో సంబంధం ఉన్నసుమారు రూ. 37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను జప్తు చేస్తూ, మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ ఎ) కింద ఈడీ ఒక తాత్కాలిక జప్తు ఉత్తర్వును జారీ చేసింది.

## ముగింపుకు దగ్గరగా యుద్ధం

### ఇరాన్‌తో సాగుతున్న ఘర్షణ ముగింపు దశకు చేరుకుంటోందన్న ట్రంప్

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**



సైనిక, దౌత్యపరమైన ప్రయత్నాలు సమాంతరంగా కొనసాగుతున్నప్పటికీ, ఇరాన్‌తో సాగుతున్న ఘర్షణ ముగింపు దశకు చేరుకుంటోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, తెహ్రాన్ అణ్వాయుధాలను పొందకుండా నిరోధించడానికి వాషింగ్టన్ జోక్యం ఒక అవసరమని పేర్కొంటూ, ట్రంప్ తమ చర్యలను సమర్థించుకున్నారు.

ఇరాన్ ప్రతిష్టంభన ముగింపు దశకు చేరుకుందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. ఇది దాదాపు ముగిసిపోయిందని తాను భావిస్తున్నానని ట్రంప్ అన్నారు. ఇది ముగింపు దశకు చాలా దగ్గరగా ఉందని తాను భావిస్తున్నానని ఒక ఛానెల్‌తో మాట్లాడుతూ ఆయన అన్నారు.

అమెరికా చర్యలు తీసుకోకపోయి ఉంటే, ప్రపంచ అధికార సంబంధాలపై తీవ్ర పరిణామాలు ఉండేవని అధ్యక్షుడు వాదించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే, అప్పటికే అణ్వాయుధాలు కలిగిన ఇరాన్ శక్తి సమతుల్యతను పూర్తిగా మార్చివేసి ఉండేదని ఆయన అన్నారు. ఒక ఆయుధం కారణంగా ఎవరూ వారికి తలొగ్గవలసిన పరిస్థితిలో ఉండకూడదు, అని ఆయన అభిప్రాయపడ్డారు.

కొనసాగుతున్న సైనిక ఒత్తిడి మధ్య జాగ్రత్తతో కూడిన ఆశావాదాన్ని ఆయన ప్రదర్శించారు.

ఆయన స్వరం ఎంత ఆశావహంగా ధ్వనించినప్పటికీ, పరిస్థితి ఇంకా పరిష్కారం కాలేదని ట్రంప్ అంగీకరించారు. పురోగతి సాధించామని నొక్కి చెప్తూనే, ఈ సంఘర్షణ నుంచి వైదొలగడానికి అమెరికా ఇంకా సిద్ధంగా లేదని ఆయన అన్నారు. నేడు మేం సేనలను ఉపసంహరించుకుంటే, వారు పునర్నిర్మించుకోవడానికి ఇరవై ఏళ్లు పడుతుంది ఇంకా మా పని పూర్తి కాలేదని పేర్కొంటూ, వారు ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి తీవ్రంగా ఆరాటపడుతున్నారని వివరించారు.ఇరాన్ అణు సామర్థ్యాలపై దీర్ఘకాలిక పరిమితులు విధించాలని వాషింగ్టన్ కోరుకుంటున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చర్చలకు సంసిద్ధతను ప్రదర్శిస్తూనే, నిరంతర ఒత్తిడిని మిళితం చేసే వ్యూహాన్ని సూచిస్తున్నాయి.ఎటువంటి పురోగతినీ సాధించకుండా తెరవెనుక చర్చలు

సైనిక కోణంతో పాటుగా దౌత్యపరమైన కృషి కూడా కొనసాగుతోంది. వారాంతంలో పాకిస్తాన్‌లో ఇరాన్ ప్రతినిధి బృందంతో యుఎస్ అధ్యక్షుడు జెడి వాన్స్, ఇతర సీనియర్ అధికారులు చర్చలు నిర్వహించారు. చర్చలు ఎటువంటి పురోగతినీ సాధించనప్పటికీ, అవి కొనసాగుతాయని అంచనా. మరొక విడత చర్చలు జరుగవచ్చంటూ ట్రంప్ న్యూయార్క్ పోస్ట్‌తో చేసిన వ్యాఖ్యానాలు దానినే సూచిస్తున్నాయి.

ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమం పరిధి, పరిమితులకు సంబంధించి ఏర్పడిన విబేధాల కారణంగా ఇంతకు ముందు జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ విషయంపై ఒక శాశ్వత ఒప్పందానికి రావడం ఎంత క్లిష్టతరమో అది పట్టిచూపుతుంది.

## సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం

### రాష్ట్ర చరిత్రలో తొలి బిజెపి ముఖ్యమంత్రి ఆధీనంలో 29 శాఖలు



**పాట్నా, ఏప్రిల్ 15 (వుదయం):**

రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో ఒక చారిత్రక మార్పును సూచిస్తూ, బుధవారం నాడు సామ్రాట్ చౌదరి బీహార్ మొట్టమొదటి భారతీయ జనతా పార్టీ (బిజెపి) ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

అధికారాన్ని సమగ్రంగా ఏకీకృతం చేసుకునే క్రమంలో, 57 ఏళ్ల ఈ నాయకుడు కీలకమైన హోం మంత్రిత్వ శాఖను తన వద్దే ఉంచుకోవడంతో పాటు 29 శాఖలపై నియంత్రణ సాధించారు. నితీష్ కుమార్ 21 ఏళ్ల పదవీకాలం తర్వాత బాధ్యతలు చేపట్టడంతో, ఇది కేంద్రీకృత నాయకత్వ శకానికి నాంది పలుకుతోంది.

హోం మంత్రిత్వ శాఖను తన వద్దే ఉంచుకోవడం ద్వారా, చౌదరి శాంతి భద్రతలు, పోలీసు పరిపాలన, రాష్ట్ర భద్రతపై గట్టి పట్టు సాధిస్తారు. వ్యవసాయం, ఆరోగ్యం, పర్యాటకం, కళలు, సంస్కృతి, క్రీడలు తదితర శాఖలు ఆయన పరిధిలోకి వస్తాయి.

ఆయన చేత గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నేన్ లోక్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇంతకు ముందు ఉపముఖ్యమంత్రిగా పని చేసిన సామ్రాట్, నితీష్ కుమార్ రాజ్యసభకు వెళ్లడంతో ఆ బాధ్యతలను చేపట్టారు.

కూటమిని సమతుల్యం చేసేందుకు జెడి (యు) సీనియర్లు విజయ్ కుమార్ చౌదరి, బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌లను ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

నూతన నాయకుడిని అభినందిస్తూ, తన మార్గదర్శనం, పూర్తి సహకారం వారికి ఉంటుందని ఎక్స్‌పై నితీష్ కుమార్ పోస్టు చేశారు. నూతన ఉపముఖ్యమంత్రి విజయ్‌కుమార్ చౌదరికి 10 శాఖలు కేటాయించారు. మరొక ఉపముఖ్యమంత్రి బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు ఎనిమిది పోర్ట్‌ఫోలియోలు అప్పచెప్పారు.

సామ్రాట్ చౌదరి ఎదుగుదల, బీహార్‌లో కేవలం ఒక చిన్న భాగస్వామిగా మిగిలిపోకుండా, స్వయంగా ప్రభుత్వాన్ని నడిపించాలన్న బీజేపీ దీర్ఘకాలిక వ్యూహానికి ఒక పరిపూర్ణ రూపంగా నిలుస్తుంది. గతంలో జెడి(యు)లో సభ్యుడిగా ఉండి, 2017లో బీజేపీలో చేరిన చౌదరి, క్షేత్రస్థాయి మద్దతును సమీకరించడంలోనూ, వివిధ కులాల మధ్య పొత్తులను ఏర్పరచడంలోనూ కీలక పాత్ర పోషించారు. 2025 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ కృషి అత్యంత కీలకంగా పరిణమించింది.

అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ చారిత్రాత్మక విజయం సాధించిన తర్వాత, 2025లో రికార్డు స్థాయిలో 10వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నితీష్ కుమార్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్న సామ్రాట్ చౌదరికి పెద్ద బాధ్యత అప్పగించారు.

ఆయన పదోన్నతి, నితీష్ కుమార్ సుశాసన్ (మంచి పరిపాలన) ఆధిపత్యం చెలాయించిన శకానికి ముగింపు పలికి, బీహార్‌లో ఎన్డీఏకు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొత్త ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ, రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా బీహార్ తొలి బిజెపి ముఖ్యమంత్రి పాలనా కాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నానన్నారు.

ఎన్డీయే మిత్ర పక్షం, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ కూడా ఆయన అభినందిస్తూ, బీహార్‌ను అతడు మరొక స్థాయికి తీసుకువెడతారని విశ్వసిస్తున్నానన్నారు.

ఇలా ఉండగా, నూతన ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి అనే ప్రకటన వెలువడడంతో, అది సీనియర్ ఎన్డీయే నేతల ఆశీస్సుల వల్లే సాధ్యమైందని ఆయన తండ్రి శకుని చౌదరి బుధవారం పేర్కొన్నారు. కొన్నిసార్లు ఇది దైవానుగ్రహం వల్లనే జరుగుతుంది. మేం ఈ పోరాటమంతటినీ సాగించాం, కానీ విజయం సాధించలేకపోయాం. నేడు, అమిత్ షా, నరేంద్ర మోడీ, నితీష్ కుమార్ అనుగ్రహంతో ఈ స్థానం లభించింది, అని ఆయన అన్నారు.

నితీష్ కుమార్ స్థానంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు సమ్రాట్ చౌదరిపై రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) నాయకుడు, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు పరోక్ష విమర్శలు చేశారు.

## మావోలు, భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**

చోటా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబుదేరా అడవిలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా ఇవాళ(బుధవారం) తెల్లవారుజామున ఇరువర్గాలు ఎదురుపడ్డాయి.జార్ఖండ్‌లోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. చోటా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబుదేరా అడవిలో భద్రతా దళాలు కూంబింగ్ చేస్తుండగా ఇవాళ(బుధవారం) తెల్లవారుజామున ఇరువర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో వారి మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి.ఈ దాడిలో పలువురు మావోలకు బుల్లెట్ గాయాలు అయ్యాయని, మరికొంతమంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మిసిర్ బెస్రా కోసం బాబుదేరా అడవిలో సీఆర్పీఎఫ్ కోబ్రా బెటాలియన్, జార్ఖండ్ జాగ్వార్, జిల్లా పోలీస్ సంయుక్త బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా ఎన్‌కౌంటర్ జరిగింది.

ఈ సందర్భంగా ఓ పోలీసు ఉన్నతాధికారి మాట్లాడుతూ..'మిసిర్ బెస్రా కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. వారిని చూడగానే తొలుత మావోయిస్టు దళం కాల్పులు జరిపింది. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు చనిపోయినట్లు అనుమానిస్తున్నాం. అయితే, ఇంతవరకూ మృతదేహాలు లభించలేదు. ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి' అని తెలిపారు.


## మహారాష్ట్ర లైంగిక వేధింపుల కేసులో సిట్ ఏర్పాటు

### నిందితుడి ఇంటి అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**

బాలికలను ప్రేమ వలలోకి దింపి, అసభ్యకర వీడియోలను చిత్రీకరించారన్న ఆరోపణలపై 19 ఏళ్ల మహమ్మద్ అయజ్‌తో సహా నలుగురు నిందితులను పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేశారు. తాము సేకరించిన వీడియోలు, \ఫోటోలను ఇతరులతో పంచుకున్నట్లు కూడా నిందితులు అంగీకరించారు. అతడిని పూర్తిగా నమ్మిన ఆ బాలికలతో అయజ్ ఉన్న కొన్ని దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, అతని అరెస్టుకు దారితీసింది.

ఈ లైంగిక వేధింపుల కేసులో ప్రధాన నిందితుడి ఇంటిలోని అక్రమ నిర్మాణాలను అధికారులు బుధవారం కూల్చివేశారు. దాదాపు 180 మంది బాలికలను లైంగికంగా వేధించి, 350కి పైగా అశ్లీల వీడియోలు చిత్రీకరించిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో అతని ఇంటిపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది.





మహమ్మద్ అయాజ్ అలియాస్ తన్వీర్‌గా గుర్తించిన ఈ నిందితుడి నివాసానికి సమీపంలోని అక్రమ కట్టడాలను సైతం స్థానిక మున్సిపల్ అధికారులు కూల్చివేశారు.అక్రమ నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ నిందితుడి కుటుంబానికి గతంలోనే నోటీసులు జారీ చేసిందని అధికారులు పేర్కొన్నారు. వాటిపై ఎటువంటి స్పందన రాకపోవడంతో కూల్చివేత చేపట్టామన్నారు. కాగా, భాజపా ఎమ్మెల్యే ప్రవీణ్ సమక్షంలో ఈ కూల్చివేతలు జరిగినట్లు తెలుస్తోంది.

**180 మంది మైనర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు**

వివిధ ఛానెళ్ల ప్రకారం, తన్వీర్ 180 మంది మైనర్లపై లైంగిక వేధింపులకు, దాడికి పాల్పడ్డాడు. అతనిపై లైంగిక దాడి, లైంగిక వేధింపులు, అశ్లీల వీడియోలు చిత్రీకరించిన అభియోగాలు మోపారు.

అమ్మాయిలను ప్రేమ వలలోకి లాగి, అశ్లీల వీడియోలు చిత్రీకరించిన ఆరోపణలపై 19 ఏళ్ల మహమ్మద్ అయాజ్‌తో సహా నలుగురు నిందితులను పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేశారు. నిందితులు ఆ వీడియోలు, ఫోటోలను ఇతరులతో పంచుకున్నట్లు కూడా అంగీకరించారు. మైనర్ ఆడపిల్లలు, అయాజ్ ఉన్న కొన్ని దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, అతని అరెస్టుకు దారితీసింది.

అధికారుల ప్రకారం, ఇప్పటివరకు కనీసం 18 వీడియోలు, 39 ఫోటోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని ఫిర్యాదులు అందే అవకాశం ఉందని, దీనితో అదనపు అరెస్టులు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. బాధితులు ముందుకు రావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు, వారి గుర్తింపులను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**సంఘటనపై దర్యాప్తుకు సిట్ ఏర్పాటు**

ఈ సంఘటన ఆ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. అచల్‌పూర్, పరాత్వాడ ప్రాంతాల్లో బంద్‌కు పిలుపిచ్చారు. నిరసనల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు, అల్లర్ల నియంత్రణ దళాలతో (రయట్ కంట్రోల్ యూనిట్లు) సహా భారీ భద్రతా బలగాలను ఆ ప్రాంతమంతటా మోహరించారు.

ఈ సంఘటనపై దర్యాప్తు జరిపేందుకు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు.కోర్టులో హాజరుపరిచిన అనంతరం, అయజ్‌ను ఏడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగించారు. పోలీసులు అతని మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## ఇరాన్‌లో పాక్ ప్రతినిధి బృందం

### రెండవ విడత యుఎస్ -ఇరాన్ చర్చలు?

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**



తెహ్రాన్, వాషింగ్టన్‌ల మధ్య సంబంధాలను పునరుద్ధరించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంలో భాగంగా పాకిస్తాన్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ ఇరాన్‌కు చేరుకున్నారు. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో నిలిచిపోయిన అమెరికాఇరాన్ చర్చలను పునరుద్ధరించి, ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాల మధ్య ఈ పర్యటన జరిగిందని ఇరాన్ వర్గాలు ధృవీకరించాయి. ఈ పరిణామం ఇస్లామాబాద్‌ను ఒక సంభావ్య మధ్యవర్తిగా నిలుపుతుంది. ఇరుపక్షాల మధ్య చర్చలను పునఃప్రారంభించడం, ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలను అన్వేషించడంపై ఈ సంప్రదింపులు కేంద్రీకృతమవుతాయని భావిస్తున్నారు

**ఊపందుకున్న దౌత్యపరమైన ప్రయత్నాలు**

ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రకారం, అసిమ్ మునీర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అమెరికా నుండి ఒక సందేశాన్ని తీసుకువస్తోందని, చర్చల తదుపరి దశను సమన్వయం చేస్తుందని భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇస్లామాబాద్‌లో రెండవ విడత చర్చలు జరగవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. చర్చల వేదికగా పాకిస్తాన్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని ఇది సూచిస్తోంది.

ఈ చర్య, ఇరాన్, అమెరికా మధ్య చర్చల పునఃప్రారంభం కోసం చురుకుగా వాదిస్తున్న షెహబాజ్ షరీఫ్ ప్రమేయం ఉన్న ఒక విస్తృత దౌత్య ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది.

**యుద్ధ విరమణపై కొనసాగుతున్న అనిశ్చితి**

ఈ పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, ఇరాన్, అమెరికా మధ్య యుద్ధ విరమణ స్థితిపై ప్రశ్నలు మిగిలి ఉన్నాయి. తెరవెనుక సంప్రదింపులు కొనసాగుతున్నప్పటికీ, యుద్ధ విరమణను పొడిగించడానికి వాషింగ్టన్ అధికారికంగా అంగీకరించలేదని ఒక సీనియర్ అమెరికా అధికారి అన్నారు. కొద్ది రోజుల్లోనే పాకిస్థాన్‌లో చర్చలు తిరిగి ప్రారంభం కావచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో, తక్షణ దౌత్య కార్యకలాపాలపై అంచనాలు మరింత బలపడ్డాయి.

**అధిక ప్రాధాన్యత, ప్రాంతీయ పాత్ర**

పోటీ పడుతున్న శక్తుల మధ్య వారధిగా పాకిస్థాన్ పోషిస్తున్న దౌత్య పాత్ర పెరుగుతోందని అసిమ్ మునీర్ పర్యటన స్పష్టం చేస్తోంది. ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ ప్రాంతం పునరుద్ధరించిన చర్చల వైపు వెళ్తుందా లేక మరింత ఘర్షణ వైపు వెళ్తుందా అని నిర్ధారించడంలో ఈ సంప్రదింపుల ఫలితం కీలకంగా నిరూపితం కావచ్చు.తదుపరి విడత చర్చల సన్నాహాలు వేగం పుంజుకుంటున్న తరుణంలో, విభేదాలను తొలగించి, ఇరు పక్షాలను తిరిగి చర్చల బల్ల వద్దకు తీసుకురాగల ఇస్లామాబాద్ సామర్థ్యంపై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది.

## పవన్ ఖేరాకు సుప్రీంలో చుక్కెదురు

**వుదయం డెస్క్, ఏప్రిల్ 15:**

అస్సాంలోని గువాహతిలో నమోదైన కేసులో కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ముందస్తు బెయిల్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్య రిణికి భూయాన్ శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖేరాపై గువాహతిలో కేసు నమోదైంది. ఈ కేసు నమోదైన అస్సాంలో సంబంధిత కోర్టును ఆశ్రయించడానికి అవకాశం కల్పిస్తూ వారం రోజులపాటు తాత్కాలిక ముందస్తు బెయిలును మంజూరు చేస్తూ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే.

ఈ ముందస్తు బెయిల్‌ను అస్సాం పోలీసులు సవాల్ చేశారు. అస్సాంలో కేసు నమోదైతే, తెలంగాణ హైకోర్టులో బెయిల్ కోసం అభ్యర్థన చేసుకున్నారు. ఈ బెయిల్ పిటిషన్‌ను విచారించేందుకు హైకోర్టుకు ప్రాదేశిక అధికార పరిధి కొరవడింది' అని అస్సాం పోలీసుల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ఈ ఉపశమనాన్ని అస్సాం కోర్టులో ఎందుకు కోరలేదో ఖేరా వివరించలేకపోయారన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం, హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేసింది. అలాగే ఖేరా ముందస్తు బెయిల్ కోరుతూ అస్సాం పరిధిలోని న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉంటే, ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకునే వాళ్లమని వ్యాఖ్యానించింది.




# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**దేవరుప్పుల/జనగామ, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలోని దేవరుప్పుల మండల కేంద్రంలో, అలాగే కొడకండ్ల మండల కేంద్ర పరిధిలో, అదే విధంగా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల్లో నాణ్యత, పురోగతి, సౌకర్యాల అమలు వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు.ప్రతి ఇల్లు వద్ద గదుల నిర్మాణం, ప్లాస్టరింగ్ పనులు, తలుపులు, కిటికీల అమరిక, విద్యుత్, తదితరాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విధంగా ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అలాగే, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఎదురవుతున్న సమస్యలు, అవసరాల గురించి ఆరా ఇతీశారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అదే విధంగా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువలు నిరంతరం శుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, చెత్తతో కాలువలు మూసుకుపోకుండా జాగ్రత్త పడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ పరిశీలనలో గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది,
తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కర ఘాట్

**సరస్వతి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులను పూర్తి చేయాలి**



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహాదేవపూర్ ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి)**

సరస్వతి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్ మరియు మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, పార్కింగ్ సదుపాయాలు మరియు ఘాట్ పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి ఎంపిడిఓ రవీంద్ర నాథ్,దేవస్థానం ఈఈ మహేష్,మహాదేవపూర్ సీఐ, వెంకటేశ్వర్లు సర్పంచ్ మోహన్ రెడ్డి, పిఏసీఎస్ మాజీ చైర్మన్ తిరుపతి రెడ్డి ,కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నగర శివారు ప్రాంతాల్లో బస్సులు ఆపాలి: సీపీఎం

**నల్లగొండ, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**

నగర శివారు ప్రాంతాలు, కాలనీల వద్ద బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ మామిడి హుస్సేన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ నల్లగొండ నగర శివారు ప్రాంతాలైన దేవరకొండ రోడ్డులో వినాయక హౌసింగ్ బోర్డ్, కతాల్‌గూడ, మిర్యాలగూడ రోడ్డులో రామ్‌నగర్, కేశరాజుపల్లి, హైదరాబాద్ రోడ్డులో మర్రిగూడ,
చర్లపల్లి, మునుగోడు రోడ్డులో గుండ్లపల్లి ఎక్స్ రోడ్, సూర్యాపేట రోడ్డులో కాజీ రామారం స్టేజ్ ప్రాంతాల్లో రిక్వెస్ట్ బస్టాప్ బోర్డులు ఏర్పాటు చేసి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలని కోరారు.ఆర్డినరీ, పల్లెవెలుగు బస్సులు కూడా ఈ ప్రాంతాల్లో ఆపకపోవడంతో విద్యార్థులు, కార్మికులు రవాణా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత బస్సుల సంఖ్య తగ్గిపోవడంతో ప్రయాణికులు మరింత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.నగర శివారు ప్రాంతాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకొని బస్సులు

ఆపే విధంగా చూడాలని ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, అద్దంకి నరసింహ, కన్నెకంటి సత్యనారాయణ, ఎండి సర్దార్ అలీ, జంజరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

**చండూరు, ఏప్రిల్ 15 (వుదయం):**

చండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కోఆప్షన్ సభ్యుల ఎన్నికలను నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించారు. మున్సిపల్ శాఖపై అవగాహన, అనుభవం కలిగిన వారిని ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా మొగుదల సత్తమ్మ, కల్లెట్ల చంద్రకళలను కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు. అలాగే మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ షేక్ ఖలీల్, మహమ్మద్ సలీమాలను కూడా కోఆప్షన్ సభ్యులుగా ఎన్నిక చేశారు.ఈ ఎన్నికల ప్రక్రియను మున్సిపల్ అధికారులు పర్యవేక్షణలో పారదర్శకంగా, సజావుగా నిర్వహించారు. ఎన్నికైన సభ్యులు మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు

# నకిలీ సర్టిఫికేట్‌తో సర్కారు కొలువు

**ఆధారాలతో ఫిర్యాదు చేసినా కదలని ఫైళ్లు.. నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం..! అర్హులైన దివ్యాంగుల నోరుకొట్టి అక్రమ పదవుల అనుభవం.. అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి..?**




**వరంగల్, ఏప్రిల్ 15 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

నిరుద్యోగ దివ్యాంగుల ఆశలతో చెలగాటమాడుతూ నకిలీ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాన్ని దక్కించుకున్న ఒక అక్రమార్కుడి 'ముసుగు' మాయాజాలం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ప్రకంపనలు సృష్టిస్తోంది. పక్కా ఆధారాలతో జిల్లా కలెక్టరేట్ గడప తొక్కినా, అధికార యంత్రాంగం ప్రదర్శిస్తున్న ఉదాసీనత అనేక అనుమానాలకు తావిస్తోంది. తప్పు చేసిన వ్యక్తిని రక్షించేందుకు తెరవెనుక 'అదృశ్య' శక్తులు గట్టిగానే పావులు కదుపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఎంజీఎం సూపరింటెండెంట్ మౌనంగా ఉండటం దేనికి సంకేతమని పలువురు ప్రశ్నిస్తున్నారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ముసుకు కృష్ణ (తండ్రి: వీరమల్లు) అనే వ్యక్తి 2010లో జారీ అయిన ఒక సదరం సర్టిఫికేట్‌ను అడ్డం పెట్టుకుని, తాను దివ్యాంగుడినని నమ్మించి బ్యాక్‌లాగ్ కోటాలో కొలువులో చేరాడు. ప్రస్తుతం ఇతడు సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అయితే, ఇతనికి ఎలాంటి శారీరక వైకల్యం లేదని, కేవలం నకిలీ పత్రాలతోనే అసలైన దివ్యాంగుల పొట్ట కొట్టాడని ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు సాక్ష్యాధారాలతో కలెక్టర్‌కు విన్నవించారు. ఈ అక్రమ నియామకంపై గతంలోనే ఫిర్యాదులు అందినప్పటికీ, విచారణలో పురోగతి లేకపోవడం జిల్లా యంత్రాంగం పనితీరుపై మాయని మచ్చగా మారింది. అధికారులు కేవలం లేఖలకే పరిమితమయ్యారని, క్షేత్రస్థాయిలో ముసుకు కృష్ణకు 'ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష' ఎందుకు నిర్వహించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు అక్రమ నియామకంపై ఆరోపణలు వెల్లువెత్తుతుంటే, మరోవైపు సదరు వ్యక్తి పదోన్నతుల కోసం ప్రయత్నిస్తుండటం అధికారుల పక్షపాత వైఖరికి నిదర్శనమని పలు సంఘాల నేతలు మండిపడుతున్నారు. ''అక్రమార్కుడు కళ్లముందే తిరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. అసలైన దివ్యాంగులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోం. తక్షణమే ప్రత్యేక వైద్య బృందంతో అతని శారీరక స్థితిని తనిఖీ చేయాలి.''అని దివ్యాంగ సంఘాల నేతలు అంటున్నారు. ఈ 'ముసుగు' బాగోతంపై కలెక్టర్ తక్షణమే స్పందించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిందితుడిని సర్వీసు నుండి తొలగించి, అతను ఇప్పటివరకు పొందిన జీతభత్యాలను రికవరీ చేయాలని స్పష్టం చేశాయి. తక్షణమే స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.

## సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

*** మాజీ ఎంపీపీ బానోత్ విజయ -రూప్ సింగ్**
**• మండల కేంద్రం లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దహనం**

**కొత్తగూడ,ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి):**





కొత్తగూడ మండల కేంద్రంలో రాజకీయ సెగలు రాజుకున్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్ మాట్లాడుతూ" బిఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న మంత్రి సీతక్క ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జి క్రిశాంక్ కావాలనే బురదజల్లుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక, భవిష్యత్తులో రాజకీయ మనుగడ ఉండదనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని, అవసరమైతే బిఆర్ఎస్ నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని ఘాటుగా హెచ్చరించారు. "సీతక్కపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఈ కుట్రలు చేస్తున్నారని " అని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశం లో
తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి
కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి,మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్,ఆదర్శ రైతు మండల అభ్యర్థులు గుమ్మడి సమ్మయ్య ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఈర్య నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు
అన్ని గ్రామాల సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పల్లె ప్రగతి - ప్రజా వికాసం

**గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం**

**ఖమ్మం/కల్లూరు, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు.33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే సురక్షిత ప్రయాణం

**ట్రాఫిక్ నిబంధనలు పాటించండి - ప్రాణాలు కాపాడుకోండి: కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి**




రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ - విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి: జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ - అ లైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు.
రహదారుల భద్రత మన అందరి బాధ్యత అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు . చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు.
రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అరైవ్ - అ లైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**
**సుబేదారి బాలికల బాలసదనం ఆకస్మిక తనిఖీ**
**విద్యార్థినులతో ముఖాముఖి**
**భోజన నాణ్యత పరిశీలన**
**పుట్టినరోజు జరుపుకుంటున్న బాలికకు కలెక్టర్ ప్రత్యేక శుభాకాంక్షలు**

**హనుమకొండ, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**

బాలికల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, బాలసదనంలోని ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. బుధవారం రోజున హనుమకొండ సుబేదారిలోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో ఆత్మీయంగా సంభాషించారు. వారి విద్యాభ్యాసం, వసతి, ఆహారం, అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం వంటగదిని పరిశీలించి, వడ్డించే భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. బాలసదనంలో ఉంటున్న బాలికల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. దత్తత ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, నిబంధనల ప్రకారం వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నర్సింగ్ కోర్సులో చేరబోతున్న ఇద్దరు విద్యార్థినులను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు:
సందర్శన సమయంలో లక్ష్మీ ప్రసన్న అనే బాలిక పుట్టినరోజు అని తెలుసుకున్న కలెక్టర్, ఆమెను దగ్గరకు తీసుకుని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కలెక్టర్ చూపిన ఈ చొరవ బాలికల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సూపరింటెండెంట్ ఎం. కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్‌ఛార్జ్ ఎస్. ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మౌనిక, కౌన్సిలర్లు త్రివేణి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**ఏప్రిల్ 27 నుండి మే 5 వరకు 9 రోజుల పాటు జాతర**
**క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించి పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

**మంగపేట/ములుగు, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :**

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున మల్లూరు ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్శనం, సౌకర్యాలు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, క్యూ లైన్లలో మంచినీటి సౌకర్యం నిరంతరం అందుబాటులో ఉంచాలి.
ఆరోగ్యం, పారిశుధ్యం, ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలి. పరిసరాలను, స్నానపు ఘాట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.రవాణా, ట్రాఫిక్ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని, పార్కింగ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్, భద్రత ఉత్సవాల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలి. ముందస్తు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలి. ప్రసాదాల నాణ్యతలో రాజీ పడకూడదని ఆలయ కమిటీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, డీఎంహెచ్ఓ గోపాలరావు, డిఎస్పీ కిషోర్, వివిధ శాఖల అధికారులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో రోడ్డు నియమాలు పాటించండి

**-రహదారి నియమాలు పాటించేలా తల్లిదండ్రులకు లేఖలు రాయాలని విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ.**

**సూర్యాపేట ఏప్రిల్ 15(వుదయం)**

ప్రయాణ సమయంలో తల్లితండ్రులు రోడ్డు నియమాలు పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తల్లి తండ్రులకు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం 3వ రోజు సూర్యాపేట పట్టణం లో గల సిటీ టాలెంట్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ హాజరయ్యారు.
రహదారి వినియోగంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి పట్టణ సి ఐ వెంకటయ్య, సూర్యాపేట ఎసిపి ప్రసన్న కుమార్, రవాణా శాఖ అధికారి జయప్రకాష్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు తెలిపే కరపత్రాలు పోస్టర్లను అందించారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు.
రోడ్లపై ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై నిర్లక్ష్యం జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా తప్పుడు మార్గాలు సూచించిన తప్పుడు పనులకు ప్రోత్సహించిన వాటిని ఉపాధ్యాయుల దృష్టికి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు.

## చాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**- విగ్రహ దాత యెల్లంల సంజీవరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే**

**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 15(వుదయం)**


మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.
చాడ గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహాన్ని ఆ వి ష్క రిం చా రు . మ హ నీ యు ల ఆశయాలు ఆచరణీయంవిగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సాధికారత కోసం అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగం వల్లనే నేడు సామాన్యులకు సమాన హక్కులు దక్కుతున్నాయని అన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.దాతృత్వాన్ని చాటుకున్న యెల్లంల సంజీవరెడ్డి ఈ విగ్రహాన్ని స్వచ్ఛందంగా విరాళంగా అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ని ఎమ్మెల్యే, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. మహనీయుల స్మృతిని చాటడంలో సంజీవరెడ్డి చూపిన చొరవ అందరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు చాడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

# రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

## – మంత్రి పొన్నం ప్రభాకర్

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఆదిలాబాద్‌లో నిర్వహించిన పలు కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. మొదట ఆదిలాబాద్‌లోని ఒక పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “Arrive-Alive” రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని, ప్రమాదాలు జరిగిన తరువాత స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. తదనంతరం సభాధ్యక్షులుగా పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు బాధితులతో పాటు వారి కుటుంబాల జీవితాలను కూడా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆదిలాబాద్ ప్రియదర్శిని స్టేడియంలో ఆదిత్య ఖాడేస్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పదేళ్లుగా పట్టణ ప్రజలకు చల్లని తాగునీరు అందిస్తూ సేవ చేస్తున్న సొసైటీ చైర్మన్ ఆదిత్య ఖాండేస్కర్‌ను అభినందించారు. వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రజాసేవకు తోడ్పడే స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, డివైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, కొమ్ము కృష్ణతో పాటు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ
### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** బుధవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు ఓటరు జాబితా సవరణ సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు జనగణన 2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు జనగణనకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించాలని తెలిపారు నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన ధర్మపురి ప్రజాప్రతినిధులు

### 15 వార్డుల్లో గెలుపుపై సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు
### మున్సిపాలిటీకి ప్రత్యేక నిధుల కేటాయింపునకు హామీ
### త్వరలోనే ధర్మపురి క్షేత్ర దర్శనం



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ధర్మపురి మున్సిపల్ ప్రజాప్రతినిధులు మర్యా దపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం జూబ్లీ హిల్స్‌లోని సీఎం నివాసంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో ఈ భేటీ జరిగిం ది. ఈ సందర్భంగా ధర్మపురి మున్సి పల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రా మ న్న , కౌ న్సి ల ర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లా వ ణ్య , ము ఖ్య మంత్రికి పుష్పగుచ్ఛా లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం15 వార్డు లకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశా రు.ఏకపక్ష విజయాన్ని నమోదు చేసిన ప్రజాప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధర్మపురి మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చా రు. పట్టణ అభివృద్ధి పనుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని వెల్ల డించారు.ప్రభుత్వం ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా కౌన్సిలర్లు కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరలోనే ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి వస్తా నని ముఖ్యమంత్రి ఈ సంద ర్భంగా ప్రకటించారు.ముఖ్య మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి



**అసిపాబాద్ ( వుదయం ప్రతినిధి )** కోమురం బీం అసిఫాబాద్ జిల్లాలో 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్, గురుకులాల ప్రవేశ పరిక్ష కొరకు ఇస్తున్న కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం కాగజ్ నగర్ పట్టణంలోని డివిజన్ లో విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల విద్యా శాఖ, ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా విద్యా శాఖ అధికారి లలిత, తో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖ,ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 10 వ తరగతి పూర్తీ చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో, ప్రభుత్వ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులకు ప్రవేశ పరిక్షల కొరకు శిక్షణ యివ్వడం అభినంద నియమని కలెక్టర్ అన్నారు.

# విద్యార్థిని వీణను అభినందించిన కలెక్టర్



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని సాయి సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (యు18) ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది. అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత ప్రాణాలు అమూల్యం

### పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ‘ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక’లో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాతవాహన యూనివర్సిటీలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్,రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ రోజు కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలకు కారణం ఎక్కువ మానవ తప్పిదాలేనన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ. పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ బాధితులకు కూడా ఆర్థిక సాయం అందుతుందన్నారు. రహ వీర్ పథకం ద్వారా ప్రమాదం జరిగిన ‘గోల్డెన్ అవర్’లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల బహుమతి అందజేయడం జరుగుతుందని చెప్పారు.అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ర్యాగింగ్ నిరోధక చట్టాలపై సిపి అవగాహన కల్పించారు. కొత్తపల్లి స్టేషన్ అధికారి (ట్రైనీ ఐపీఎస్) సోహం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నూర్ లోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

### కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల (వుదయం ప్రతినిధి)** జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు. 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని, విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయని, టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.



# క్రీడాకారిణి జిల్లా విద్యాశాఖ అధికారి సన్మానం



**నిర్మల్ (వుదయం ప్రతినిధి)** ఎజిఎఫ్ అండర్ 14 ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా క్రీడాకారిణి గడ్డం రితిక అరబ్బీ ఆటలో జాతీయస్థాయిలో పాల్గొని రావడం జరిగింది ఈనెల ఆరవ తేదీ నుండి 13వ తేదీ వరకు ఒరిస్సా లోని భువనేశ్వర్ లో కలింగా స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో నిర్మల్ జిల్లా క్రీడాకారిని ఆల్ ఫోర్స్ స్కూల్ క్రీడాకారిని పాల్గొనడం జరిగింది ఈ క్రీడాకారిని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న గారు అభినందించారు అలాగే శాలువతో వారిని సత్కరించడం జరిగింది అలాగే డివైస్ ఓ శ్రీకాంత్ రెడ్డి గారు డిజిపేట కార్యదర్శి వన్నెల భూమన్న గారు రబ్బీ అసోసియేషన్ కార్యదర్శి భూమేష్ గారు అలాగే ఆల్ ఫోర్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గారు ఎజిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ గారు ఆల్ ఫోర్ స్కూల్ గ్రామ ఉపాధ్యాయుడు సంతోష్ తదితరులు అభినందించారు రాష్ట్రస్థాయి క్రీడలు జనవరి 23 24 25 తేదీలలో డోర్నకల్ లో జరిగినటువంటి పోటీలలో ఈ అమ్మాయి సెలెక్ట్ కావడం జరిగింది

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు



**నిజామాబాద్, వుదయం:** జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ తాగునీరు సరఫరా తీరుతెన్నులపై సమీక్ష నిర్వహించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని, చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు.

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు**

అన్ని అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనువైన పరిస్థితులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### 8వ విడతగా ఏప్రిల్ 15 నుండి 5 రోజుల పాటు నీటి సరఫరా

**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి83, డి86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న , ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ,కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి, పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కార్యకర్త జే.సుముఖ్ సేవలను కొనియాడిన మంత్రి అడ్లూరి



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో పార్టీ పటిష్ఠతకు అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే వెన్నెముక అని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా, పార్టీలో నిబద్ధత గల కార్యకర్తగా గుర్తింపు పొందిన జే.సుముఖ్ ను మంత్రి సీఎంకు ప్రత్యేకంగా పరిచయం చేశారు. జేసుముఖ్ పార్టీ పట్ల చూపు తున్న నిబద్ధతను ఈ సందర్భంగా మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ నిర్వహించే ఏ చిన్న కార్యక్రమమైనా తన సొంత కార్యక్రమంగా భావించి ముందుకు నడిపించడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. కేవలం ఆదేశాల కోసం వేచి చూడకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ వాయిస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సుముఖ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని వివరించారు. పార్టీని మరింత బలోపేతం చేయవచ్చని ముఖ్య మంత్రితో మంత్రి పేర్కొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయాలి



**రాజన్న సిరిసిల్ల, వుదయం:** ప్రభుత్వ పథకాలకు నిబంధనలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన "డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ" సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ యాక్షన్ ప్లాన్202526 కి సంబంధించిన అంశాలు, మండలవారీగా లక్ష్యాలను కమిటీ ముందు ప్రవేశ పెట్టి వారి సంయుక్తంగా ఆమోదం పొందటం జరిగింది. అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 గైడ్ లైన్స్ ప్రకారంగా "మండలస్థాయి ఎంపిక కమిటీ"ని ఏర్పాటు చేశారు. ఈడీ ఎస్సీ కార్పొరేషన్ కింద వ్యవసాయ రంగం ( సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్), పశు పోషణ రంగం ( 2 మిల్క్ అనిమల్స్), రవాణా రంగం ఈవీ త్రీ వీలర్స్ (గూడ్స్), ఈవీ త్రీ వీలర్స్ (ప్యాసింజర్స్), ఈవీ టు వీలర్స్ పరికరాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల, మండల స్థాయిలో లక్ష్యాల కేటాయింపు అన్నీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో చేయాలని సూచించారు. సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జనరల్ మేనేజర్ (జిల్లా పరిశ్రమలు) హనుమంతు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## కార్యకర్తకు అండగా నిలిచిన
# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**చికిత్స కోసం లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం**

**పటాన్చెరు, (ఉదయం):** తనను నమ్ముకున్న కార్యకర్తలకు, మద్దతుదారుల కష్టనష్టాల్లో వెన్నంటి నిలుస్తూ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ దశాబ్దాలుగా ఎమ్మెల్యే జిఎంఆర్ అనుచరుడుగా కొనసాగుతున్నారు. నికార్సైన కార్యకర్తగా అనునిత్యం ఎమ్మెల్యే జిఎంఆర్ కోసం పనిచేసేవారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం ఉదయం యూసుబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి..ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. అండగా ఉంటానని భరోసా అందించారు. తక్షణ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిపుణులైన వైద్యులచే చర్చించి మెరుగైన వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తన కష్టనష్టాల్లో.. గెలుపు ఓటముల్లో.. తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు వెన్నంటి నిలుస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న నాయకుడు తన కష్టాల్లో అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని యూసుబ్ తెలిపారు.



## విద్యార్థులను కలెక్టర్ ఘన సన్మానం

**ఊర్కొండ న్యూస్ 16 ఉదయం ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్ విద్యార్థిని షగుఫ్తనాజ్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి ఫస్టియర్ విభాగంలో 440 కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాణావత్ సంతోష్ స్టేట్ ఫస్టు ర్యాంకర్ షగుఫ్తనాజ్ మరియు హాజీరా ఉన్నీసా ,సహస్ర లను కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూ ల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మన్న సత్యం సార్ ని అభినందించారు. క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ద్వారా
# ట్రాఫిక్ నియమాలపై చైతన్యం





**సంగారెడ్డి, ఉదయం :** సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాలలో "అరైవ్ అలైవ్ " పేరిట ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచడమే లక్ష్యంగా చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి భద్రతపై మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ పి. రాము నాయుడు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, వేగ పరిమితులను పాటించడం వంటి సాధారణ నియమాలు ప్రాణాలను కాపాడగలవని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.కళాశాల డైరెక్టర్ ఈ. విజయ్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారి సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని సూచించారు. వారు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మాస్టర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేశారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు




**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**
**ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో చర్చించాలి,**
**జిల్లా అభివృద్ధి దిశగా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"కు వేగం**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ,ఏప్రిల్ 15 (ఉదయం ప్రతినిధి):** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించే మండల స్థాయి గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వర్తించడం పై అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కీలక దిశానిర్దేశం చేశారు.జిల్లా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"కు అధికారులు మరింత వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జీవి శ్యాంప్రసాద్ లాల్, మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దార్లతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేది గురువారం, మండల కేంద్రాలు, నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని మండల, గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని 20 మండలాల కేంద్రాల్లో గ్రామసభలను సమగ్ర ప్రణాళికతో నిర్వహించి, ప్రతి గ్రామ, మండలానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గృహ అవసరాలకు 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి వాటికి సంబంధించి వివిధ రకాల సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని, వీటిని అన్నిటినీ ప్రజలతో చర్చించాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలను వేగవంతం పూర్తిచేసి లబ్ధి దారులతో గృహ ప్రవేశాలు జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పథకాలు చేరేలా కృషి చేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని మండల స్థాయి సభలకు అవసరమైన ఏర్పాట్లతో పాటు త్రాగునీరు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- **రేపే జిల్లావ్యాప్తంగా మండల సభలు**
- **విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం**
- **ప్రభుత్వ పథకాల అమలుపై ఫోటో ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు**




**సిద్దిపేట, ఏప్రిల్ 15 (ఉదయం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా ఏప్రిల్ 16న నిర్వహించే మండల సభలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. మండల సభల నిర్వహణ పూర్తి బాధ్యత ఎంపీడీఓలదేనని, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సభల్లో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, గృహలక్ష్మి, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాల వివరాలను లబ్ధిదారుల సంఖ్యతో సహా ప్రజలకు వివరించాలి. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ఇందిరమ్మ చీరల పంపిణీపై స్టాళ్లను ఏర్పాటు చేయాలి. ఈ వారం ప్రత్యేక అంశమైన రోడ్డు భద్రత (అరైవ్అలైవ్) పై రవాణా, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2న నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన వినతులను వెరిఫై చేయడంతో పాటు, రేపటి మండల సభల్లో ప్రజల నుండి వచ్చే పిటిషన్లను కూడా స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సేంద్రియ సాగు, పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయబోయే కొత్త పథకాలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, లక్ష్మీ కిరణ్, జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిడబ్లుఓ శారద, ఇరిగేషన్ ఈఈ మరియు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# పెరుగురాజన్నకుంట ఆక్రమణపై చర్యలకు వినతి



**కోహెడ, ఏప్రిల్ 15 (ఉదయం ప్రతినిధి) :** కోహెడ రెవెన్యూ శివారులోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలో ఉన్న పెరుగురాజన్నకుంట ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో తహశీల్దార్‌కు గ్రామానికి చెందిన రాగుల సతీష్ వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం సర్వే నెం. 369లో సుమారు 29 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెరుగురాజన్నకుంట ప్రస్తుతం ఆక్రమణల కారణంగా కేవలం 9 ఎకరాలకు పరిమితమైంది. కొంతమంది ఆక్రమణదారులు చెరువు భూమిని ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆర్బి మరియు సర్వేయర్‌లు పంచనామా నిర్వహించి హద్దులు నిర్ణయించి ఆక్రమణదారులను గుర్తించిన ప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన పెరుగు నరేందర్ రెడ్డి సుమారు 10 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి చేపల చెరువులు, మామిడి తోటలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే సర్వే నెం. 400/9లో ఇతని తండ్రి పెరుగు గాల్ రెడ్డి 3 ఎకరాలు 20 గుంటల భూమి తోటపల్లి రిజర్వాయర్ కాలువ కింద పోయినందుకు ప్రభుత్వం నుంచి రూ.7,35,000 పరిహారం తీసుకున్నప్పటికీ, అదే భూమిని మళ్లీ ఆన్లైన్‌లో నమోదు చేసుకొని గత 10 సంవత్సరాలుగా రైతుబంధు పొందుతున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మోసం చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతుబంధు ( రైతు భరోసా) కింద పొందిన నిధులను తిరిగి వసూలు చేయాలని, అలాగే ఆక్రమణకు గురైన పెరుగురాజన్నకుంటకు తక్షణమే హద్దులు నిర్ణయించి రక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను వినతిపత్రంలో కోరారు.

# ఎరుపెక్కిన ధర్మారం



- **ఘనంగా మావోయిస్టు భాగ్య అంత్యక్రియలు**

**దుబ్బాక ఉదయం (ఏప్రిల్ 15) :** రెండు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరించి, పోలీసుల ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్ర నాయకురాలు భాగ్య అలియాస్ రూపీ చతిస్గఢ్ రాష్ట్రంలో మృతి చెందిన విషయం తెలిసిందే. భాగ్య మృత దేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి తీసుకు రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. 2004 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరిన భాగ్య అంచలంచలుగా ఏరియా కమాండర్ స్థాయి వరకు చేరుకుంది. మావోయిస్టు పార్టీ ఏజెండానే లక్ష్యంగా పనిచేసిన భాగ్య, ప్రభుత్వం మార్చి 31 లోపు లొంగిపోవాలని పిలుపునిచ్చినప్పటికీ ప్రాణాలు పోయేంతవరకు పార్టీలోనే కొనసాగింది. సుమారు 24 సంవత్సరాల క్రితం స్వగ్రామాన్ని వదిలీ వెళ్ళిన భాగ్య తిరిగి విగతజీవిగా గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టిన భాగ్యను పోలీసులు హత మార్చారని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. భాగ్య ఆశయాలు నెరవేర్చే విధంగా కృషి చేయడంతో పాటు మావోయిస్టు భాగ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని తుది శ్వాస వరకు ప్రజా పోరాటం కొనసాగించిన భాగ్య జ్ఞాపకాలు చెరగనివని కొనియాడారు. భాగ్య అంతిమయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ధర్మారం గ్రామం జన సంద్రంగా మారింది. ఎర్రటి జెండాలు, విప్లవ పాటాలు పాడుతూ మావోయిస్టు భాగ్యకు ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామంలో ఎలాంటి విద్వేషాలు నెలకొనకుండా పోలీసులు మఫ్టీలో గస్తీ కాసారు.



# రహదారి నియమాలు పాటించాలి

- **ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం**

**ఉదయం, మెదక్ (ఏప్రిల్ 15):** రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కలకల్ గ్రామంలో నిర్వహించిన "అరైవ్అలైవ్" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారులను వాహనాలపై తీసుకెళ్లేటప్పుడు వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించాలని, డ్రంకెన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు పై ప్రయాణించే సమయంలో ఇతరుల అజాగ్రత్తలను కూడా గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తలే ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయాచంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ రైతు అవగాహన సదస్సు

- **రైతు సంక్షేమమే లక్ష్యం**
- **రైతును రాజును చేయడమే ధ్యేయం**



**గజ్వేల్, ఏప్రిల్ 15 (ఉదయం):** రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ప్రత్యేక రైతు అవగాహన సదస్సును నిర్వహించింది. బుధవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి గజ్వేల్ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులపై నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను వెల్లడించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.రైతుల ఆదాయం పెంచేందుకు సంస్థ పలు కీలక కార్యక్రమాలను చేపట్టింది. నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించడం, భూసారానికి అనుగుణంగా సూచనలు ఇవ్వడం, విత్తనం వేసినప్పటి నుంచి కోత వరకు శాస్త్రవేత్తల సలహాలు అందించడం వంటి సేవలను అందిస్తున్నారు. అలాగే రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటిని పొందేందుకు మార్గదర్శకత్వం కూడా అందిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమానికి హాజరైన రైతులు ఈ అవగాహన సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ ఉన్నత నిర్వహణ బృందం, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విపి బాబురావు, ఏవిపి భిక్షమయ్య, ఏజీఎం టీ. రాజశేఖర్, జీఎం మార్కెటింగ్ శశిధర్, ఏఆర్ఎమ్ సలీం, విపి విజయకృష్ణ, ఏఎస్ఎం అశోక్, ఆర్ & డి హెడ్ ప్రశాంత్ హరి, జీఎం సర్వీస్ శివసాగర్, మార్కెటింగ్ ప్రతినిధులు శివ తేజేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, ఎస్ఓలు నర్సింలు, చంద్రమౌళి తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అనాథ బాలికలకు 70 శాతం సీట్లు

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఏప్రిల్ 15 (ఉదయం) :** అనాథ, నిరుపేద బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఈ సంస్థలో సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలలో (DCE, DCSE, DECE, DEEE) మూడు సంవత్సరాల ఫుల్‌టైమ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కోర్సులకు దరఖాస్తు చేయడానికి కనీస అర్హత 10వ తరగతి (SSC/10+2) ఉత్తీర్ణత కావాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ (SBTET) ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో లేదా పోలిసెట్ ద్వారా ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్ - 500038లోని సంస్థను సంప్రదించవచ్చని, మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ sddgwtti.dte.telangana.gov.in ను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

# కేజీబీవీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **కేజీబీవీ ప్రత్యేక అధికారి సస్పెండ్**




**మహబూబ్ నగర్, ఏప్రిల్ 15(ఉదయం ప్రతినిధి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గండీడ్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పాఠశాల సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో సరైన పర్యవేక్షణ చేయకుండా ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కె.జి.బి.వి ప్రత్యేక అధికారి డి.పావనిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే సి.ఆర్.టీ ఇంగ్లీష్ అధ్యాపకురాలైన శోభ విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పనందుకు షోకాజ్ నోటీసు జారీచేశారు. పాఠశాల నైట్ వాచ్మెన్ జైతున్ బేగం, తన భర్త ద్వారా నైట్ డ్యూటీ చేయిస్తున్నందున సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.తనకి సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాఠశాలలో ని 7, 8, 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మీరు బాగా చదువుతున్నారా? టీచర్లు పాఠాలు సరిగా బోధిస్తున్నారా? లేదా? పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అనే విషయాలను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ, హిమోగ్లోబిన్ శాతం ఎంత ఉన్నది, తరచుగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలోని డార్మెటరీ ని సందర్శించి పరిశీలించారు.వేసవిలో వేడి ఎక్కువగా ఉన్నందున డార్మెటరీలో, తరగతి గదులలో కచ్చితంగా ఫ్యాన్లు, లైట్లు ఉండేటట్టు చూసుకోవాలని, ఈ సందర్భంగా విద్యార్థులు వర్షాకాలంలో సీలింగ్ పైకప్పు నుండి తరచూ నీరు కారుతుందని కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు శుభ్రమైన త్రాగు నీరు అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలో మరుగు దొడ్లు, వాటిలో నీటి వసతి సరిగా ఉన్నదా లేదా అనే విషయాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్టోర్ రూమును సందర్శించి స్టాక్ రికార్డును పరిశీలించారు. పప్పు, బియ్యం, నూనె, కూరగాయల స్టాక్ వివరాలు ఎందుకు సరిగా నిర్వహించడంలేదని అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18 న కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు గ్రహీత నందిని సిధారెడ్డి కి పౌరసన్మానం

- **హాజరు కానున్న మాజీ మంత్రి హరీష్ రావు.. దేశపతి శ్రీనివాస్, రసమయి, పలువురు సాహితీ వేత్తలు.. సాహితీ సంఘాల ప్రతినిధులు..సిద్దిపేట పౌర సంఘాలు..**



**సిద్దిపేట, ఏప్రిల్, 15:** ప్రఖ్యాత కవి, సిద్దిపేట జిల్లా ముద్దుబిడ్డ, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా క్టర్ నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ నెల 18 న పౌర సన్మానం నిర్వహిస్తున్నట్టు ఆహ్వాన సంఘం ప్రతినిధులు తెలిపారు. . ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రతినిధులు TJAC చైర్మన్ G. పాపయ్య, TPTF రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు G. తిరుపతి రెడ్డి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, కార్యదర్శి, సిద్దెంకి యాదగిరి, తెలంగాణ మరసం పూర్వ అధ్యక్షులు తోట అశోక్, SDF అధ్యక్షులు, పోచబోయిన శ్రీహరి,తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, న్యాయవాది పల్లెటూరి ప్రసాద్, మురళీ కృష్ణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.. 18 వ తేదీ సాయంత్రం 4:30 కి సిద్దిపేట విపంచి ఆడిటోరియం లో పౌరసన్మాన సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సభలో ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసన సభ్యులు టి. హరీష్ రావు, MLC దేశపతి శ్రీనివాస్ SC, ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ MLA రసమయి బాలకిషన్, TNGO సంఘం మాజీ నాయకులు, మాజీ బివరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం విరహత్ అలీ, TJAC చైర్మన్, G. పాపయ్య,సీనియర్ జర్నలిస్టు కె. అంజయ్య,జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య లు ఆత్మీయ అతిధులుగా హాజరావుతారని తెలిపారు.. సిద్దిపేట సాహితీ మిత్రులు, సాహిత్య సంఘాలు, పౌర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు.. కరోనా సమయం లో జరిగిన మానవ జీవన విధ్వంసం ప్రధాన అంశం గా సిధారెడ్డి రాసిన " అనిమేష " అనే దీర్ఘ కవితా కావ్య సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందని తెలిపారు.. తెలంగాణ ఉద్యమం లో నందిని సిధారెడ్డి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు.. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆయన రాసిన పాటలు ప్రజల నాలుకల పై మారు మారు మోగాయని అన్నారు. ఈ క్రమంలో నందిని సిధారెడ్డి కి దక్కిన ఈ గౌరవం సిద్దిపేట జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా, మొత్తంగా తెలంగాణ రాష్ట్రానికి దక్కిన గౌరవం అని అన్నారు.. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ పౌర సన్మాన కార్యక్రమానికి సాహిత్య కారులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు..

### కార్యకర్తకు అండగా నిలిచిన

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**చికిత్స కోసం లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం**

**పటాన్చెరు, (వుదయం):** తనను నమ్ముకున్న కార్యకర్తలకు, మద్దతుదారుల కష్టనష్టాల్లో వెన్నంటి నిలుస్తూ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ దశాబ్దాలుగా ఎమ్మెల్యే జీఎంఆర్ అనుచరుడుగా కొనసాగుతున్నారు. నికార్సైన కార్యకర్తగా అనునిత్యం ఎమ్మెల్యే జీఎంఆర్ కోసం పనిచేసేవారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ బుధవారం ఉదయం యూసుబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి..ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. అండగా ఉంటానని భరోసా అందించారు. తక్షణ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిపుణులైన వైద్యులచే చర్చించి మెరుగైన వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తన కష్టనష్టాల్లో.. గెలుపు ఓటముల్లో.. తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు వెన్నంటి నిలుస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న నాయకుడు తన కష్టాల్లో అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని యూసుబ్ తెలిపారు.

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు



**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**
**ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో చర్చించాలి,**
**జిల్లా అభివృద్ధి దిశగా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"కు వేగం**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ,ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి):** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించే మండల స్థాయి గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వర్తించడం పై అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కీలక దిశానిర్దేశం చేశారు.జిల్లా పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"కు అధికారులు మరింత వేగం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జీవి శ్యాంప్రసాద్ లాల్, మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దార్లతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేది గురువారం, మండల కేంద్రాలు, నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని మండల, గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని 20 మండలాల కేంద్రాల్లో గ్రామసభలను సమగ్ర ప్రణాళికతో నిర్వహించి, ప్రతి గ్రామ, మండలానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను తెలియజేసేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, వ్యవసాయానికి రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గృహ అవసరాలకు 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి వాటికి సంబంధించి వివిధ రకాల సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని, వీటిని అన్నిటినీ ప్రజలతో చర్చించాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలను వేగవంతం పూర్తిచేసి లబ్ధి దారులతో గృహ ప్రవేశాలు జరిగేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి అర్హులైన లబ్ధిదారునికి పథకాలు చేరేలా కృషి చేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకొని మండల స్థాయి సభలకు అవసరమైన ఏర్పాట్లతో పాటు త్రాగునీరు వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.



## విద్యార్థులను కలెక్టర్ ఘన సన్మానం

**ఊర్కొండ న్యూస్ 16 వుదయం ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని న్యూ ఎరా గర్ల్స్ జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్ విద్యార్థిని షగఫ్తనాజ్ ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బైపిసి ఫస్టియర్ విభాగంలో 440 కి 438 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి తన ప్రతిభ ను చాటింది.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్టేట్ ఫస్టు ర్యాంకర్ షగుఫ్తనాజ్ మరియు హాజీరా ఉన్నీసా ,సహస్ర లను కలెక్టర్ శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూ ల్ జిల్లా గర్వపడేలా చక్కటి ర్యాంకులు అందించిన కళాశాల ప్రిన్సిపాల్ మన్న సత్యం సార్ ని అభినందించారు. క్రమశిక్షణ , పట్టుదల, అంకితభావంతో గురువులు చెప్పిన ప్రకారం చదువుకొని చక్కటి ప్రతిభను చాటిన విద్యార్థుల్ని కలెక్టర్ అభినందించారు. ఈకార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సదానందం గౌడు, మహమ్మద్ షమీ పాల్గొన్నారు.

### "అరైవ్ అలైవ్ " కార్యక్రమం ద్వారా

# ట్రాఫిక్ నియమాలపై చైతన్యం





**సంగారెడ్డి, వుదయం :** సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాలలో "అరైవ్ అలైవ్ " పేరిట ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచడమే లక్ష్యంగా చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత రహదారి భద్రతపై మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. రాము నాయుడు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, వేగ పరిమితులను పాటించడం వంటి సాధారణ నియమాలు ప్రాణాలను కాపాడగలవని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.కళాశాల డైరెక్టర్ ఈ. విజయ్ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారి సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని సూచించారు. వారు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మాస్టర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేశారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెరిగి, భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పెరుగురాజన్నకుంట ఆక్రమణపై చర్యలకు వినతి



**కోహెడ, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి) :** కోహెడ రెవెన్యూ శివారులోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలో ఉన్న పెరుగురాజన్నకుంట ఆక్రమణకు గురవుతున్న నేపథ్యంలో తహాశీల్దార్‌కు గ్రామానికి చెందిన రాగుల సతీష్ వినతిపత్రం సమర్పించారు.వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం సర్వే నెం. 369లో సుమారు 29 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెరుగురాజన్నకుంట ప్రస్తుతం ఆక్రమణల కారణంగా కేవలం 9 ఎకరాలకు పరిమితమైంది. కొంతమంది ఆక్రమణదారులు చెరువు భూమిని ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆర్బి మరియు సర్వేయర్‌లు పంచనామా నిర్వహించి హద్దులు నిర్ణయించి ఆక్రమణదారులను గుర్తించినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన పెరుగు నరేందర్ రెడ్డి సుమారు 10 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి చేపల చెరువులు, మామిడి తోటలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే సర్వే నెం. 400/9లో ఇతని తండ్రి పెరుగు గాల్ రెడ్డి 3 ఎకరాలు 20 గుంటల భూమి తోటపల్లి రిజర్వాయర్ కాలువ కింద పోయినందుకు ప్రభుత్వం నుంచి రూ.7,35,000 పరిహారం తీసుకున్నప్పటికీ, అదే భూమిని మళ్లీ ఆన్లైన్‌లో నమోదు చేసుకొని గత 10 సంవత్సరాలుగా రైతుబంధు పొందుతున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మోసం చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతుబంధు ( రైతు భరోసా) కింద పొందిన నిధులను తిరిగి వసూలు చేయాలని, అలాగే ఆక్రమణకు గురైన పెరుగురాజన్నకుంటకు తక్షణమే హద్దులు నిర్ణయించి రక్షణ చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్‌ను వినతిపత్రంలో కోరారు.

- **రేపే జిల్లావ్యాప్తంగా మండల సభలు**
- **విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం**
- **ప్రభుత్వ పథకాల అమలుపై ఫోటో ఎగ్జిబిషన్, స్టాళ్ల ఏర్పాటు**

**సిద్దిపేట, ఏప్రిల్ 15 (వుదయం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం'లో భాగంగా ఏప్రిల్ 16న నిర్వహించే మండల సభలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో కలెక్టర్ జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. మండల సభల నిర్వహణ పూర్తి బాధ్యత ఎంపీడీఓలదేనని, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సభల్లో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, గృహలక్ష్మి, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం పంపిణీ, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాల వివరాలను లబ్ధిదారుల సంఖ్యతో సహా ప్రజలకు వివరించాలి. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ, ఇందిరమ్మ చీరల పంపిణీపై స్టాళ్లను ఏర్పాటు చేయాలి. ఈ వారం ప్రత్యేక అంశమైన రోడ్డు భద్రత (అరైవ్అలైవ్) పై రవాణా, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



ఏప్రిల్ 2న నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన వినతులను వెరిఫై చేయడంతో పాటు, రేపటి మండల సభల్లో ప్రజల నుండి వచ్చే పిటిషన్లను కూడా స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సేంద్రియ సాగు, పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రభుత్వం అమలు చేయబోయే కొత్త పథకాలపై ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, లక్ష్మీ కిరణ్, జెడ్పి సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిడబ్లుఓ శారద, ఇరిగేషన్ ఈఈ మరియు వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# ఎరుపెక్కిన ధర్మారం



- **ఘనంగా మావోయిస్టు భాగ్య అంత్యక్రియలు**

**దుబ్బాక వుదయం (ఏప్రిల్ 15) :** రెండు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరించి, పోలీసుల ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు అగ్ర నాయకురాలు భాగ్య అలియాస్ రూపీ చతిస్గఢ్ రాష్ట్రంలో మృతి చెందిన విషయం తెలిసిందే. భాగ్య మృత దేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి తీసుకు రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. 2004 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరిన భాగ్య అంచలంచలుగా ఏరియా కమాండర్ స్థాయి వరకు చేరుకుంది. మావోయిస్టు పార్టీ ఏజెండానే లక్ష్యంగా పనిచేసిన భాగ్య, ప్రభుత్వం మార్చి 31 లోపు లొంగిపోవాలని పిలుపునిచ్చినప్పటికీ ప్రాణాలు పోయేంతవరకు పార్టీలోనే కొనసాగింది. సుమారు 24 సంవత్సరాల క్రితం స్వగ్రామాన్ని వదిలీ వెళ్ళిన భాగ్య తిరిగి విగతజీవిగా గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టిన భాగ్యను పోలీసులు హత మార్చారని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. భాగ్య ఆశయాలు నెరవేర్చే విధంగా కృషి చేయడంతో పాటు మావోయిస్టు భాగ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని తుది శ్వాస వరకు ప్రజా పోరాటం కొనసాగించిన భాగ్య జ్ఞాపకాలు చెరగనివని కొనియాడారు. భాగ్య అంతిమయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ధర్మారం గ్రామం జన సంద్రంగా మారింది. ఎర్రటి జెండాలు, విప్లవ పాటాలు పాడుతూ మావోయిస్టు భాగ్యకు ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామంలో ఎలాంటి విద్వేషాలు నెలకొనకుండా పోలీసులు మఫ్టీలో గస్తీ కాసారు.



## రహదారి నియమాలు పాటించాలి

- **ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం**

**వుదయం, మెదక్ (ఏప్రిల్ 15):** రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యమని ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని కలకల్ గ్రామంలో నిర్వహించిన "అరైవ్అలైవ్" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల పట్ల ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నారులను వాహనాలపై తీసుకెళ్లేటప్పుడు వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించాలని, డ్రంకెన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు పై ప్రయాణించే సమయంలో ఇతరుల అజాగ్రత్తలను కూడా గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తలే ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయాచంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ రైతు అవగాహన సదస్సు

- **రైతు సంక్షేమమే లక్ష్యం**
- **రైతును రాజును చేయడమే ధ్యేయం**



**గజ్వేల్, ఏప్రిల్ 15 (వుదయం):** రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ప్రత్యేక రైతు అవగాహన సదస్సును నిర్వహించింది. బుధవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి గజ్వేల్ పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులపై నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను వెల్లడించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.రైతుల ఆదాయం పెంచేందుకు సంస్థ పలు కీలక కార్యక్రమాలను చేపట్టింది. నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించడం, భూసారానికి అనుగుణంగా సూచనలు ఇవ్వడం, విత్తనం వేసినప్పటి నుంచి కోత వరకు శాస్త్రవేత్తల సలహాలు అందించడం వంటి సేవలను అందిస్తున్నారు. అలాగే రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, వాటిని పొందేందుకు మార్గదర్శకత్వం కూడా అందిస్తున్నట్లు వివరించారు.కార్యక్రమానికి హాజరైన రైతులు ఈ అవగాహన సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ ఉన్నత నిర్వహణ బృందం, వ్యవసాయ శాస్త్రవేత్తలు, విపి బాబురావు, ఏవిపి భిక్షమయ్య, ఏజీఎం టీ. రాజశేఖర్, జీఎం మార్కెటింగ్ శశిధర్, ఏఆర్ఎమ్ సలీం, విపి విజయకృష్ణ, ఏఎస్ఎం అశోక్, ఆర్ & డి హెడ్ ప్రశాంత్ హరి, జీఎం సర్వీస్ శివసాగర్, మార్కెటింగ్ ప్రతినిధులు శివ తేజేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, ఎస్ఓలు నర్సింలు, చంద్రమౌళి తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# 18 న కేంద్ర సాహిత్య ఆకాడమీ అవార్డు గ్రహీత నందిని సిధారెడ్డి కి పౌరసన్మానం

- **హాజరు కానున్న మాజీ మంత్రి హరీష్ రావు.. దేశపతి శ్రీనివాస్, రసమయి, పలువురు సాహితీ వేత్తలు.. సాహితీ సంఘాల ప్రతినిధులు..సిద్దిపేట పౌర సంఘాలు..**



**సిద్దిపేట, ఏప్రిల్, 15:** ప్రఖ్యాత కవి, సిద్దిపేట జిల్లా ముద్దుబిడ్డ, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డా క్టర్ నందిని సిధారెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ నెల 18 న పౌర సన్మానం నిర్వహిస్తున్నట్టు ఆహ్వాన సంఘం ప్రతినిధులు తెలిపారు. . ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రతినిధులు TJAC చైర్మన్ G. పాపయ్య, TPTF రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు G. తిరుపతి రెడ్డి, మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, కార్యదర్శి, సిద్దెంకి యాదగిరి, తెలంగాణ మరసం పూర్వ అధ్యక్షులు తోట అశోక్, SDF అధ్యక్షులు, పోచబోయిన శ్రీహరి,తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, న్యాయవాది పల్లెటూరి ప్రసాద్, మురళీ కృష్ణ, తదితరులు పాల్గొని మాట్లాడారు.. 18 వ తేదీ సాయంత్రం 4:30 కి సిద్దిపేట విపంచి ఆడిటోరియం లో పౌరసన్మాన సభ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సభలో ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, శాసన సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసన సభ్యులు టి. హరీష్ రావు, MLC దేశపతి శ్రీనివాస్ SC, ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ MLA రసమయి బాలకిషన్, TNGO సంఘం మాజీ నాయకులు, మాజీ బివరెజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం విరహత్ అలీ, TJAC చైర్మన్, G. పాపయ్య,సీనియర్ జర్నలిస్టు కె. అంజయ్య,జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య లు ఆత్మీయ అతిధులుగా హాజరావుతారని తెలిపారు.. సిద్దిపేట సాహితీ మిత్రులు,సాహిత్య సంఘాలు, పౌర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు.. కరోనా సమయం లో జరిగిన మానవ జీవన విధ్వంసం ప్రధాన అంశం గా సిధారెడ్డి రాసిన " అనిమేష " అనే దీర్ఘ కవితా కావ్య సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందని తెలిపారు.. తెలంగాణ ఉద్యమం లో నందిని సిధారెడ్డి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు.. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆయన రాసిన పాటలు ప్రజల నాలుకల పై మారు మారు మోగాయని అన్నారు. ఈ క్రమంలో నందిని సిధారెడ్డి కి దక్కిన ఈ గౌరవం సిద్దిపేట జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా, మొత్తంగా తెలంగాణ రాష్ట్రానికి దక్కిన గౌరవం అని అన్నారు.. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ పౌర సన్మాన కార్యక్రమానికి సాహిత్య కారులు, కవులు, రచయితలు పెద్ద సంఖ్య లో హాజరుకావాలని పిలుపునిచ్చారు..

## అనాథ బాలికలకు 70 శాతం సీట్లు

- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్, ఏప్రిల్ 15 (వుదయం) :** అనాథ, నిరుపేద బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఈ సంస్థలో సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలలో (DCE, DCSE, DECE, DEEE) మూడు సంవత్సరాల ఫుల్‌టైమ్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కోర్సులకు దరఖాస్తు చేయడానికి కనీస అర్హత 10వ తరగతి (SSC/10+2) ఉత్తీర్ణత కావాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ (SBTET) ఆధ్వర్యంలో ఆన్‌లైన్ విధానంలో లేదా పోలిసెట్ ద్వారా ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్ - 500038లోని సంస్థను సంప్రదించవచ్చని, మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ sddgwtti.dte.telangana.gov.in ను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

# కేజీబీవీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- **కేజీబీవీ ప్రత్యేక అధికారి సస్పెండ్**



**మహబూబ్ నగర్, ఏప్రిల్ 15(వుదయం ప్రతినిధి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గండీడ్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధులలో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు పాఠశాల సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. పాఠశాలలో సరైన పర్యవేక్షణ చేయకుండా ఉద్యోగ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు కె. జి. బి. వి ప్రత్యేక అధికారి డి.పావనిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అలాగే సి.ఆర్.టీ ఇంగ్లీష్ అధ్యాపకురాలైన శోభ విద్యార్థులకు పాఠాలు సరిగా చెప్పనందుకు షోకాజ్ నోటీసు జారీచేశారు. పాఠశాల నైట్ వాచ్మెన్ జైతున్ బేగం, తన భర్త ద్వారా నైట్ డ్యూటీ చేయిస్తున్నందున సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.తనకి సందర్భంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాఠశాలలో ని 7, 8, 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మీరు బాగా చదువుతున్నారా? టీచర్లు పాఠాలు సరిగా బోధిస్తున్నారా? లేదా? పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అనే విషయాలను జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ, హిమోగ్లోబిన్ శాతం ఎంత ఉన్నది, తరచుగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలోని డార్మెటరీ ని సందర్శించి పరిశీలించారు.వేసవిలో వేడి ఎక్కువగా ఉన్నందున డార్మెటరీలో, తరగతి గదులలో కచ్చితంగా ఫ్యాన్లు, లైట్లు ఉండేటట్టు చూసుకోవాలని, ఈ సందర్భంగా విద్యార్థులు వర్షాకాలంలో సీలింగ్ పైకప్పు నుండి తరచూ నీరు కారుతుందని కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు శుభ్రమైన త్రాగు నీరు అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలో మరుగు దొడ్లు, వాటిలో నీటి వసతి సరిగా ఉన్నదా లేదా అనే విషయాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్టోర్ రూమును సందర్శించి స్టాక్ రికార్డును పరిశీలించారు. పప్పు, బియ్యం, నూనె, కూరగాయల స్టాక్ వివరాలు ఎందుకు సరిగా నిర్వహించడంలేదని అక్కడున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ముగ్గురిపై చర్యలు తీసుకుంటున్నానని కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## బరువు తగ్గడం చాలా ఈజీ.. ఎప్పుడు తినాలో తెలుసా..?


త్వరగా బరువు తగ్గడానికి ఆహారంలో చేర్చుకోగల కొన్ని పదార్థాలు ఉన్నాయి. అదేవిధంగా దోసకాయ తినడం కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే బరువు తగ్గడానికి.. మీరు దోసకాయ తినడానికి సరైన సమయం, మార్గం తెలుసుకోవాలి. నేటి ఆధునిక జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్ తగ్గించడం చాలా మందికి పెద్ద సవాలుగా మారింది. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దోసకాయ బరువు తగ్గడానికి సహాయపడే అద్భుతమైన ఆహారం. దోసకాయను ఆహారంలో చేర్చుకోవడం చాలా సులభం. అంతేకాక ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే చాలా మందికి దోసకాయను భోజనానికి ముందు తినాలా, తర్వాత తినాలా లేదా ఉదయం తినాలా అనే సందేహం ఉంది. దోసకాయల్లో 95శాతం వరకు నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్ ఉంచుతుంది. దీంతో పాటు ఇందులో విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, అలాగే ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కుకుర్బిటాసిన్ వంటి సమ్మేళనాలు ఇందులో ఉండి, శోథ నిరోధక లక్షణాలకు సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునే వారికి పోషకాహార నిపుణులు తరచుగా దోసకాయను ఆహారంలో చేర్చుకోమని సిఫార్సు చేస్తారు. దోసకాయ తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఇందులో నీరు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల భోజన సమయంలో తక్కువ కేలరీలను తీసుకుంటారు. బరువు నియంత్రణకు ఇది చాలా మంచి అలవాటు. భోజనం తర్వాత దోసకాయ తినడం ప్యాలెట్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది ఆమ్లతను తగ్గిస్తుంది. ఇందులో ఫైబర్ ఉండటం వల్ల ఉబ్బరం లేదా గ్యాస్‌కు కారణం కాదు. ఉదయం తినడం: రాత్రి నిద్ర తర్వాత శరీరం నీటిని కోల్పోతుంది. ఉదయం దోసకాయ తినడం వల్ల శరీరం వెంటనే హైడ్రేట్ అవుతుంది. ఇది రోజును శక్తివంతంగా ప్రారంభించడానికి సహాయపడుతుంది. రాత్రిపూట తినడం: రాత్రి దోసకాయ తినడం తేలికైన, తక్కువ కేలరీల చిరుతిండి. ఇందులో జీర్ణక్రియ సులభంగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడే వారికి ఇది కడుపుకు సున్నితంగా ఉండి, ఆమ్లత్వ సమస్యలను తగ్గిస్తుంది. దోసకాయ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ అధికంగా తినడం మంచిది కాదు. రోజూ 1 నుండి 2 మీడియం సైజు దోసకాయలు తినడం సురక్షితమైనదిగా చెబుతారు. బరువు తగ్గడానికి పగటిపూట దీన్ని సలాడ్‌లు, స్మూతీలు లేదా స్నాక్‌గా తీసుకోవచ్చు. దోసకాయను సరైన సమయంలో ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గడంలో మీరు మెరుగైన ఫలితాలు చూడవచ్చు.



## చేతులను ఎక్కువగా కడుగుతున్నారా..?

చేతులు కడుక్కోవడం మంచిదే, కానీ పదేపదే సబ్బు వాడితే ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అతిగా కడగడం వల్ల మన చర్మంలోని మంచి నూనెలు పోయి, దురద, పొడిబారడం, తామర వంటి సమస్యలు వస్తాయి. చివరకు ఇన్ఫెక్షన్ రిస్క్ కూడా పెరుగుతుంది. కరోనా వచ్చిన తర్వాత పరిశుభ్రత పెరిగింది. ముఖ్యంగా చేతులు కడుక్కోవడంలో ఇక

అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే జరుపుకుంటారు. పరిశుభ్రత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి దీనిని నిర్వహిస్తారు. చేతులు కడుక్కోవడం అనేది అతి ముఖ్యమైన అలవాటు. ఇది విరేచనాలు, జలుబు, ఫ్లూ, కోవిడ్ వంటి అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. తినడానికి ముందు, టాయిలెట్ తర్వాత, బయటి వస్తువులను తాకిన తర్వాత చేతులు కడుక్కోవడం ఎప్పుడూ మంచిదే. అయితే నిపుణులు దీనిపై ఒక హెచ్చరిక కూడా చేస్తున్నారు. తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల కూడా మనకు హాని కలుగుతుంది. మనం సబ్బులు, హ్యాండ్ వాష్‌లను ఎక్కువగా ఉపయోగించినప్పుడు.. చర్మం యొక్క సహజ రక్షణ వ్యవస్థ దెబ్బతింటుంది. చర్మంలోని సహజ నూనెలు, మంచి బ్యాక్టీరియా తొలగిపోతాయి. దీని వల్ల ఈ సమస్యలు వస్తాయి..చర్మం దురద: సబ్బుతో తరచుగా చేతులు కడగడం వల్ల చర్మం పై పొర తొలగిపోతుంది. దీనివల్ల చర్మం పొరలుగా మారుతుంది. దురదగా ఉంటుంది. కొన్ని సార్లు పగుళ్లు కూడా వస్తాయి. సహజ నూనె కోల్పోవడం: చర్మంలోని సహజ నూనెలు చేతులను సాఫ్ట్‌గా ఉంచుతాయి. తరచుగా కడగడం వల్ల ఈ నూనె తొలగిపోయి.. చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది. తామర సమస్య: ఇప్పటికే తామర సమస్య ఉన్నవారికి, తరచుగా చేతులు కడుక్కోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. దీనివల్ల చేతులు చికాకుగా, ఎర్రగా మారతాయి. చర్మశోథ : చేతులను అతిగా కడుక్కోవడం వల్ల కాంటాక్ట్ చర్మశోథ వస్తుంది. దీని వలన చర్మం వాపు వస్తుంది. దురద, ఎరుపు రంగులోకి మారుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదం : చర్మం పగిలి పోయినప్పుడు లేదా పగుళ్లు ఏర్పడినప్పుడు.. బ్యాక్టీరియా సులభంగా లోపలికి ప్రవేశిస్తుంది. ఇది నిజానికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. చేతులు కడుక్కోవడం చాలా అవసరం. అయితే అవసరమైనప్పుడు మాత్రమే కడుక్కోవడం మేలు. ఎప్పుడు కడగాలి: టాయిలెట్ ఉపయోగించిన తర్వాత, తినడానికి ముందు, బయటి నుండి ఇంటికి వచ్చిన తర్వాత, అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని తాకిన తర్వాత, తుమ్మిన లేదా దగ్గిన తర్వాత. ఎలా కడగాలి: కనీసం 20 సెకన్ల పాటు సబ్బుతో, నీటితో శుభ్రం చేయాలి. వేళ్ల మధ్య, గోళ్ల కింద, చేతుల వెనుక భాగంలో బాగా శుభ్రం చేసుకోవాలి. మీరు మీ చేతి పరిశుభ్రతను పాటించాలి, కానీ అదే సమయంలో మీ చర్మాన్ని రక్షించుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.



## మిరియాలతో ఈ రోగాలన్నింటికి చెక్..

నల్ల మిరియాలు మన వంటగదిలో కేవలం రుచిని పెంచే మసాలా దినుసు మాత్రమే కాదు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధం కూడా. ఆ మీ దినచర్యలో ప్రతిరోజూ కేవలం 2 నల్ల మిరియాలను చేర్చుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. నల్ల మిరియాలలో మెగ్నీషియం, రాగి, ఐరన్, కాల్షియం, పాస్పరస్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు, ఎ, కె, ఇ, బి గ్రూప్ విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయి. జీర్ణవ్యవస్థ – మలబద్ధకం: ప్రతిరోజూ రెండు నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది పేగులను శుభ్రపరచడంలో, శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు మృదువుగా ఉండి, మలబద్ధకం, గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలు తగ్గి ఆకలి కూడా మెరుగుపడుతుంది. బరువు తగ్గడంలో: మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే నల్ల మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో ఉండే పైపెరిన్ అనే పదార్థం శరీర కొవ్వును తగ్గించి, జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. జీవక్రియ పెరిగినప్పుడు, బరువు క్రమంగా తగ్గుతుంది. జలుబు, దగ్గుకు : జలుబు, దగ్గుకు నల్ల మిరియాలు ఒక శక్తివంతమైన సహజ నివారణ. పైపెరిన్ భాగం శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఇది దగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే కఫాన్ని మృదువుగా చేసి శరీరం నుండి బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది గొంతులో దురద, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. రక్తపోటు నియంత్రణ: రక్తపోటు సమస్య ఉన్నవారికి నల్ల మిరియాలు ప్రయోజనకరం. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, పైపెరిన్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది శరీరంలో సోడియం, కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడానికి తోడ్పడుతుంది. తద్వారా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది: నల్ల మిరియాలలో ఉండే సహజ పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మంలోని అదనపు బ్యాక్టీరియాను, మెలనిన్‌ను నియంత్రిస్తుంది. తద్వారా చర్మంపై మచ్చలు, సంబంధిత సమస్యలు తగ్గుతాయి. యాంటీ–ఆక్సిడెంట్ లక్షణాలు చర్మాన్ని సూక్ష్మక్రిముల నుండి రక్షించి, ప్రకాశవంతంగా మరియు మృదువుగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తి: మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే నల్ల మిరియాలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. పైపెరిన్, యాంటీ–ఆక్సిడెంట్ భాగాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కేవలం రెండు మిరియాలు మీ దినచర్యలో ఒక చిన్న భాగం అయినప్పటికీ, అవి మీ ఆరోగ్యానికి పెద్ద మేలు చేస్తాయని గుర్తుంచుకోండి.



## ఈ ఒక్క మ్యాజిక్ జ్యూస్ తాగితే చాలు!

కొన్ని కూరగాయలు కొన్ని తీవ్రమైన వ్యాధులను నివారిస్తాయి. వాటిలో బీట్‌రూట్ ఒకటి. దీని నుండి తయారుచేసిన రసం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పుల వంటి ఎన్నో సమస్యలు తగ్గుతాయి. నేటి ఆధునిక జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం కష్టమే. అయితే ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలంటే కూరగాయలు, పండ్ల వినియోగాన్ని పెంచడం చాలా ముఖ్యం. అలాంటి ఆరోగ్యకరమైన వాటిలో బీట్‌రూట్ రసం ఒకటి. తాగడానికి రుచికరంగా ఉండే ఈ జ్యూస్‌కు ఎన్నో వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. బీట్‌రూట్ తినడానికి వెనుకాడే వారు కూడా ఈ జ్యూస్‌ను సులభంగా తయారు చేసుకుని, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. బీట్‌రూట్ రసం వివిధ రకాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటు నియంత్రణ: గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు ఉన్న మహిళలకు బీట్‌రూట్ రసం చాలా సహాయపడుతుంది. రోజుకు రెండు సార్లు 100 మి.లీ రసం తీసుకోవడం వల్ల తల్లికి, బిడ్డకు మంచి ఆరోగ్యం లభిస్తుంది. ఈ రసం రక్త ప్రసరణ, సరఫరాకు అత్యంత మంచిది. వారం పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. క్రీడాకారులు కూడా దీనిని తీసుకోవడం ఉత్తమం. కాలేయ శుద్ధి: బీట్‌రూట్ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయం ఓవర్‌లోడ్ అయినప్పుడు శరీరం లేదా నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి వారు ఒక నెల పాటు ఈ రసాన్ని తాగడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పుల ఉపశమనం: ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పులతో బాధపడేవారు వారం పాటు క్రమం తప్పకుండా ఈ రసం తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.




## తాటికల్లు ఆరోగ్యమేనా?

తాటి కల్లు.. పల్లెటూర్లలో చాలా మంది తాగుతూ ఉంటారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని చెబుతూ ఉంటారు. మరి తాటి కల్లు తాగడం మంచిదేనా? తాటి చెట్టు నుంచి కుండలోకి వచ్చిన ద్రావణాన్ని కల్లు అంటారు. ఈ నీరా చాలా టేస్టీగా ఉంటుంది. పలు రకాల ఆరోగ్య సమస్యల్ని కూడా తగ్గిస్తుంది. కల్లు తాటి చెట్టు నుంచి తీసిన 12 గంట ల్లోనే తీసుకోవాలి. ఆ తర్వాత ఇది విషంగా మారు తుంది. ఇలా సేకరించిన 100 ఎమ్ఎల్ కల్లులో 75 క్యాలరీలు ఉంటాయి. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్స్ కూడా సుక్రోజ్ రూపంలో ఉంటాయి. కాబట్టి దీన్ని షుగర్ ఉన్న వారు తీసుకుంటే.. చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరగవు. పలువురు పోషకాహార నిపుణులు సైతం కల్లు తాగడం చాలా మంచిదని చెబుతున్నారు. ఈ నీరాను వెంటనే తీసుకుంటే మత్తు లేకుండా ఉంటుంది. సమయం గడిచే కొద్దీ ఆల్కహాల్ శాతం పెరుగుతుంది. అయితే ఈ కల్లు పులవకుండా ఉండటానికి కొంతమంది ఇందులో క్యాల్షియం హైడ్రా క్సైడ్ అనే రసాయన్ని కలుపుతారు. దీంతో కల్లులో ఆల్కహాల్ శాతం మరింత పెరుగుతుంది. ఇలా రసాయనాలు కలిపిన కల్లు తాగడం వల్ల శరీరంపై చెడు ప్రభావం కలుగుతుంది. ఇలా ఆల్కహాల్ శాతం పెరిగి, మత్తు ఇచ్చే కల్లును తాగడం వల్ల ఎన్నో రకాల దుష్ప్రభావాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని ఊపిరి తిత్తులు, కాలేయాన్ని, గుండెపై తీవ్ర ప్రభావం చూపించి.. పాడయ్యేందుకు తోడ్పడుతుంది.



## పాదాలలో ఆరోగ్య గుట్టు..

మన శరీరం ఇచ్చే చిన్న చిన్న సంకేతాలను మనం తేలిగ్గా తీసుకోకూడదు. మీ పాదాలు వాపుగా, బరువుగా అనిపించినా, నొప్పి, తిమ్మిరి వచ్చినా లేదా రంగు, ఉష్ణోగ్రత మారినా.. వాటిని తేలిగ్గా తీసుకోవద్దు. ఈ లక్షణాలు ఎందుకు వస్తాయి..? వీటిని నిర్లక్ష్యం చేస్తే గుండె, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యలకు ఎలా దారితీస్తుంది..? మన శరీరం ఇచ్చే చిన్న చిన్న సంకేతాలను మనం పెద్దగా పట్టించు కోం. కానీ కొన్ని లక్షణాలు పదే పదే కనిపిస్తే మాత్రం వాటిని విస్మరించ డం చాలా ప్రమాదకరం. ముఖ్యంగా రక్త ప్రసరణ సరిగా లేకపోవడం అనేది ప్రాణాంతక సమస్యలకు దారి తీయవచ్చు. రక్త ప్రసరణ లోపం యొక్క ముఖ్య మైన సంకేతాలు మన పాదాలలో కనిపిస్తాయి. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో లేదా ఎక్కువసేపు నిలబడిన తర్వాత మీ పాదాలు, చీలమండలలో వాపు వస్తే, అది రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి సంకేతం. వైద్య పరిభాషలో దీనిని ఎడెమా అంటారు. రక్త ప్రసరణ మందగించడం వల్ల రక్తం, ఇతర ద్రవాలు పాదాలలో పేరుకుపోయి.. అవి బరువుగా, వాపుగా అనిపిస్తాయి. కొన్నిసార్లు గట్టి బూట్లు ధరించడం కూడా రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. మీరు రోజూ నడుస్తున్న ప్పుడు లేదా రాత్రి నిద్రలో మీ కాళ్ళలో తరచుగా నొప్పి, తిమ్మిరి లేదా జలదరింపు వస్తుంటే ఇది రక్త ప్రసరణ లోపమే కావచ్చు. రక్త నాళాలలో రక్త ప్రవాహం సరిగా లేక పోవడం వల్ల, కండరాలకు తగినంత ఆక్సిజన్, పోషకాలు అందవు. దీనివల్ల నొప్పి, తిమ్మిరి వస్తాయి. మీరు నడుస్తు న్నప్పుడు కాళ్ళలో నొప్పి వచ్చి, ఆగిన వెంటనే నొప్పి తగ్గితే, దానిని క్లాడికేషన్ అంటారు. ఇది రక్త ప్రసరణ సరిగా లేకపోవడానికి అత్యంత సాధారణ లక్షణం. మీ పాదాలు, ముఖ్యంగా కాలి వేళ్లు చల్లగా అనిపించడం లేదా పాదాల రంగు నీలం, ఊదా లేదా ఎరుపు రంగు లోకి మారడం వంటివి రక్త ప్రసరణ లోపానికి సంకేతాలు. రక్త ప్రసరణ సరిగా లేకపోతే పాదా లకు తగినంత వేడి అందదు, అందుకే చల్లగా ఉంటాయి. పాదంలో గాయం అయినప్పుడు అది మానడానికి ఎక్కువ సమయం తీసుకుంటే అప్రమత్తంగా ఉండాలి. గాయం నయం కావడా నికి అవసరమైన ఆక్సిజన్, పోషకాలు అందకపోవడమే దీనికి కారణం. మీరు ఈ లక్షణాలలో దేనినైనా నిరంతరం అనుభవిస్తే, వాటిని విస్మరించకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. రక్త ప్రసరణ సరిగా లేకపోవ డం అనేది గుండె జబ్బులు, స్ట్రోక్ లేదా కణజాలం చని పోయే గ్యాంగ్రీన్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్ర పరిణామాల నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



# షాకిచ్చిన బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి ధరలు మళ్లీ ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్నాయి. వరుసగా రెండో రోజు ఈ లోహాల ధరలు భారీగా పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఉదయం 10 గంటలకు లైవ్ ట్రేడింగ్ లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1420 పెరిగి.. రూ.1,55,350కి చేరింది. అలాగే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1300 పెరిగి.. రూ.1,42,400 వద్ద కొనసాగుతోంది. ఇదే సమయంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండిపై ఏకంగా రూ.10,000 పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,75,000గా ఉంది. పెరిగిన ధరలపై జీఎస్టీ, తరుగు అదనంగా ఉండనున్నాయి. కాగా.. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో స్వల్ప మార్పులుండొచ్చు. జూన్ వరకూ ఓ వైపు పెళ్లిళ్లు, మరోవైపు ఇతర శుభకార్యాలున్న వేళ.. బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునేవారికి పెరిగిన ధరలు భారమవుతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వారిలో బంగారం మళ్లీ అందని ద్రాక్షవుతుందా అన్న ఆందోళన మొదలైంది.




# ఆర్థిక వ్యవస్థకు చమురు సెగ



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ హెచ్చరించింది. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్ లో ముడిచమురు ధరలు పెరగడం భారత్‌కు పెను సవాలుగా మారనుందని ఈ నివేదికలో విశ్లేషించింది. ఒకవేళ 2026లో ముడిచమురు సగటు ధర బ్యారెల్‌కు 130 డాలర్ల మార్కును తాకితే.. భారత ఆర్థిక వృద్ధి రేటు ఏకంగా 80 బేసిస్ పాయింట్లు లేదా 0.80 శాతం మేర పడిపోయే ప్రమాదం ఉందని సంస్థ అంచనా వేసింది. పశ్చిమాసియా సెగ కేవలం ఇంధన ధరలకే పరిమితం కాకుండా సరఫరా గొలుసులో అంతరాయాల ద్వారా గృహాలు, కార్పొరేట్ సంస్థలు, బ్యాంకింగ్ రంగంపై కూడా ఒత్తిడి పెంచుతుందని ఎస్అండ్‌పి హెచ్చరించింది. ఈ చమురు షాక్ ప్రభావంతో 202627 ఆర్థిక సంవత్సరంలో భారత కార్పొరేట్ రంగం భారీ నష్టాలను చవిచూడాల్సి రావచ్చు. ప్రధానంగా కంపెనీల నిర్వహణ లాభాలు 15 నుంచి 25 శాతం వరకు క్షీణించే అవకాశం ఉందని.. దీంతో సంస్థల రుణ భారం పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని ఎస్అండ్‌పి విశ్లేషించింది. బ్యాంకింగ్ రంగం విషయానికి వస్తే ఆస్తుల నాణ్యత తగ్గి మొండి బకాయిలు 3.5 శాతానికి చేరవచ్చని అంచనా వేసింది. ముఖ్యంగా రసాయన, రిఫైనింగ్, ఏవియేషన్ రంగాలు ఈ ధరల పెరుగుదల వల్ల నేరుగా దెబ్బతినే అవకాశం ఉంది. పెరిగిన దిగుమతి ఖర్చుల వల్ల కరెంట్ అకౌంట్ లోటు పెరగడమే కాకుండా రూపాయి విలువపై కూడా క్షీణత ఒత్తిడి పెరుగుతుందని నివేదిక పేర్కొంది.

యుద్ధ తీవ్రత తగ్గి హార్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల్లో రవాణా సాధారణ స్థితికి చేరుకుంటే 2027 నాటికి ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని పేర్కొంది.

## భారత వృద్ధి 0.8% తగ్గొచ్చు!

భారతదేశ పటిష్టమైన స్థూల ఆర్థిక పునాదులు.. దీర్ఘకాలం పాటు కొనసాగే చమురు ధరల షాక్ ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ, 2026లో బ్యారెల్ ముడి చమురు సగటు ధర 130 డాలర్లుగా ఉంటే ఆర్థిక వృద్ధి 80 బేసిస్ పాయింట్లు (0.8 శాతం) తగ్గే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ నివేదిక అంచనా వేసింది. ఇదే జరిగితే 202627లో కార్పొరేట్ ఆదాయాలు (ఎబిటా) 1525 శాతం వరకు క్షీణించొచ్చని తెలిపింది. మరోవైపు బ్యాంకింగ్ రంగ ఆస్తుల నాణ్యత బలహీనపడి, మొండి బకాయిలు 3.5 శాతానికి చేరొచ్చని పేర్కొంది. 'పశ్చిమాసియా యుద్ధం వల్ల కలిగే ప్రకంపనల ప్రభావానికి భారత్ అతీతం కాదు. పెరిగిన ఇంధన ధరలు, సరఫరా అంతరాయాల వల్ల కలిగే ఇబ్బందులు నెలల తరబడి కొనసాగొచ్చు. ఇది గృహాలు, కార్పొరేషన్లు, బ్యాంకుల ఆర్థిక కార్యకలాపాలను కుంటుపరుస్తుంద'ని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ తన నివేదికలో వివరించింది. అయితే బలమైన కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు, మూలధనం మంచి స్థాయిలో ఉన్న బ్యాంకులు ఈ ప్రభావం నుంచి కొంత బయటపడే అవకాశం ఉందని వెల్లడించింది. సార్వభౌమ రేటింగ్‌పై తక్షణ ప్రభావం ఉండదు: స్ట్రెస్ కేసు కింద 2026లో బ్రెంట్ ముడి చమురు ధరను బ్యారెల్‌కు 130 డాలర్లుగా, 2027లో 100 డాలర్లుగా ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. బేస్ కేసులో ఈ ధరలు వరుసగా 85 డాలర్లు, 70 డాలర్లుగా ఉంటాయని తెలిపింది. ఆర్థిక స్థిరీకరణ ప్రయత్నాలకు తాత్కాలిక ఎదురుదెబ్బలు తగలవచ్చని భావిస్తున్నప్పటికీ, భారతదేశ సార్వభౌమ రేటింగ్‌పై తక్షణ ప్రభావం ఏదీ ఉండదని అంచనా వేస్తోంది. అధిక చమురు ధరలు కరెంట్ ఖాతా లోటును పెంచుతాయని తెలిపింది. బ్యారెల్‌కు 10 డాలర్ల పెరుగుదల ఈ లోటును జీడీపీలో 0.4 శాతం మేర పెంచొచ్చని తెలిపింది. సెంటిమెంటు బలహీనపడటం, పెరుగుతున్న దిగుమతుల బిల్లుల నేపథ్యంలో రూపాయి విలువ కూడా క్షీణించే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ నివేదికలో ప్రస్తావించింది

# ఆటోకు వార్ దెబ్బ

## దేశీయ పరిశ్రమకు సవాళ్లేనంటున్న సియామ్



పశ్చిమాసియాను కుదిపేస్తున్న అమెరికాఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో దేశీయ ఆటోమోటివ్ పరిశ్రమకు తీవ్ర ఇబ్బందులే ఎదురుకావచ్చని మంగళవారం భారతీయ ఆటోమొబైల్ తయారీదారుల సమాజం (సియామ్) అధ్యక్షుడు శైలేష్ చంద్ర అన్నారు. వాహనాల డిమాండ్‌పై పరోక్ష ప్రభావం ఉండొచ్చని 202526 ఆర్థిక సంవత్సరం ముగిసిన నేపథ్యంలో ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. 'మిడిల్ ఈస్ట్ సంక్షోభం నుంచి తలెత్తిన అనిశ్చిత పరిస్థితులను నిశితంగా గమనించాల్సిన అవసరం ఉన్నది. ప్రస్తుత భౌగోళిక, రాజకీయ పరిస్థితులను చూస్తే.. ఆటోమోటివ్ ఉత్పాదకత చిక్కుల్లో పడవచ్చు. విడిభాగాల ధరలు, ఇంధన చార్జీలు, రవాణా ఖర్చులు సప కాలంలో ఆటో ఇండస్ట్రీకి సవాల్‌గా మారగలవనిపిస్తున్నది' అని చెప్పారు

.గల్ఫ్ వార్‌తో భారతీయ ఆటో ఇండస్ట్రీకి ముడి సరుకుల కొరత రావచ్చని శైలేష్ హెచ్చరించారు. ముఖ్యంగా పెట్రో కెమికల్స్ తయారీలో వినియోగించే ప్రొపేన్, ఇథిలీన్ సరఫరాలో సమస్యలు ఏర్పడవచ్చని, అలాగే వాహనాలకు వేసే రంగుల తయారీ కూడా చిక్కుల్లో పడవచ్చన్నారు. తద్వారా మార్కెట్‌లో వాహనాల డిమాండ్ ప్రభావితం కావచ్చని పేర్కొన్నారు. వార్‌లో అమెరికాఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆయా దేశాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తికి దాదాపుగా బ్రేకులుపడ్డాయి. అంతేగాక గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ ఇంచుమించుగా మూసివేయడంతో నౌకాయానం సమస్యల్లో పడింది. చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొనడంతో దూరం పెరిగి రవాణా సమయం, వ్యయం మితిరిపోతున్నదని శైలేష్ అంటున్నారు. అలాగే షిప్పింగ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలూ పెరిగిపోతున్నాయి.

అంతిమంగా దిగుమతిదారులపైనే ఈ భారం పడుతుండగా.. ఇది ఆయా ఉత్పత్తుల ధరల పెరుగులకు దారితీస్తున్నది. ఈ క్రమంలోనే రాబోయే 45 వారాల్లో ఆయా కంపెనీలు వివిధ వాహనాల ధరల్ని పెంచే అవకాశాలూ లేకపోలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే పలు సంస్థలు ఆయా మాడళ్ల రేట్లను పెంచిన సంగతి విదితమే. కాగా, పెరిగే పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ తదితర ఇంధన ధరలతోనూ వాహనాల అమ్మకాలు పడిపోవచ్చన్న ఆందోళన ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నది.




# సంజు శాంసన్‌కు ఐసిసి అవార్డు



టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ సంజూ శాంసన్‌కు తగిన గుర్తింపు దక్కింది. సంచలన ఇన్నింగ్స్‌లతో భారత్ మూడోసారి టి20 ప్రపంచకప్ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన సంజూకు ఐసిసి అవార్డు లభించింది. టి20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ అర్ధ శతకాలతో భారత్‌ను విజేతగా నిలిపిన సంజూ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో మార్చి నెలకు ఐసిసి ఆన్‌లైన్‌లో జరిపిన ఓటింగ్‌లో టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రాను వెనక్కి నెట్టి శాంసన్ అగ్రస్థానానికి ఎగబాకాడు. ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కడంతో శాంసన్ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఐసీసీ అవార్డుకు ఎంపికవ్వడం ఎంతో గొప్ప అనుభూతి. నా క్రికెట్ ప్రయాణంలో మర్చిపోలేని దశ సమయంలో ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. భారత జట్టు టి20 పప్రపంచకప్ విజయంలో భాగమవ్వడం ద్వారా నా కల నిజమైంది. నాపై నమ్మకం ఉంచినందుకు జట్టు సభ్యులు, కోచింగ్ సిబ్బందికి కతజ్ఞతలు' అని శాంసన్ వెల్లడించాడు.



## ఫిడే క్యాండిడేట్ చెస్ టిల్
# విజేత సిందరోవ్

ఫిడే క్యాండిడేట్ చెస్ టిల్‌కు ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖివోఖిర్ సిందరోవ్ కైవసం చేసుకున్నాడు. మంగళవారం జరిగిన 13వ రౌండ్ అనీష్ గిరి(నెదర్లాండ్స్)తో మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో విజేతగా నిలిచాడు. సిందరోవ్ ఈ టోర్నమెంట్‌లో ఓటమి చవిచూడకుండా అజేయంగా నిలిచి మరో రౌండ్ గేమ్ మిగిలి ఉండగానే టిల్‌ను కైవసం చేసుకున్నాడు. 13వ రౌండ్‌కు ముందు సిందరోవ్ ఇతర గ్రాండ్‌మాస్టర్లకంటే రెండు పాయింట్ల ఆధిక్యత ఉన్నాడు. ఆ ఆధిక్యతను ఒక పాయింట్‌కు తగ్గించి చివరి గేమ్‌కు ముందే విజేతగా నిలిచాడు. అనీస్ గిరి 1 ఇ4తో గేమ్‌ను ప్రారంభించగా.. సిందరోవ్ పటిష్ఠ ఎత్తుగడతో స్పందించాడు. 15వ ఎత్తు వచ్చేసరికి అనేక పావులు జరగడంతో రాణి లేకుండానే గేమ్ కొనసాగించాల్సి వచ్చింది. చివరకు 50ఎత్తుల తర్వాత ఇరువురు గ్రాండ్‌మాస్టర్లు డ్రాకు అంగీకరించారు. దీంతో ఈ ఏడాది చివర్లో జరిగే ఫిడే ప్రపంచకప్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్‌తో తలపడనున్నాడు.

ఇక భారత్‌కు చెందిన వైశాలి ప్రత్యర్థితో మ్యాచ్‌ను డ్రా చేసుకోగా.. దివ్య దేశ్‌ముఖ్ 13వ రౌండ్‌లో అనూహ్యంగా ఓటమిపాలైంది.

# సాకులు చెప్పం
## నాతో సహా మెరుగుపడాల్సిందే



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయాలబాట పట్టింది. ఆరంభంలో కాస్త ఇబ్బందిపడిన ఆ జట్టు.. వరుసగా రెండు మ్యాచుల్లోనూ గెలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగైన సీఎస్‌కేకు ఫీల్డింగ్ వైఫల్యం ఇప్పుడు కొత్త సమస్యగా మారింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో సులువైన క్యాచులను కూడా ఆ జట్టు ఫీల్డర్లు జారవిడిచారు. అందులో కెప్టెన్ రుతురాజ్, సర్ఫరాజ్ ఖాన్ అయితే మరీనూ. చేతిలో పడినవాటినీ వదిలేయడం అభిమానులను బాధించింది. చివరికి సీఎస్‌కే విజయం సాధించింది కాబట్టి విమర్శలు ఎదురవలేదు. అయితే, తమ ఫీల్డింగ్‌కు సంబంధించి తాము ఎలాంటి సాకులు చెప్పబోమని.. ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని కెప్టెన్ రుతురాజ్ స్పష్టంచేశాడు. "చెన్నై పిచ్‌పై మంచి స్కోరునే డిఫెండ్ చేసి విజయం సాధించడం ఆనందంగా ఉంది. పిచ్‌లో నాటకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. కొన్నిసార్లు టర్నింగ్ వచ్చింది. మరికొన్నిసార్లు సహకారం లభించలేదు. ఈ పిచ్‌పై తొలుత కనీసం 220 పరుగులు చేస్తేనే విజయావకాశాలు ఉంటాయని భావించాం. కానీ, మ్యాచ్ జరిగేకొద్దీ 190 రన్స్ కూడా కాపాడుకోవచ్చని అర్థమైంది. బౌలింగ్ వేసేటప్పుడు పవర్‌ప్లేలో కీలక వికెట్లు తీయడం మాకు కలిసొచ్చింది. జట్టులోని ప్రతి బౌలర్‌కూ తమ పాత్ర ఏంటో తెలుసు. పరిస్థితులను త్వరగా అలవర్చుకొని జట్టు అవసరాలకు తగ్గట్టు స్పందించారు" అని రుతురాజ్ కొనియాడాడు.



## చెపాక్‌లో మెరిసిన
# శాంసన్, బ్రెవీస్

సొంత మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్లు మరోసారి చెలరేగారు. చెపాక్ స్టేడియంలో మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్(48), డెవాల్డ్ బ్రెవీస్(41)లు కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆయుశ్ మాత్రే(38), సర్ఫరాజ్ ఖాన్(23) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఛేదనలో భాగంగా కోల్‌కతా నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి 7 వికెట్ల నష్టానికి 160 పరుగులకే పరిమితమైంది. భారీ ఛేదనలో భాగంగా కోల్‌కతా ఓపెనర్ ఫిన్ అలెన్(1) మరోసారి నిరాశపరిచగా.. నరైన్(28), కెప్టెన్ రహానే(28), రఘువంశీ(27) రాణించారు. చివర్లో పావెల్(31నాటౌట్), రమణ్‌దీప్ సింగ్(35) చెలరేగినా భారీ లక్ష్యాన్ని ఛేదించలేకపోయారు. దీంతో కోల్‌కతా జట్టు నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి 7వికెట్లు కోల్పోయి 160పరుగులే చేయగల్గింది. చెన్నై బౌలర్లు నూర్ అహ్మద్‌కు మూడు, కంబోజ్‌కు రెండు వికెట్లు దక్కాయి. దీంతో చెన్నై వరుసగా రెండో మ్యాచ్‌లో విజయాన్నినమోదు చేయగా.. కోల్‌కతా వరుసగా నాల్గో ఓటమిని చవిచూసింది. టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్లో సంజూ శాంసన్ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగినా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(7)ను అనుకుల్ రారు చేసి బ్రేకిచ్చాడు. శాంసన్ జతగా ఆయుష్ మాత్రే(38) దూకుడుగా ఆడాడు. నాలుగో ఓవర్లో 4, 4, 6, 6తో చెలరేగాడు. రెండో వికెట్‌కు 47 పరుగులు జోడించిన మాత్రేను వైభవ్ అరోరా ఔట్ చేసి రెండో వికెట్ అందించాడు. ఆ తర్వాత సర్ఫరాజ్ ఖాన్(23) జతగా రెచ్చిపోయిన సంజూను కార్తిక్ త్యాగీ బౌల్డ్ చేశాడు. 111కే మూడు వికెట్లు పడిన దశలో కోల్‌కతా బౌలర్లపై డెవాల్డ్ బ్రెవీస్(41), సర్ఫరాజ్ ఎదురుదాడికి దిగారు. నరైన్ ఓవర్లో సర్ఫరాజ్ బౌల్డవ్వగా.. అర్ధ శతకానికి చేరువైన బ్రెవీస్‌ను కార్తీక్ త్యాగి వెనక్కి పంపాడు. డెత్ ఓవర్లలో ఓవర్టన్(7నాటౌట్), శివం దూబె(13 నాటౌట్) రాణించారు. దీంతో నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి చెన్నై జట్టు భారీస్కోర్ నమోదు చేయగా.. కోల్‌కతా నైట్‌రైడర్స్ బౌలర్లు కార్తీక్ త్యాగీకి రెండు, అనుకుల్ రారు, వైభవ్ అరోరాకు ఒక్కో వికెట్ దక్కాయి.

# కరోనా వ్యాక్సినే కొంప ముంచింది

### షేన్ వార్న్ కుమారుడి సంచలన వ్యాఖ్యలు!



ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ క్రికెటర్ షేన్ వార్న్ మృతిపై ఆయన కుమారుడు జాక్సన్ వార్న్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా వ్యాక్సిన్ ఎఫెక్ట్ వల్ల తన తండ్రి మరణించాడని ఇప్పుడు అనిపిస్తోందంటూ షాకింగ్ నిజాలను బయటపెట్టాడు జాక్సన్. ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న జాక్సన్, ఈ వ్యాఖ్యలు చేశారు. తన తండ్రి షేన్ కరోనా సమయంలో నాలుగు టీకాలు తీసుకున్నాడని వెల్లడించారు. ఆ కరోనా టీకాలు తీసుకోవడం తన తండ్రికి ఏ మాత్రం ఇష్టం లేదని వెల్లడించాడు జాక్సన్. కానీ ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో టీకాలు ఇప్పించుకున్నాడని పేర్కొన్నారు. ఆ తర్వాత కరోనా వ్యాక్సిన్, ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపించిందని ఎమోషనల్ అయ్యాడు. మద్యం, స్మోకింగ్ అలవాటు కూడా తన తండ్రికి ఉందని చెప్పుకొచ్చాడు. ఓవరాల్ గా కరోనా వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత తన తండ్రి ఆరోగ్యం క్షీణించి మరణించినట్లు తెలిపాడు.

దీంతో జాక్సన్ వార్న్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాగా థాయిలాండ్ లో 2022 సంవత్సరంలో స్పిన్నర్ షేన్ వార్న్ గుండెపోటుతో మరణించారు. ఈ మేరకు అధికారులు కూడా ఈ విషయాన్ని గుర్తించారు.



# కేకేఆర్ బౌలర్ ముజరబానీపై రెండేళ్ల బ్యాన్ !

పాకిస్తాన్ సూపర్ లీగ్ తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని చివరి క్షణంలో రద్దు చేసుకున్న కేకేఆర్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీకి ఊహించని షాక్ తగిలింది.అతనిపై రెండు సంవత్సరాల పాటు బ్యాన్ విధిస్తూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుందని సమాచారం అందుతోంది. ఖ•ఒ ను కాదని చివరి క్షణంలో ఐపీఎల్ లోకి వెళ్లినందుకు గాను ఈ చర్యలు తీసుకున్నట్లు నేషనల్ డియాలో కథనాలు వస్తున్నాయి. ఖ•ఒ 2026 కోసం ముందుగా బ్లెస్సింగ్ ముజరబానీ ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ టోర్నమెంట్ లో భాగంగా ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు బ్లెస్సింగ్ ముజరబానీను తీసుకుంది. అయితే ఈ టోర్నమెంట్ ప్రారంభానికి వారం ముందే, బ్లెస్సింగ్ ముజరబానీకి ఐపీఎల్ నుంచి బంపర్ ఆఫర్ వచ్చింది. దీంతో ముస్తాఫిజుర్ రెహమన్ స్థానంలో కేకేఆర్ జట్టులోకి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో తాజాగా బ్లెస్సింగ్ ముజరబానీపై చర్యలు తీసుకుందట ఖఅః. కాగా పీఎస్ఎల్ లో రూ.36 లక్షలు పలికిన బ్లెస్సింగ్ ముజరబానీ, ఐపీఎల్ లో మాత్రం రూ.75 అందుకుంటున్నాడు.

# ఐర్లాండ్ పర్యటనకు వైభవ్!



ఈ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున మెరుపు ఇన్నింగ్స్‌లతో అదరగొడుతున్న వైభవ్.. జూన్ 26న ప్రారంభంకానున్న ఐర్లాండ్ పర్యటన ద్వారా అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సీనియర్ సెలెక్షన్ కమిటీ.. ద్వితీయ శ్రేణి జట్టును ఐర్లాండ్ పర్యటనకు పంపాలని భావిస్తోంది.

ఈ పర్యటన కోసం కుదించిన ఆటగాళ్ల జాబితాలో వైభవ్‌కు చోటు దక్కినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి.భారత పురుషుల జట్టులో అత్యంత పిన్న వయసులో అరంగేట్రం చేసిన రికార్డు సచిన్ (16 ఏళ్ల 205 రోజులు) పేరిట ఉంది. మహిళల క్రికెట్లో షెఫాలి వర్మ 15 ఏళ్ల 7 నెలల 27 రోజులకు ఈ ఘనత సాధించింది. వైభవ్ (బుధవారం నాటికి 15 ఏళ్ల 19 రోజులు) వీళ్లిద్దరి రికార్డులను బద్దలుకొట్టే అవకాశముంది. రెండు టీ20ల ఐర్లాండ్ పర్యటన తర్వాత భారత్.. ఇంగ్లాండ్‌లో 5 టీ20లు, 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడనుంది. జులై 1న ప్రారంభమయ్యే ఈ పర్యటనలో సీనియర్ ఆటగాళ్లు తిరిగి జట్టులోకి వస్తారు.

# వుదయం సినిమా

MOVIE TIME!

## రుద్ర కాల టైటిల్ రిలీజ్



కన్నడ లో పలుచిత్రాలతో మంచి పేరు సంపాదించుకున్న స్టార్ హీరో దిగంత్ . తన కొత్త మూవీ టైటిల్ "రుద్ర కాల" ను స్టార్ హీరోయిన్ సమంత విడుదల చేశారు అనంతరం సమంత మాట్లాడుతూ .. ఈ చిత్రం లో నటిస్తున్న దిగంత్ కు మరియు రుద్ర కాల మూవీ టీమ్ కు అభినందలు తెలిపారు. ఈ మూవీ ఘనవిజయం సాధించాలని. ప్రేక్షకుల మనసు దోచుకోవాలని ఆశీర్వదించారు.




## అగధ పోస్టర్ విడుదల

ఎమ్మెస్ రాజు అంటే ఒక బ్రాండ్. సుమంత్ ఆర్ట్స్ పతాకంపై ఆయన నిర్మించిన "శత్రువు, దేవి, మనసంతా నువ్వే, ఒక్కడు, వర్షం, నువ్వొస్తానంటే నేనొద్దంటానా" చిత్రాలు ఒక ట్రెండ్ సృష్టించాయి. దర్శకునిగా కూడా ఆయన తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. 'డర్టీ హరి', 'మళ్లీ పెళ్లి' చిత్రాలు అందుకు నిదర్శనాలు. ఒకసారి చేసిన కాన్సెప్ట్ ని మళ్లీ మళ్లీ అనుసరించటం ఆయనకు ఇష్టం ఉండదు. ఏం చేసినా ప్రేక్షకులకు ఒక యూనిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలన్నదే ఆయన లక్ష్యం. అందుకోసమే ఆయన 'అగధ'ను సిద్ధం చేస్తున్నారు. ఏడాది కాలంగా ఆయన ఈ ప్రాజెక్టు మీదనే అహరహం శ్రమిస్తున్నారు.

'అగధ' ప్రమోషన్స్ విభిన్నంగా మొదలుపెట్టారు. ఇందుకు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఇద్దరు దొంగలు ఎమ్మెస్ రాజు ఆఫీసులో దొంగతనానికి వెళ్లడం, అక్కడున్న సినిమా పోస్టర్స్ ని చూస్తూ ఆ దొంగలు ఆ సినిమా జ్ఞాపకాలను తలుచుకోవడం, చివరగా ఒక పోస్టర్ ని చూసి అక్కడ ఏదో ఉందని భయపడటంతో ఆ వీడియో ఎండ్ అవుతుంది. తీరా అక్కడ ఉన్నది 'అగధ' సినిమా పోస్టర్ . ఆ పోస్టర్ ను ఈరోజు విడుదల చేశారు.

## జూన్‌లో పెద్ది రిలీజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' ప్రమోషనల్ కంటెంట్ తో మ్యాసివ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి, రెండు గ్లింప్స్‌లలో రామ్ చరణ్ డిఫరెంట్ అవతార్స్ లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా, పుట్టినరోజు ప్రత్యేక గ్లింప్స్‌కు ఎక్స్ ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రం విడుదల దిశగా ముందుకు సాగుతోంది. సినిమా విడుదల వాయిదా పడినట్లు చిత్ర బృందం ఇప్పుడు అధికారికంగా ధృవీకరించింది. మేకర్స్ నుండి వచ్చిన ఒక అధికారిక ప్రకటన ప్రకారం 'పెద్ది' జూన్‌లో థియేటర్లలోకి రానుంది. సినిమా ఎడిటింగ్‌ను సమీక్షించిన తర్వాత, అవుట్‌పుట్ పై గొప్ప సంతృప్తిని వ్యక్తం చేశారు, అబ్సల్యూట్ పర్ఫెక్షన్ కోసం పోస్ట్‌ప్రొడక్షన్ కు అదనపు సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. ప్రేక్ష కులకు అత్యుత్తమమైన, గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.




## అటు ఫ్రెండ్ ఇటు లవర్ ట్రైలర్

ఫ్యాషన్ హంట్ సమర్పణలో ప్రిన్స్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నజీం ఎస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'అటు ఫ్రెండ్ ఇటు లవర్'. ఈ సినిమాతో ప్రిన్స్, సాంచి కశ్యప జంటగా తెరకు పరిచయం కాబోతోన్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్‌ను మంగళవారం నాడు నిర్వహించారు. ప్రిన్స్ మాట్లాడుతూ .. 'మేం అంతా ఎంతో కష్టపడి 'అటు ఫ్రెండ్ ఇటు లవర్' సినిమాని తీశాం. అందరి సహకారంతోనే చిత్రాన్ని పూర్తి చేయగలిగాం. దర్శకుడు ఈ మూవీని ఎంతో గొప్పగా చిత్రీకరించారు. ఈ సినిమా అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలో మాకు సపోర్ట్‌గా నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. తెలుగు ఆడియెన్స్ మంచి చిత్రాల్ని ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. సాంచీతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. మా సినిమాని ఇలానే అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సాంచి కశ్యప మాట్లాడుతూ .. ''అటు ఫ్రెండ్ ఇటు లవర్' చిత్రంలో అవకాశం ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఈ మూవీ కోసం మేం ఎంతో కష్టపడ్డాం. మా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.

## తిమ్మరాజుపల్లి టీవీ ప్రీ రిలీజ్



న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఈ నెల 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.

## శ్రీనివాస మంగాపురం టీజర్ లాంచ్



దర్శకుడు అజయ్ భూపతి ప్రస్తుతం ఇంటెన్స్ లవ్ స్టోరీ 'శ్రీ నివాస మంగాపురం' దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమనేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. .'ఉయ్యి అమ్మ' పాటతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆమె ఈ చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్నారు. కలెక్షన్ కింగ్ డా. మోహన్ బాబుఈ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించనున్నారు. అశ్విని దత్ సమర్పణలో, పి. కిరణ్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రధాన తారాగణం ఫస్ట్‌లుక్ పోస్టర్ల విడుదలతోనే ఇప్పటికే ఆసక్తి రేకెత్తించింది. ఈ రోజు, సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ టీజర్‌ను లాంచ్ చేశారు.

## వరుణ్ తేజ్ మోకాలి గాయం

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద నిహారిక కొణిదెల నిర్మాతగా యదు వంశీ తెరకెక్కిస్తున్న నూతన చిత్రం 'బరి'. రీసెంట్‌గానే సినిమా ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా చిత్రీకరణలో భాగంగా వరుణ్ తేజ్ వాలీ బాల్ ఆటను ప్రాక్టీస్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. ఈ మోకాలి గాయానికి సంబంధించి వరుణ్ తేజ్‌కు శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయాన్ని నిహారిక తన సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు.





## మీర్జాపురంరాణి కృష్ణవేణి ఈ తరానికి స్ఫూర్తి



అలనాటి నటి, గాయని, నిర్మాత కృష్ణవేణమ్మ జీవితాన్ని గ్రంథస్తం చెయ్యడం ఎంతో సంతోషంగా ఉందని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

'మీర్జాపురంరాణి కృష్ణవేణి' పుస్తకాన్ని రచయిత భగీరథ, నిర్మాత ఎస్.ఆర్. అనురాధాదేవి వెంకయ్య నాయుడుకి బహుకరించారు .

ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ... "తెలుగు సినిమా ప్రారంభ రోజుల్లో బాల నటిగా ప్రవేశించి, కథానాయికగా ఎదిగిన కృష్ణవేణమ్మ మీర్జాపురం రాజావారిని వివాహం చేసుకోవడంతో ఆమె జీవితం అనూహ్యమైన మలుపు తిరిగింది" అని చెప్పారు.

"కృష్ణవేణమ్మ కేవలం నటి, గాయనిగానే కాదు అభిరుచి కలిగిన నిర్మాత, ఎన్నో సందేశాత్మక సినిమాలను రూపొందించారు.

ముఖ్యంగా ఎన్ .టి . రామారావు ని 'మనదేశం 'సినిమాతో పరిచయం చేశారు. అందుకే ఆమె అంటే నాకు గౌరవం" అని వెంకయ్య నాయుడు చెప్పారు. "అక్కినేని నాగేశ్వర రావు, అంజలీదేవి, ఎస్.వి. రంగారావు, రేలంగి వెంకట్రామయ్య, సిహెచ్.నారాయణ రావు, ఘంటసాల, రమేష్ నాయుడు, త్రిపురనేని గోపీచంద్, తాపీ ధర్మారావు, చిత్రపు నారాయణ మూర్తి లాంటి వారికి చేయూతనిచ్చిన కృష్ణవేణమ్మ చిరస్మరణీయురాలు" అని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు .

విజయవాడలో 2024 డిసెంబర్14న 'మనదేశం' సినిమా వజ్రోత్సవ వేడుకలు , 'తారకరామం' పుస్తకావిష్కరణ సభలో తాను, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కలసి కృష్ణవేణమ్మను సత్కరించామని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు గుర్తు చేసుకున్నారు .

"మీర్జాపురంరాణి కృష్ణవేణి " పుస్తకాన్ని రచించిన సీనియర్ జర్నలిస్ట్ భగీరథ ను, నిర్మాత ఎస్ .ఆర్ .అనురాధాదేవి ని వెంకయ్య నాయుడు అభినందించారు.

## సైయారా రొమాంటిక్ లవ్ స్టోరీ



గత ఏడాది బ్లాక్ బస్టర్ మూవీ 'సైయారా' కాంబో మళ్లీ మన ముందుకు రావటానికి సమాయత్తమవుతోంది. సైయారా అద్భుత విజయంతో భారతీయ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ప్రేమకథగా నిలిచింది. డైరెక్టర్ మోహిత్ సూరి, నిర్మాత క్షయ్ విధాని(యశ్ రాజ్ ఫిల్మ్స్ సి.ఇ.ఒ), అలాగే జెన్ Z స్టార్స్ అహన్ పాండే, అనీత్ పడ్డా కలయికలో మరోసారి ఇంటెన్స్ లవ్ స్టోరీతో మన ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు ఇంకా టైటిల్‌ను నిర్ణయించలేదు. హృదయాన్ని హత్తుకునే కథనం, మరచిపోలేని మెలోడీలతో ఈ సినిమా ఓ ప్రత్యేకమైన సినీ అనుభవాన్ని తప్పకుండా అందిస్తుందనే హామీ ఇస్తోంది.

యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రూపొందిన సైయారా విడుదలైన తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టుకుంది.రీసెంట్ టైమ్‌లో అత్యంత ప్రభావవంతమైన మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌లలో ఒకటిగా ఈ చిత్రం నిలిచింది. ఇండియాలో సుమారు రూ.338 కోట్ల నెట్ వసూళ్లు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.580 కోట్ల గ్రాస్ వసూళ్లను సినిమా సాధించింది. పూర్తిగా కొత్త నటీనటులతో రూపొందిన ఈ చిత్రం ఒక రొమాంటిక్ మ్యూజికల్‌గా అసాధారణమైన విజయాన్ని అందుకుంది. సినిమాలో హృదయాలను హత్తుకునే పాటలను ప్రేక్షకులను మెప్పించాయి. స్ట్రీమింగ్ చార్ట్‌స్‌లో ఈ సాంగ్స్ టాప్‌లో నిలిచాయి. దీంతో ఈ సినిమా భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా నేటి యువతలో, ఒక పాప్ కల్చర్ ఫెనామెనాన్‌గా తన ప్రభావాన్ని బలంగా చూపింది.

## వాలా॥ 24న రిలీజ్

కేరళ, ఇతర ప్రాంతాల్లోనూ అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన మలయాళ సంచలనం 'వాలాII' ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. సావిన్ ఎస్ ఎ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హాషీర్ హెఛ్, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ వివంటి యువ నటీనటులు ఆకట్టుకున్నారు. వీరి నటనకు ప్రేక్షకుల నుండి విశేష ప్రశంసలు లభించాయి. సాహు గారపాటి తన 'షైన్ స్క్రీన్స్' బ్యానర్‌పై, విపిన్ దాస్, హారిస్ దేశం, పి బి అనిష్, ఆదర్శ్ నారాయణ్, ఐకాన్ స్టూడియోస్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం, విడుదలైన మొదటి వారంలోనే 100 కోట్ల రూపాయల మైల్ స్టోన్ ని అధిగమించి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది.



## బ్యూటిఫుల్ స్టిల్స్ తో ఆకట్టుకుంటున్న నభా నటేష్

బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ తన కొత్త స్టిల్స్ తో ఆకట్టుకుంటోంది. నాలుగేళ్ల క్రితం ఆమె భుజానికి గాయమైంది. ఆ గాయాల మచ్చలను దాచుకోకుండా కొత్త స్టిల్స్ లో నభా నటేష్ కనిపించడం విశేషం. 2022లో నభాకు మల్టిపుల్ ఫ్రాక్చర్స్ అయ్యాయి. ఎడమ భుజానికి గాయమైంది. ఆ ప్రమాదం తర్వాత తన కాన్ఫిడెంట్ కోల్పోకుండా ఆ పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొన్న నభా నటేష్ మళ్లీ బిజీ హీరోయిన్ గా మారిపోయింది. ఈ సమ్మర్ ఆమెకు ఎంతో స్పెషల్ గా ఉండబోతోంది. ఆమె నటించిన రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధం ఈ వేసవి విడుదలకు సిద్ధమవుతున్నాయి. భిన్నమైన కథా నేపథ్యాలతో తెరకెక్కిన ఈ రెండు చిత్రాల్లో నభా డిఫరెంట్ రోల్స్ లో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. నాగబంధం చిత్రంలో పార్వతి క్యారెక్టర్ లో, స్వయంభు చిత్రంలో సుందరవల్లి అనే యువరాణి పాత్రలో ఆమె నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో ఆమె సాలిడ్ లైనప్ చేసుకుందని చెప్పకోవచ్చు. స్వయంభు, నాగబంధం చిత్రాల్లోని కంటెంట్ ఆడియెన్స్ కు రీచ్ అయితే నభా నటేష్ హీరోయిన్ గా మరో స్థాయికి వెళ్లడం ఖాయమని అనుకోవచ్చు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda,RTC X Roads, Hyderabad - 500020, Telangana.
Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.